సాక్షి

24|7

కృష్ణా జిల్లా

మంగళవారం 1-8-2017



■ కౌన్సెలింగ్‌కు సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌కు హాజరైన రౌడీ షీటర్లు(ఫైల్)

రౌడీ రాజ్యం

■ బెజవాడను హడలెత్తిస్తున్న అరాచక శక్తులు ■ ఉదాసీనంగా పోలీసు వ్యవస్థ
■ రాజకీయ పోస్టింగులతో నిర్వీర్యం ■ దినదిన గండంగా సామాన్యుని జీవనం

విజయవాడకు చెందిన ఓ రౌడీషీటర్‌కు పోలీసులు నగర బహిష్కరణ శిక్ష విధించారు. అయితే ఆ రౌడీ నగరంలోనే తిష్టవేశాడు. ఆరు నెలల కాలంలో అతడు చేసిన అరాచకాలపై ఏకంగా నాలుగు కేసులు నమోదయ్యాయి. అయినా అతడిని నగరం నుంచి పోలీసులు బయటకు పంపించలేకపోయారు. దీనిని సాకుగా తీసుకున్న ఆ రౌడీషీటర్ ఏకంగా ఒకరిని హత్య కూడా చేశాడు. ఇదీ రాజధాని నగరంలో నెలకొన్న పరిస్థితి. పోలీసుల దుస్థితి.

2లో



రౌడీ షీటర్
ఖల్‌నాయక్

274	రౌడీషీటర్ల సంఖ్య
130	కేడీలు
70	బ్లేడ్ బ్యాచ్‌సభ్యులు
4	నగర బహిష్కృతుల సంఖ్య

లోపలి పేజీల్లో..

■ కీర్తి కిరీటం



ఇటీవలి కాలం వరకూ అరకొర సర్వీసులతోనే కాలం వెళ్లబుచ్చిన గన్నవరం విమానాశ్రయం రాష్ట్ర విభజన అనంతరం కళకళలాడుతోంది. దేశీయ సర్వీసులతో సేవలు అందిస్తున్న గన్నవరం మంగళవారం నుంచి అంతర్జాతీయ విమానాశ్రయంగా మారనుంది.


● మెయిన్‌లో



టీకా.. చిట్కా

9లో

■ చవితికి సిద్ధం



వినాయక చవితికి మట్టి గణనాథులు సిద్ధమవుతున్నారు. కోల్‌కతా నుంచి వచ్చిన కళాకారులు విజయవాడలో మట్టి, గడ్డితో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ప్లాస్టరాఫ్ పారిస్ బదులు మట్టితో చేస్తున్న ఈ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎటువంటి హానీ కలుగదు.

ఫొటో : నడిపూడి కిషోర్, విజయవాడ

రౌడీ రాజ్యం

సాక్షి, అమరావతి బ్యూరో : నలుగురు నగర బహిష్కృతులు... 274 మంది రౌడీషీటర్లు...130 మంది కేడీలు... మరో 70 మంది బ్లేడ్‌బ్యాచ్ సభ్యులు... ఇదీ రాజధాని విజయవాడలో అసాంఘిక శక్తుల అధికారిక చిట్టా. అనధికారికంగా ఇంకా చాలా మందే ఉన్నారు. ఇంత మంది నేర చరితులు ఉంటే పోలీసువ్యవస్థ ఎంత అప్రమత్తంగా ఉండాలి. అయితే విజయవాడలో అదే కొరవడింది. రాజకీయ పోస్టింగులతో కునారిల్లుతున్న పోలీసు వ్యవస్థకు ఉదాసీనంగా ఉంటోంది. దీనిని సాకుగా తీసుకున్న నేరస్తులు 'రాజధాని నగరంలో వీధి వీధి నీదీ నాదే బ్రదర్...' అంటూ హల్‌చల్ చేస్తున్నాడు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న జాయింట్ కమిషనర్ రమణకుమార్ (ఫైల్)

బహిష్కృతులంతా నగరంలోనే...

బహిష్కృతులైన నలుగురు నేరస్తులు నగరంలోనే దర్జాగా తిరుగుతున్నా పట్టించుకునేంత తీరిక పోలీసులకు లేకుండాపోయింది. అందుకు తాజా ఉదాహరణే ఖల్ నాయక్ ఉదంతం. ఖల్ నాయక్‌తోపాటు కోతల శివ, ముక్కల రవి, ముక్కల కోటేశ్వరరావుకు పోలీసులు నగర బహిష్కరణ శిక్ష విధించారు. అలా బహిష్కరణకు గురైన వారు నిజంగానే నగరాన్ని విడచి వెళ్లారా? అనధికారికంగా ఇక్కడే ఉంటున్నారా? అనే కోణంలో పోలీసులు నిఘా వేసి ఉంచాలి. అయితే పోలీసులు కీలకమైన ఆ విషయన్నే గాలికి వదిలేశారు. రెండేళ్లుగా బహిష్కృతుడిగా ఉన్న ఖల్ నాయక్ నగరంలోనే దర్జాగా కార్యకలాపాలు సాగించాడు. ఆరు నెలల్లో అతడిపై నాలుగు కేసులు కూడా నమోదయ్యాయి. బహిష్కరణకు గురైనవాడు నగరంలో ఎలా సంచరిస్తున్నాడనేది మాత్రం పోలీసులు పట్టించుకోలేదు. పోలీసుల నిర్లక్ష్య ఫలితం ఖల్ నాయక్ చేతిలో ఒకరు హత్యకు గురయ్యారు. అప్పుడు గానీ పోలీసులు మేల్కొన లేదు.

రౌడీషీటర్లపై నిఘా ఏదీ!

ఎక్కడా లేని రీతిలో విజయవాడలో 274 మంది రౌడీషీటర్లు, 130 మంది వరకు కేడీలు ఉన్నారు. నిబంధనల ప్రకారం రౌడీషీటర్లు నియమిత కాల వ్యవధి ప్రకారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంతకాలు చేయాలి. పోలీసు అధికారులు ఆ రౌడీషీటర్లకు తరచూ కౌన్సెలింగ్ చేస్తుండాలి. తద్వారా వారి ప్రవర్తన, కదలికలపై తాము ఓ కన్నేసి ఉంచామనేది స్పష్టం చేస్తుండాలి. అయితే రెండేళ్లుగా నగరంలో రౌడీషీటర్ల వ్యవహారాలను పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడమే లేదు.

బెంబేలెత్తిస్తున్న బ్లేడ్ బ్యాచ్!

విజయవాడలో దాదాపు 70 మంది బ్లేడ్‌బ్యాచ్ ముఠా సభ్యులు ఉన్నారు. వారు తమదైన శైలిలో దొంగతనాలు చేస్తూ అవసరమైతే దాడులు చేస్తూ బెంబేలెత్తిస్తున్నారు. కొన్ని నెలలుగా గుర్తుతెలియని వ్యక్తులు దాడులకు పాల్పడుతున్న కేసులు, గ్యాంగ్‌వార్ కేసులు నమోదు అవుతునే ఉన్నాయి. అవన్నీ బ్లేడ్‌బ్యాచ్ ఆగడాలేనని స్పష్టమవుతున్నా పోలీసులు మాత్రం కఠిన చర్యలు చేపట్టనే లేదు.

రాజకీయ ప్రాపకంలో మమేకం

విజయవాడలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీ నియంత్రణలోకి వెళ్లిపోవడమే ప్రస్తుత దుస్థితికి దారితీసింది. ప్రధానంగా క్షేత్రస్థాయి అధికారులైన ఏసీపీ, సీఐ, ఎస్ఐల పోస్టింగులన్నీ రాజకీయ సిఫార్సుల మేరకే జరుగుతున్నాయి. దీంతో ఆ అధికారులు ప్రజాప్రతినిధుల అనుచరులైన రౌడీ షీటర్లు, కేడీలు, ఇతర అసాంఘిక శక్తులపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.

కొందరు అధికారులు వారితో సన్నిహితంగా ఉంటూ సెటిల్‌మెంట్లు, దందాలలో భాగస్వాములు అవుతున్నారు కూడా. అందుకు తాజా ఉదాహరణే ఖల్ నాయక్ ఉదంతం. అతడి ఆగడాలపై బాధితులు ఎన్నో సార్లు ఫిర్యాదు చేసినా సింగ్‌నగర్ పోలీసులు పట్టించుకోలేదు. ఓ వ్యక్తి హత్య తరువాతే ఉన్నతాధికారులు మేల్కొని సింగ్‌నగర్ సీఐపై సస్పెన్షన్ వేటు వేశారు. ఒక్క సింగ్ నగరే కాదు... నగరంలో సగానికిపైగా పోలీస్ స్టేషన్లలో పరిస్థితి అలానే ఉంది. ఫలితం... రాజధానిలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పి సామాన్యుడి జీవనం దినదిన గండంగా మారుతోంది.

జిల్లాలో రిజిస్ట్రేషన్ల సందడి

- కిటకిట లాడిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- ఒక్క రోజులో 1719 రిజిస్ట్రేషన్లు
- విజయవాడ గాంధీనగర్, గన్నవరంలో అత్యధికం
- గత ఏడాదికన్నా తక్కువే..



పటమటలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద హడావుడి

విజయవాడ : భూముల మార్కెట్ విలువ పెంపు మంగళవారం నుంచి అమలులోకి రానుండటంతో కొనుగోలుదారులు ఆస్తుల రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా చేయించారు. ఫలితంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం 28 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడాయి. గతంలో అగ్రిమెంట్లపై ఉన్న లావాదేవీలకు సంబంధించి కూడా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు కొనుగోలుదారులు ఎగబడ్డారు. ప్రభుత్వం ఏటా ఆగస్టు ఒకటో తేదీ నుంచి భూముల ప్రభుత్వ మార్కెట్ విలువను, బయటి మార్కెట్ విలువతో సరిపోల్చుతూ ప్రాంతాలను బట్టి 10 నుంచి 30 శాతం వరకు పెంచుతుంది. పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఫీజు ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ ఖజానాకు చెల్లించాల్సి వస్తుందని భావించిన కొనుగోలుదారులు పాత ధరల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు తరలివచ్చారు. ఫలితంగా సోమవారం ఒక్క రోజే 1719 రిజిస్ట్రేషన్లు జరిగాయి. కొద్దినెలలుగా సగటున జిల్లాలో రోజుకు ఐదారు వందల రిజిస్ట్రేషన్లు మాత్రమే జరుగుతున్నాయి. విజయవాడ గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 157, రూరల్‌లో గన్నవరంలో 130 రిజిస్ట్రేషన్లు జరిగాయి. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో 75, విజయవాడ పటమటలో 95, గుణదలలో 73, కంచికచర్లలో 106, గుడివాడ, కైకలూరులో70 చొప్పున రిజిస్ట్రేసన్లు జరిగాయి. మిగిలిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 25కు తగ్గకుండా రిజిస్ట్రేషన్లు జరిగాయి. అన్ని సబ్-రిజిస్ట్రార్‌లు సాయంత్రం 5 గంటల్లోపు వచ్చిన దాక్యుమెంట్లను చెక్ అండ్ పుటప్ చేసి నంబర్లు ఇచ్చి రాత్రి 8 గంటల వరకు రిజిస్ట్రేషన్లు చేశారు. జూలై 29వ తేదీన కూడా జిల్లాలో 1595 రిజిస్ట్రేషన్లు జరిగాయి.

గత ఏడాది కంటే తగ్గిన రిజిస్ట్రేషన్లు

సాధారణంగా భూముల విలువలు పెరిగేటప్పుడు చివరి రెండు మూడు రోజుల్లో రిజిస్ట్రేషన్ల కార్యాలయాల్లో పెద్ద ఎత్తున కోలాహలం నెలకొంటుంది. విలువలు పెరుగుదల (రివిజన్) సమయంలో గతంలో కంటే ఈ సంవత్సరం సగానికి సగం తగ్గాయి. గత ఏడాది జూలై 31న జిల్లాలో 3,500కుపైగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ ఏడాది 1719 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరగడం గమనార్హం. ఈ సంవత్సరం రిజిస్ట్రేషన్లపై పెద్ద నోట్ల రద్దు ప్రభావం భారీగా పడిందని అధికారులు పేర్కొంటున్నారు. రియల్ ఎస్టేట్ లావాదేవీలు కూడా జిల్లాలో చతికిలపడి ఉండటంతో రిజిస్ట్రేషన్లు అంతగా జరగలేదని వివరించారు.

పోలీసుశాఖకు మరిన్ని సేవలను అందించాలి



పదవీవిరమణ పొందిన సిబ్బందిని సన్మానిస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి

– జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : విశ్రాంత ఉద్యోగులు పోలీసుశాఖకు మరిన్ని సేవలను అందించాలని ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి కోరారు. జిల్లాలోని వివిధ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన పోలీసు సిబ్బందిని సోమవారం ఎస్పీ తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం కత్తిమీద సాములాంటిదన్నారు. ఒత్తిళ్ల మధ్య విధులు నిర్వహిస్తూ ఆరోగ్యంతో ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ పొందిన సిబ్బంది శేషజీవితాన్ని ప్రశాంత వాతావరణంలో గడపాలని ఆకాంక్షించారు. వయస్సు, ఆరోగ్యం సహకరించే వారిని పోలీసుశాఖలో అనుషంగిక విధులకు తీసుకుంటామన్నారు. సీనియర్ల అనుభవాలు పోలీసుశాఖకు ఎంతో అవసరమన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన ఎం.శివాజీగణేస్ (సీసీఎస్ ఎస్ఐ), ఎన్.వెంకటేశ్వరరావు (ఎస్ఐ,స్పెషల్‌బ్రాంచ్), కె.బి.వి.డి. ప్రసాద్ (ఏఎస్ఐ గుడివాడ), ఎ.సలీం 'హెడ్ కానిస్టేబుల్ ఏఆర్), బి.వి.కృష్ణమూర్తి (హెడ్ కానిస్టేబుల్ ఏఆర్)లను సతీసమేతంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అడిషనల్ ఎస్పీ బి.డి.వి.సాగర్, ఆర్ఐ కృష్ణంరాజు, ఓఎస్‌డీ సాగర్, పోలీసు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మస్తాన్‌ఖాన్ పాల్గొన్నారు.

ప్రజల కోసమే ప్రజాదర్బారు

ఎస్పీ త్రిపాఠి



అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి

కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : ప్రజల కోసమే ప్రజాదర్బారు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తెలిపారు. ఆయన సోమవారం ప్రజాదర్బారు నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి అర్జీలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై వేధింపులకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించవద్దని అధికారులకు సూచించారు. ప్రజాదర్బారులో అధికంగా అలాంటి ఫిర్యాదులే అందుతున్నాయని చెప్పారు. మహిళలకు రక్షణ కల్పించడంలో పోలీసులు ప్రధాన భూమిక పోషించాలన్నారు. మహిళలపై వేధింపులు, విద్యార్థులపై ఈవ్‌టీజింగ్ వంటి చర్యలను ఉపేక్షించవద్దని స్పష్టంచేశారు. ప్రజాదర్బారులో అందిన అర్జీలను సంబందిత పోలీస్‌స్టేషన్లలో వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 25 అర్జీలు అందగా వాటి పరిష్కారానికి ఎస్పీ తక్షణ చర్యలు తీసుకున్నారు.

'ఎయిడెడ్' పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలి

చిలకలపూడి (మచిలీపట్నం) : జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ము ప్రసాద్, డి.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. అన్ని ఎయిడెడ్ యాజమాన్యాలు తమ ఇష్టానుసారం సీనియార్టీ, రోస్టర్, రిజర్వేషన్ లేకుండా పదోన్నతులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాయని, డీఈవో కార్యాలయ సిబ్బంది పరిశీలించి సరిదిద్దాలని కోరారు. 15 సంవత్సరాల తరువాత ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిస్తున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు.

కంప్యూటర్ ఆపరేటర్లకు న్యాయం చేయండి

చిలకలపూడి (మచిలీపట్నం) : ఈ – పంచాయతీ ద్వారా పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు న్యాయం చేయాలని కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నరేష్ డిమాండ్ చేశారు. మీ–కోసం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతంనకు ఆయన సోమవారం వినతి పత్రం అందజేశారు. జిల్లాలో పనిచేస్తున్న ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు 164 మందికి గంటకు రూ.50 ఇస్తున్నారని, అయితే వేతనాల చెల్లింపులో అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే పంచాయతీరాజ్ కమిషనర్‌ను నాలుగు సార్లు కలవగా, 14వ ఆర్థిక సంఘం విధుల నుంచి తమకు వేతనాలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. అయితే కింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జీవో నంబరు 151 ప్రకారం కాంట్రాక్టు పద్ధతిలో క్లస్టర్‌కు ఒక ఆపరేటర్ చొప్పున నియమించి నెలకు రూ.15 వేల వేతనం చెల్లించాలని కోరారు. సంఘ నాయకులు కుమార్, డానియల్, వెంకట్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బందరు పోర్టు భూ సమీకరణ ఆంక్షలు త్వరలో తొలగనున్నాయి. రైతులకు తిరిగి తమ భూములపై పూర్తి స్వేచ్ఛ రానుంది. ఇందుకు ఆగస్టు 31వ తేదీ ప్రధానంగా మారింది. ఆ రోజు ఎప్పుడొస్తుందా? అని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు...


పోర్టు భూములు (ఫైల్)

తొలగనున్న ఆంక్షలు !

- ఈనెల 31తో ముగియనున్న పోర్టు భూసమీకరణ నోటిఫికేషన్ గడువు
- పంట, ఇతర రుణాలకు ఇక లైన్ క్లియర్
- ఏటా రూ.కోట్లు నష్టపోయిన రైతులు
- భూ సేకరణకు రూ.600 కోట్లు నిధులు అవసరమన్న మంత్రి, ఎంపీ
- నయా పైసా లేదన్న సీఎం చంద్రబాబు

సాక్షి, మచిలీపట్నం :

బందరు పోర్టు భూ సమీకరణకు 2015 ఆగస్టు 31న నోటిఫికేషన్ జారీ అయింది. 5,300 ఎకరాల భూమిని సమీకరించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు 3,104 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములకు సంబంధించి ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేసి కాకినాడ పోర్టు డైరెక్టర్ అప్పగించిన విషయం తెలిసిందే. అందులో ప్రైవేటు పట్టా భూములు 14,427 వేల ఎకరాలు సమీకరించేందుకు నోటిఫికేషన్ జారీ అయింది.

31తో పూర్తికానున్న నోటిఫికేషన్ గడువు...

పోర్టు భూ సమీకరణ నోటిఫికేషన్ గడువు ఈనెల 31కి ముగుస్తుంది. నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ పరిధిలోని 24 గ్రామాల పరిధిలో 14,427 వేల ఎకరాల భూముల్లో పంటల సాగు చేయకూడదు. భూములు తాకట్టు పెట్టి క్రాప్ తదిరత రుణాలు పొందేందుకు వీలుండదు. గతంలో పంటల సాగుపై ఆంక్షలున్నా.. తర్వాత రైతులు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో దిగొచ్చిన ప్రభుత్వం భూముల్లో పోర్టు పనులు ప్రారంభమయ్యే వరకు పంటల సాగుకు అనుమతించింది. ఇంత వరకూ బాగానే ఉన్నా క్రాప్ లోన్స్, ఇతర రుణాలు, ప్రభుత్వం నుంచి వర్తించే సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందేందుకు వీలులేదు.

నోటిఫికేషన్ సవరణపై భిన్న వాదనలు!

ఆగస్టు 31కి 2015 భూ సమీకరణ నోటిఫికేషన్ గడువు ముగుస్తుంది. తిరిగి కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలంటే సీఎం చంద్రబాబు నాయుడు సంబంధిత జిల్లా కలెక్టర్ డెలిగేషన్ పవర్స్ ఇవ్వాలి. ఒక వేళ నోటిఫికేషన్ జారీ చేసినా పరిహారం విషయంలో ఇప్పటికే రైతులు అసంతృప్తితో ఉన్నారు. మళ్లీ ఇదే పరిహారంతో రైతుల వద్దకు వెళితే పరిస్థితి వేరేలా ఉంటుందని, భూ సేకరణ ద్వారా ముందుకెళ్లాలన్న యోచనలో మంత్రులున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే ఎలాగోలా రైతులను మభ్యపెట్టి ఎన్నికల వరకు కాలం వెళ్లదీయాలన్న భావనలో పాలకులు ఉన్నట్లు విమర్శలు వినవస్తున్నాయి.

రూ.కోట్లల్లో నష్టం...

ప్రస్తుతం బ్యాంకులు ఎకరం భూమికి దాదాపు రూ.30 వేలు రుణం మంజూరు చేస్తున్నాయి. ఇలా రెండెకరాలున్న రైతుకు రెండేళ్లకు రూ.60 వేలు, పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ తదితరాల ద్వారా మరో రూ.20 వేలు ఆదాయం లభించేది. ఇలా రెండేళ్లకుగా ఒక ఎకరం భూమికి మొత్తం రూ.80 వేలు నష్టపోయాడు. ఇవి మినాహాయిస్తే ప్రభుత్వం నుంచి మంజూరయ్యే సంక్షేమ పథకాలు (గొర్రెల పెంపకానికి మంజూరు చేసే రుణాలు) సైతం అందలేదు. ఇదిలా ఉంటే ప్రభుత్వం పోర్టుకు తీసుకున్న భూములకు న్యాయమైన పరిహారం ఇస్తోందా.? ఇస్తే ఎప్పుడు ఇస్తుంది.? అనే స్పష్టత లేకపోవడంతో ఈనెల గడిస్తే తమ భూములపై తమకు సర్వాధికారాలు ఉంటాయని, ఆగస్టు తర్వాత కొత్తగా నోటిఫికేషన్ జారీ అయితే.. అప్పుడు ఎకరం భూమికి ఎంత పరిహారం ఇస్తారు? అదీ తమకు సమ్మతమైతేనే భూములు ఇవ్వచ్చొన్న భావనలో రైతులు ఉన్నట్లు తెలిసింది.

నిధుల్లేవ్.. ఏదో ఒకటి చేయండి!

పోర్టు భూముల సేకరణలో నెలకొన్న జాప్యాని నివారించాలంటే భూ సేకరణ ఒక్కటే మార్గమన్న అంశాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. పోర్టు సమస్య నుంచి గట్టెక్కాలంటే రైతులు సంతృప్తి పడే ప్యాకేజీ ఇవ్వాలని, అందుకు రూ.600 కోట్లు నిధులు అవసరమని సీఎంకు విన్నవించారు. మంత్రి, ఎంపీల డిమాండ్‌కు ఖంగుతున్న సీఎం ప్రస్తుత పరిస్థితుల్లో నయా పైసా లేదని, భూ సేకరణ చేయాల్సిన అవసరం లేదని, భూ సమీకరణ ద్వారానే భూములు సేకరించాలని కుండబద్దలు కొట్టినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని మంత్రి, ఎంపీ తెల్లమొఖాలు వేసుకుని వెనుదిరిగి వచ్చినట్లు సమాచారం.

ఎంయూడీఏ వీసీ బదిలీతో చిక్కులు!

ఎంయూడీఏ(మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) వీసీగా వ్యవహరిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల విజయవాడకు బదిలీ అయ్యారు. ఇతను ఆది నుంచి పోర్టు పరిధిలోని ప్రభుత్వ, అసైన్డ్ భూముల సమీకరణలో చిక్కుముళ్లను అధిగమించి అనతి కాలంలోనే 3,104 ఎకరాల భూమిని పోర్టు డైరెక్టర్‌కు అప్పగించారు. ప్రైవేటు భూముల సేకరణలో సైతం చొరవ చూపుతూ ఎప్పటికప్పుడు రైతుల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లేవారు. ఆయన స్థానంలో ఇతర ఏ అధికారి వచ్చినా ఈ సమస్యలన్నీ అధిగమించాలంటే సమయం పడుతుంది.

భూ సమీకరణ నోటిఫికేషన్ గడువు సైతం సమీపిస్తోంది. ఇంకా వీసీగా ఏ అధికారినీ నియమించిన దాఖలాలు లేవు. ఇలాంటి సందర్భాల్లో తమ భూములపై తమకు పూర్తి స్వేచ్ఛ వస్తుందనే ఆశలో రైతులున్నారు.

కౌన్సెలింగ్ పూర్తయింది...
బతుకు తెల్లారింది

- విధుల్లో చేరకముందే గుండెపోటుతో మృతిచెందిన ఉపాధ్యాయుడు


బ్రహ్మేశ్వరరావు

పెడన : మండలంలో సెకండరీ గ్రేడ్ టీచరుగా వివిధ పాఠశాలల్లో 20 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా పనిచేసిన జి.బ్రహ్మేశ్వరరావు (52) అకాలమరణం చెందారు. ఆయన కమలాపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహించడంతో బదిలీ అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఎస్జీటీలకు ఆదివారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో పెడన మండలంలోని కాకర్లమూడి పాఠశాలకు బదిలీ కోరుకున్నారు. కౌన్సెలింగ్ పూర్తయి మచిలీపట్నం పాత హౌసింగ్ బోర్డుకాలనీలోని ఇంటికి వెళ్లిన ఆయనకు గుండెనొప్పి రావడంతో ఒక్కసారిగా కూలబడిపోయారు. బ్రహ్మేశ్వరరావు ఎస్టీఎఫ్ జిల్లా కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన మృతిపై ఇన్‌చార్జ్ ఎంఈవో భవిరి శంకర్‌నాథ్, ఎస్టీఎఫ్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

నిశ్చితార్థం రద్దు.. యువతి ఆత్మహత్య

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు


మృతురాలు హసీనా

చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ): నెల కిందటే నిశ్చితార్థం.... మరో కొద్ది రోజులలో పెళ్లి... అందరూ సంతోషంగా ఉన్న తరుణంలో పెళ్లి రద్దంటూ అబ్బాయి తరపున వారు చెప్పడం, పెళ్లి నిశ్చమయైన యువతి సోమవారం అనుమానస్పదరీతిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం జరిగాయి. పోలీసుల కథనం ప్రకారం పాత రాజరాజేశ్వరిపేటకు చెందిన షేక్ హనీష్(50), ఖాసింబీలకు ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తె హసీనా(19)కి నెల రోజుల కిందట పాయకాపురంకు చెందిన ఫాషాతో పెళ్లి నిశ్చమమైంది. నెల రోజులుగా వీరు ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు. అయితే ఖాసింబీకి మానసికస్థితి సరిగా లేకపోవడంతో ఆ విషయం తెలుసుకున్న ఫాషా కుటుంబం పెళ్లిని రద్దు చేసుకుంది. దీంతో మానసికంగా కుంగిపోయిన హసీనా సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయం చూసుకుని చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కొంత సేపటి తర్వాత ఇంట్లో నుంచి ఎటువంటి అలికిడి లేకపోవడంతో లోపలకు వచ్చి చూసిన తల్లి ఇతర కుటుంబీకులు షాక్‌కు గురయ్యారు. వెంటనే ఉరి నుంచి కిందకు దింపి చూసే సరికి అప్పటికే ఆమె ప్రాణాలు విడిచింది. ఘటనపై సమాచారం అందుకున్న కొత్తపేట పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై తండ్రి హనీఫ్ ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతిపై కానిస్టేబుల్ దౌర్జన్యం

- ఇంట్లోకి చొరబడి బలవంతంగా లాక్కెళ్లిన వైనం
- తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

నూజివీడు : ఇంట్లోకి దౌర్జన్యంగా చొరబడి కుటుంబసభ్యులపై దాడిచేసి, యువతిని తీసుకెళ్లిన కానిస్టేబుల్‌పై కేసు నమోదైన సంఘటన ఇది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని కొప్పుల వెలమపేటకు చెందిన కునికి ఆనంద్ ముసునూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు జులై 30న మధ్యాహ్నా సమయంలో అదే ప్రాంతానికి చెందిన దాసరి మసలయ్య ఇంట్లో ప్రవేశించి ఆయన నాలుగో కుమార్తె అయిన దాసరి దుర్గాభవాని(28)ని ఇంట్లో నుంచి బలవంతంగా తీసుకెళ్తుండగా ఆమె తండ్రి ముసలయ్య, తల్లి అడ్డురాగా వాళ్లపై దాడిచేసి అనంతరం చంపుతానని బెదిరించాడు. అదే సమయంలో దుర్గాభవానీ సోదరి విజయ అడ్డు వెళ్లగా ఆమెను కూడా నెట్టేసి చీరలాగి, జాకెట్ చించి చంపుతానంటూ బెదిరించి దుర్గాభవానీని తీసుకెళ్లాడు. దీంతో ఆమె తండ్రి ముసలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దేశంశెట్టి వెంకటకుమార్ తెలిపారు.

తనిఖీల్లో దొరికిన దొంగ

- చోరీ సొత్తు స్వాధీనం

విజయవాడ : రాత్రిళ్లు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడే నిందితుడుని సీసీఎస్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ. 1.10లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. గవర్నర్‌పేట ఏరియాలో సీసీఎస్ పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతుంటాడని విచారణలో తేలింది. నిందితుడు మధురానగర్‌కు చెందిన పాతనేరస్తుడు గొల్లపల్లి సాంబశివరావుగా గుర్తించారు. పటమట పోలీస్‌స్టేషన్ ఏరియాలో బాగయ్య బజార్ అదే ప్రాంతంలో అచ్చమ్మ బజార్‌లో తలుపులు తీసి ఉన్న ఇళ్లల్లో ప్రవేశించి దొంగతనాలు చేసినట్లు తెలిసింది. అతని వద్ద నుంచి 32 గ్రాముల బంగారు గొలుసు, 4 సెల్‌ఫోన్లు, ఒక చేతి గడియారం సుమారు రూ. 1.10లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు.


చైనా వస్తువులను బహిష్కరించండి

బీజేపీ ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో ధర్నా



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : చైనా వస్తువులను బహిష్కరించాలని కోరుతూ బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో లెనిన్‌సెంటర్‌లో సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న బీజేపీ ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాళేశ్వరరావు మాట్లాడుతూ దేశభద్రత దృష్ట్యా చైనా వస్తువుల దిగుమతులు, అమ్మకాలు నిలిపివేయాలన్నారు. భారత్‌పై చైనా కయ్యానికి కాలుదువ్వుతోందన్నారు. పిన్ నుంచి పెన్ వరకు. మొబైల్స్ నుంచి లాప్‌టాప్స్ వరకు ప్రతి వస్తువు చైనా నుంచి దిగుమతి అవుతున్నాయన్నారు. అధునాతన ఆయుధాలను తయారుచేసి దేశంపై యుద్ధానికి సన్నద్ధమవుతూ దేశభద్రతకు ముప్పు తెస్తోందన్నారు. ఈ తరుణంలో చైనా కు వ్యతిరేకంగా ఆదేశంలో తయారై మనదేశానికి దిగుమతి అవుతున్న వస్తువులను బహిష్కరించాలని కోరారు. ధర్నాలో బీజేపీ నాయకులు కారణి సుబ్రహ్మణ్యం ఆర్ముగం, పొట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : బి.శ్యామలరాజు - 9010855504 ;
ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సారథి	31-07-17	06-08-17
శ్రీనివాస	31-07-17	06-08-17
కనకదుర్గ	31-07-17	06-08-17
శ్రీవాణి	31-07-17	06-08-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	31-07-17	06-08-17
శివశివాణి	31-07-17	06-08-17

ఈ రోజు

విద్యుత్ బిల్లుల చెల్లింపు...

- **మండవల్లి:** మండలంలోని అల్లినగరం పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిది గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎస్‌వి. సురేష్ తెలిపారు.
- **కైకలూరు :** కైకలూరు విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎ.వి.ఎల్.శ్రీనివాసరావు చెప్పారు.

వీఐపీ డైరీ

- **ముదినేపల్లి రూరల్ :** ఎంపీడీవో కె.మణికుమార్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. తహసీల్దార్ ఎం.సూర్యారావు వైవాక, ఊటుకూరు,వాడవల్లి గ్రామాల్లో జరిగే రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభల్లో పాల్గొంటారు.
- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ విజయవాడలో జరగనున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.
- తహసీల్దారు శ్రీనునాయక్, ఎంఈవో డి.రామారావు, వ్యవసాయశాఖ ఏవో అనిల్‌కుమారి ఆయా కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారు.
- **మండవల్లి:** మండవల్లి తహసీల్దార్ పి. మధుసూదనరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎస్.ఎస్. నగేష్ ఉదయం తొమ్మిది గంటల నుంచి కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :	
వెంకటరమణ	: ఫిదా
విజయలక్ష్మి	: మయామహల్
మాగంటి	: గౌతమ్‌నంద
ముదినేపల్లి:	
పూర్ణిమా థియేటర్	: గౌతమ్‌నంద

'అతి' అనర్థమే!

- ఫలితమివ్వని వరిసాగు
- ఆదాయం మూరెడు-వ్యయం బారెడు
- విచ్చలవిడిగా ఎరువులు, పురుగు మందుల వాడకం
- అన్నదాతల్లో అవగాహన లేమి

ముదినేపల్లి రూరల్ : వరిసాగు అన్నదాతల పాలిట ఆదాయం మూరెడు వ్యయం బారెడు అన్నచందంగా మారింది. రోజురోజుకూ పెరుగుతున్న ఉత్పాదక వ్యయంతో సేద్యం గిట్టుబాటు కాక అల్లాడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తక్కువ వ్యయంతో ఎక్కువ దిగుబడులు సాధించాల్సి ఉంది.దీనిపై దృష్టి సారించకుండా పలు అపోహలతో నియోజకవర్గంలోని రైతులు దారుణంగా నష్టపోతున్నారు. ప్రతియేటా రూ.కోట్లలో ఎరువులు, పురుగుమందులపై వృథాగా వ్యయం చేస్తున్నారు.

అవగాహన లేమి

నియోజకవర్గంలో 50వేల ఎకరాల్లో వరిసాగు జరుగుతోంది.ఎకరానికి సగటున 3బస్తాల కాంప్లెక్స్, 2బస్తాల యూరియా వాడుతున్నారు. వీటికి అదనంగా పొటాష్ వినియోగిస్తున్నారు. దీనివల్ల ఎకరానికి కనీసం రూ.4వేల పైనే ఎరువులకు వ్యయం చేస్తున్నారు. దమ్ములో మినహా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదని అధికారులు చెబుతున్న మాటలు రైతుల చెవికెక్కడంలేదు. ఎకరానికి 100 కిలోల యూరియా మూడు విడతలుగా, 30కిలోల పొటాష్ రెండు విడతలుగా వేస్తే సరిపోతుంది.వీటితో పాటు దమ్ములో ఎకరానికి తక్కువ ఖరీదు ఉండే 100కిలోల సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి.దీనివల్ల ఎకరానికి కేవలం రూ.2వేల లోపు మాత్రమే ఎరువులు వేసి దిగుబడులు సాధించవచ్చు.ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడులు ఎక్కువ వస్తాయనే అపోహతో నష్టపోతున్నారు.



ఖరీదైన పురుగు మందులు

వరిపైరులో సోకే తెగుళ్ల, పురుగులను తక్కువ ఖరీదు మందులతో నిర్మూలించవచ్చు. ప్రధానంగా పచ్చపురుగు, దోమ, ఆకుముడత, కాండంకుళ్లు వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని క్లోరోఫైరిఫాస్, మోనోక్రోటోఫాస్, డైక్లోర్‌వాస్, హెక్సాకోనోజోల్ వంటి తేలికపాటి తక్కువ ఖరీదు మందులతో నివారించవచ్చు .దీనిని విస్మరించి అతి ఖరీదైన మందులను వాడుతున్నారు. దీనివల్ల వ్యయం పెరుగుతూ దిగుబడులు తగ్గుతూ నష్టపోతున్నారు.

దిగుబడులపై అపోహ

కొన్ని పురుగుమందుల కంపెనీలు అసత్య ప్రచారాలతో రైతులను మోసం చేస్తున్నాయి. తమ కంపెనీల ఉత్పత్తులు వాడితే దిగుబడులు పెరుగుతాయంటూ చేస్తున్న ప్రచారంతో రైతులు మరింత వ్యయం చేస్తున్నారు. ఎరువులు,పురుగుమందుల వినియోగంపై రైతులు పూర్తి అవగాహన పెంచుకోవాలి.లేకుంటే రానురాను సాగు మరింత సంక్షోభంలో పడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

చైతన్యం తెస్తున్నాం



విచక్షణా రహితంగా ఎరువులు, పురుగు మందులు వాడుతూ రైతులు నష్టపోతున్న మాట వాస్తవం. దీనిపై పొలంపిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం.అయినప్పటికీ ఒక్కసారే మందుల వినియోగాన్ని తగ్గించడం సాధ్యపడదు.రైతులు అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి. కె.విద్యాసాగర్

భారీగా ఉపాధ్యాయ బదిలీలు



మండవల్లి హెచ్‌ఎం సురేష్‌కుమార్‌కు సత్కారం



కానుకొల్లులో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న హెచ్‌ఎం గోల్డ్‌లత

మండవల్లి : మండవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బి.సురేష్‌కుమార్‌తో సహా 19 ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. మొత్తం ఈ పాఠశాలలో 23 మంది ఉండగా 20 మంది ఒకేసారి బదిలీ అయ్యారు. వీరిని ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం బి. సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషిచేశామని పేర్కొన్నారు. కానుకొల్లు పాఠశాలలో 6గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. వీరిని దుశ్శాలువాలతో హెచ్‌ఎం బి.ఎస్.ఆర్.గోల్డ్ లత సత్కరించారు. ఎంఈవో కె.రామారావు, మాజీ సర్పంచి పుట్టి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు అడవి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మంత్రి కామినేని పర్యటన

కైకలూరు : స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మంగళవారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని క్యాంపు కార్యాలయ సిబ్బంది సత్యనారాయణరాజు సోమవారం చెప్పారు. సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు కై కలూరు క్యాంపుకార్యాలయం వద్ద అందుబాటులో ఉంటారన్నారు. చంద్రన్న బీమా, సీఎం రిలీఫ్ ఫండ్స్, మత్స్యకార సొసైటీలకు నెట్‌లను పంపిణీ చేస్తారన్నారు.

సాగుకు నీరందించాలి

ముదినేపల్లి రూరల్ : మండలంలో ప్రధానమైన బీఎండీ ఛానల్ ఆయకట్టు పరిధిలోని భూములకు వెంటనే సాగునీరందించాలని వ్యవసాయకార్మిక సంఘం డివిజన్ నేత ఉల్లంకి నాంచారయ్య డిమాండ్ చేశారు. ముదినేపల్లిలో సోమవారం మాట్లాడుతూ ఛానల్ ఆయకట్టు పరిధిలో 8వేల ఎకరాల్లో వరిసాగు జరుగుతోందన్నారు. కాల్వకు వంతుల వారీ విధానంలో నీటిని విడుదల చేస్తున్నందున ఎగువన ఉన్న రైతులు ఇంజిన్లతో నీటిని తోడివేస్తూ శివారు భూములకు అందకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు.

చెరువు తవ్వకం నిలిపివేత

ముదినేపల్లి రూరల్ : నిబంధనలకు విరుద్ధంగా చెరువు తవ్వకం చేస్తున్నారంటూ సరిహద్దు రైతులు అడ్డుకున్న సంఘటన మండలంలోని చినపాలపర్రులో సోమవారం జరిగింది. సరిహద్దు రైతుల కథనం ప్రకారం వరిసాగు చేసే పొలాల మధ్య ఐదెకరాల్లో ఓ రైతు చెరువు తవ్వుతున్నాడు.దీంతో తవ్వకాలు చేస్తున్న పొక్లెయిన్‌ను నిలిపివేసి పనులు అడ్డుకున్నారు. చెరువు సంబంధీకులకు, సరిహద్దు రైతులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. సమాచారమందుకున్న సీపీఎం డివిజన్ నేత ఆర్.సి.పి.రెడ్డి ముదినేపల్లి చేరుకుని అభ్యంతరం వ్యక్తం చేస్తున్న రైతులతో మాట్లాడారు. రెవెన్యూ అధికారుల ఉదాసీనత వల్లే అడ్డగోలుగా చెరువుల తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపించారు.

పంచాయతీ గ్రామసభలను నిర్వహించండి

కైకలూరు : ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కైకలూరు పంచాయతీ అధికారులు, గ్రామసభలు నిర్వహించడం లేదని మండల ప్రచార ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు కె.వి.ఎస్.ఎన్.మూర్తి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మీ కోసం కార్యక్రమంలో సోమవారం అర్జీ అందించారు. రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సశక్తికిరణ అభియాన్ కింద రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి 2013లో జీవోఎంఎస్ నంబరు 719(జీఏ) విడుదల చేశారన్నారు. దీని ద్వారా ప్రతి ఏటా జనవరి 2, ఏప్రిల్ 14, జూలై 1, అక్టోబరు 3 తేదీల్లో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు.

కంప్యూటర్ విద్య మిథ్యేనా?

మండవల్లి : ప్రభుత్వం పాఠశాలల్లో కంప్యూటర్ విద్య ఆర్భాటంగా ప్రారంభించింది. అయితే ఆదిలోనే హంసపాదు చందంగా కొద్దిరోజుల్లోనే ఈ విద్యకు మంగళం పాడేశారు. మండలంలోని మండవల్లి, లింగాల, కానుకొల్లు, చింతపాడు జిల్లా

- భర్తీచేయని ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు
- మూలనపడ్డ కంప్యూటర్లు
- పేద విద్యార్థుల కలలు కల్లలు
- పట్టించుకోని పాలకులు

పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఒక్కొక్క పాఠశాలలో 11 కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించి విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించారు. సుమారు 3 సంవత్సరాల నుంచి ఆయా పాఠశాలల్లో కంప్యూటర్లు పనిచేస్తున్న దాఖలాలు లేవు. ఇవి కేవలం అలంకారప్రాయంగా ఉన్నాయి. ఏ ఒక్క పాఠశాలల్లోనూ ఇన్‌స్ట్రక్టర్ లేరు.



కానుకొల్లు పాఠశాలలో పనిచేయక మొరాయించిన కంప్యూటర్లు

విద్యార్థుల ఇబ్బందులు

కంప్యూటర్ విద్యపై గంపెడాశతో ఉన్న విద్యార్థులకు అందని ద్రాక్షగా మారింది. ప్రస్తుతం విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతి ఉద్యోగానికి కంప్యూటర్ విద్య అడుగుతున్నారు. ఈ కారణంగా విద్యార్థులకు కంప్యూటర్ విద్య చెప్పించడానికి వారి తల్లిదండ్రులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రైవేటు కాన్వెంట్లపై ఆసక్తి ఉన్నా... ప్రభుత్వ పాఠశాలల్లోనూ కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారని తలచి ఈ పాఠశాలల్లోనూ విద్యార్థులను చేర్పించారు. ప్రస్తుతం ఏ ఒక్క పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ అందించడం లేదు. దీంతో వారి పిల్లలను తిరిగి ప్రైవేటు కాన్వెంట్లలో చేర్చే యోచనలో తల్లిదండ్రులు ఉంటున్నారంటే ఏమాత్రం అతిశయోక్తి లేదు. ప్రభుత్వం డిజిటల్ స్కూల్స్ ఏర్పాటుకు ఒకపక్క సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తూ... ఉన్న కంప్యూటర్లు మూలనపడ్డ అంశాన్ని పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది.కంప్యూటర్ విద్యనే విజయవంతం చేయలేని ప్రభుత్వం ఇక డిజిటల్ పాఠశాలలను ప్రారంభించి ఎలా విజయవంతం చేస్తుందనే సందేహాలు తొలిచివేస్తున్నాయి. ఇప్పటికైనా పాడైపోయిన కంప్యూటర్లు తిరిగి పనిచేసే విధంగా చర్యలు తీసుకుని పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యనందించాలని డిమాండ్ చేస్తున్నారు. తిరిగి ఇన్‌స్ట్రక్టర్లను నియమించి కంప్యూటర్ విద్య సజావుగా అందించాలని కోరుతున్నారు.

బీజేపీ నేతపై దాడి

మహిళల ఆగ్రహం



ముదినేపల్లి రూరల్ : స్థానిక బీజేపీ నేతపై జరిగిన దాడి మహిళల్లో ఆగ్రహాన్ని రేకెత్తించి పోలీస్ స్టేషన్ ముందు సోమవారం రాత్రి ఆందోళనకు దారితీసింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ముదినేపల్లి, పెయ్యేరు గ్రామాలకు చెందిన పేదలు ఇళ్లస్థలాలు కావాలని కొంతకాలంగా కోరుతున్నా ప్రయోజనం లేకుండా పోయింది.దీంతో మచిలీపట్నంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో బీజేపీ నేత దాయినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. ఇది గిట్టని స్థానికులైన కొంతమంది వ్యక్తులు ముదినేపల్లి సెంటర్లో సత్యనారాయణపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మూకల నాగమల్లేశ్వరరావు తెలిపారు. గాయపడ్డ సత్యనారాయణను వెంటనే గుడివాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దాడి వార్త తెలిసిన వెంటనే ఇళ్లస్థలాలు కోరుతున్న మహిళలు పోలీస్‌స్టేషన్ ముందు సోమవారం రాత్రి ఆందోళనకు దిగారు. దాడికి స్థానికుడైన కొడాలి వినోద్, మరో నలుగురు కారణమని వెంటనే నిందితులను అరెస్టు చేయాలంటూ జాతీయ రహదారిపై ధర్నా చేశారు. సమాచారం అందుకున్న గుడివాడ రూరల్ సీఐ జె.శ్రీనివాస్, ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ ఆందోళన కారులతో మాట్లాడి విరమింపజేశారు. అనంతరం గాయపడ్డ సత్యనారాయణ, ఆందోళనకారులతో పోలీసులు చర్చలు జరిపారు. దాడికి బాధ్యులైన వారిని అరెస్టు చేస్తామని సీఐ హామీ ఇచ్చారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కైకలూరు, మండవల్లి ఎస్ఐలు షబ్బీర్ అహ్మద్, మణికుమార్ సిబ్బందితో వచ్చారు. ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

డ్రైయినేజీ బాగు చేయండి

మండవల్లి : మండలంలోని గ్రామాల్లో కార్యదర్శులు డ్రెయినేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్.ఎస్.నగేష్ సూచించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శుల సమావేశం సోమవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ డ్రెయినేజీ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. మురికినీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రజలకు ఏ విధమైన సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

మరియపురం (కైకలూరు) : విద్యార్థులకు చేయూత ఇవ్వడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని సానారుద్రవరం శివారు మరియపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నున్న ఆంజనేయులు అన్నారు. ఇదే మండలం పోతుమర్రు శివారు గొల్లగూడెంకు చెందిన ఎన్ఆర్ఐ బత్తిన నాగార్జున ఏర్పాటు చేసిన మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు వివేక్, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

కొరగుంటపాలెంలో అగ్నిప్రమాదం

ముదినేపల్లి రూరల్ : మండలంలోని కొరగుంటపాలెంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రెండునిట్టాల్ల తాటాకిల్లు దగ్ధమైంది. ప్రమాదంలో రూ.లక్షవిలువైన గృహోపకరణాలు దగ్ధంకాగా బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. గ్రామానికి చెందిన పుప్పాల శివనాగరామకృష్ణ కుటుంబసభ్యులు ఆదివారం రాత్రి భోజనం అనంతరం నిద్రకుపక్రమించారు. అదే సమయంలో ఒక్కసారిగా ఇంటి పైకప్పు నుంచి మంటలు రావడంతో భయంతో బయటకు పరుగులు తీశారు.ప్రమాదంలో ఇనుపబీరువా,ఇందులో దాచిన మూడు కాసుల బంగారం, విలువైన గృహోపకరణ వస్తువులు దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం



పదవీ విరమణ చేసిన కోటేశ్వరరావు దంపతులకు సత్కారం



ప్రిన్సిపాల్ అనసూయ దంపతులకు సత్కారం

మండవల్లి: అంకితభావంతో పనిచేసే అధికారులకు అన్నిచోట్ల గౌరవం దక్కుతుందని ఎంఈవో కె.రామారావు, కైకలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రవీంద్ర అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.ఎల్.అనసూయ, మండవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఆర్.కోటేశ్వరరావు సోమవారం పదవీ విరమణ చేశారు. దుశ్శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. హెచ్ఎం బి. సురేష్‌కుమార్, ఇన్‌ఛార్జి హెచ్ఎం బి.ఎ. రత్నకుమార్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఏపీ జూనియర్ లెక్చరర్స్ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సత్కారం


కైకలూరు : ఉపాధ్యాయ బదిలీలలో భాగంగా కైకలూరు మండలంలో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సహచర ఉపాధ్యాయులు చివరి రోజు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. అనేక సంవత్సరాలు కలసి పనిచేసిన సహచరులు బదిలీపై వెళ్లడంతో పలువురు కంటనీరు పెట్టుకున్నారు. కైకలూరు నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పీడీ డి.శ్రీనివాసరావు, డి.రమేష్, ఏ.హరికిరణ్, ఎ.ఎన్.వి.రాజేష్, వి.రామరాజు, ఎం.చిరంజీవి, కె.శ్రీనివాసరావు, సి.ఎల్.పి.కుమారి, సి.హెచ్.శ్రీనివాసరావు బదిలీపై వెళ్లారు. హెచ్ఎం విశాలకుమారి ఆధ్వర్యంలో అందరికీ ఘనంగా వీడ్కోలు పలికారు. ఎస్ఎంసీ చైర్మన్ నాంచారయ్య పాల్గొన్నారు. కైకలూరు మండలంలో ఇప్పటి వరకు 161 మంది ఉపాధ్యాయులకు గాను తాజాగా 27 మంది అదనంగా ఉపాధ్యాయులు మండలానికి వస్తున్నారు. దీంతో మండలంలో ఉపాధ్యాయుల సంఖ్య 188కి చేరింది.

అంకితభావంతోనే గుర్తింపు



ముదినేపల్లి రూరల్ : అంకితభావంతో విధులు నిర్వహిస్తే ప్రజల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు వస్తుందని పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఇటీవల జరిగిన కౌన్సెలింగ్‌లో బదిలీ అయ్యారు. వీరికి ఆయా పాఠశాలల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో అభినందన సభలు జరిగాయి. గురజ జెడ్పీహైస్కూల్ సభలో సర్పంచి కామినేని వెంకటేశ్వరరావు మాట్లాడారు. బొమ్మినంపాడు జెడ్పీ హైస్కూల్లో జరిగిన సభలో సర్పంచి నేతల రూప, ఎంపీటీసీ సభ్యురాలు పేటేటి లక్ష్మి కుమారి మాట్లాడగా ప్రముఖ శిల్పి యర్రింకి అప్పారావు,టీడీపీ నేతలు బొప్పన సుందరరామయ్య,ఎర్రా రాంబాబు ఆధ్వర్యంలో బదిలీయైన 9మంది ఉపాధ్యాయులను సత్కరించారు.

భవిష్యం



మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్య భంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణఒత్తిడులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ.300 దర్శనం ఆగస్టు 3వ తేదీ నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.
- **గదులు :** సెప్టెంబర్ నుంచి నవంబర్ 24వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **అర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబర్ నెలలో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాదపద్మారాధన :** ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం వేచి ఉండే భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	ఖాళీ లేవు
రూ.100 గదులు –	ఖాళీ లేవు
రూ.500 గదులు –	ఖాళీ లేవు

ఆర్జిత సేవల వివరాలు:

సహస్ర దీపాలంకరణ సేవ –	ఖాళీ లేవు
వసంతోత్సవం –	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

‘మీ ఇంటికి మీ భూమి’ని సజావుగా నిర్వహించండి

కలెక్టర్ లక్ష్మీకాంతం

చిలకలపూడి (మచిలీపట్నం) : ‘మీ ఇంటికి, మీ భూమి’ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి ఆయన సోమవారం వివిధ మండలాల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ ఇంటికి – మీ భూమి కార్యక్రమాన్ని భూ సంబంధించిన సమస్యల్లో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా సజావుగా నిర్వహించాలన్నారు. మంగళవారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని సూచించారు. ముఖ్యంగా 1బీతో పాటు ఆధార్ అనుసంధాన ప్రక్రియ సజావుగా జరిగేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఉండే శివారు గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. దేవాదాయశాఖకు చెందిన భూములను పరిశీలించి అవసరమైన పట్టాలు ఇచ్చే సమయంలో వ్యక్తుల పేర్లు కాకుండా దేవుని పేర్లతో జారీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూమికి సంబంధించి డిజిటల్ సైన్ చేయాలన్నారు. వక్ఫ్, ఇరిగేషన్, పోరంబోకు స్థలాలను పరిశీలించాలని, చెరువు ఆక్రమణలపై వస్తున్న ఫిర్యాదుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. వివాదాస్పదమైన భూములను పరిశీలించటంతో పాటు పల్లెవనం, సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్రభుత్వ కార్యాలయాలకు కావాల్సిన స్థలాలను గ్రామసభల ద్వారా గుర్తించాలన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిని గుర్తించి వారికి పట్టాలు ఇవ్వాలని సూచించారు.

వీఐపీ డైరీ

- మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఉదయం విజయవాడలో ఉంటారు. మధ్యాహ్నం మచిలీపట్నంలో ఉంటారు.
- బందరు పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు ఢిల్లీలో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ మచిలీపట్నంలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు విజయవాడలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు గుడివాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తారు.
- జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ గన్నవరం, కృత్తివెన్ను మండలాల్లో పర్యటిస్తారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం నిర్వహిస్తారు.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ చేస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	15.50	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	19.25	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	09.55	బుధవారం మినహా అన్ని రోజులు

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	66, 72, 81
చికెన్ విత్ స్కిన్	132
చికెన్ విత్ స్కిన్‌లెస్	142

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.08

వాతావరణం

రానున్న 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. పశ్చిమ రాజస్థాన్, కచ్, ఉత్తర కర్ణాటక మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం / విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

37.2°/26.0° / 36.4/27.0

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	31.0	27.8
కోల్‌కతా	34.2	27.2
బెంగళూరు	30.5	22.0
ముంబై	30.6	24.9
చెన్నై	35.8	27.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
గుంటూరు	37.2/26.0	ఏలూరు	34.6/25.2
కడప	37.2/25.0	రాజమండ్రి	34.6/25.2
ఒంగోలు	37.1/26.4	తాడేపల్లిగూడెం	34.6/25.2
ఖమ్మం	36.8/23.0	హైదరాబాద్	34.6/24.4
నల్లగొండ	36.4/27.0	రంగారెడ్డి	34.6/24.4
విజయవాడ	36.4/27.0	చిత్తూరు	34.6/24.1
అనంతపురం	36.0/25.2	తిరుపతి	34.6/24.1
కరీంనగర్	35.8/25.6	మహబూబ్‌నగర్	34.5/24.5
కాకినాడ	35.5/26.5	నెల్లూరు	34.0/26.0
కర్నూలు	35.1/25.7	ఆదిలాబాద్	33.8/23.0
శ్రీకాకుళం	35.1/25.5	నిజామాబాద్	33.5/24.9
విజయనగరం	35.1/25.5	మెదక్	33.5/22.6
వరంగల్	34.6/26.0	విశాఖపట్నం	33.0/25.2

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	స్క్రీన్‌ప్లే
మ.12.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	క్రైమ్ స్టోరీ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య



స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో



మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్

ఇరిగేషన్ డ్రెయిన్ మరమ్మతుల్లో అవినీతి

దొరికినంతా దోచేస్తున్నారు.. అభివృద్ధి నిధులను సొంత ఖాతాలకు దారి మళ్లిస్తున్నారు.. పనులు ప్రారంభించినట్లు చూపించి దోచుకుంటున్నారు. జాయింట్ ఖాతాదారుడు ఫిర్యాదుతో స్వాహా విషయం వెలుగులోకి వచ్చింది.

- కమలాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడి నిర్వాహకం
- సొంత ఖాతా ద్వారా లావాదేవీలు
- టీడీపీ నేతలే సూత్రధారులు !

పెడన :

పెడన మండలంలో కమలాపురం నంబరు 20 డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉంది. కమిటీ పరిధిలో చెన్నూరు మీడియం డ్రెయిన్, ఇసుకపల్లు, ఉటుకూరు, లంక లకలువగుంట డ్రెయిన్‌లున్నాయి. ఈ డ్రెయిన్లలో ఉటుకూరు డ్రెయిన్ మరమ్మతులు గత ఏడాదిలో పూర్తి చేశారు. ఇసుకపల్లు డ్రెయిన్ పనులు వేరేవారికి అప్పగించారు. చెన్నూరు మీడియం డ్రెయిన్ మరమ్మతులు చేయాల్సి ఉంది. ఈ ఏడాది లంకలకలువగుంట డ్రెయిన్ పనులు మాత్రమే చేశారు. ఈ పనులకు ప్రభుత్వం నుంచి రూ.58.95 లక్షలు విడతల వారీగా మంజూరయ్యాయి. వీటిల్లో నుంచి రూ.58.89 లక్షలను డ్రా చేసేశారు. వాస్తవంగా ఈ నిధులు అధ్యక్ష, ఉపాధ్యక్షులకు చెందిన సంయుక్త ఖాతాలో పడాల్సిన సొమ్ము కాస్తా ఏకపక్షంగా అధ్యక్షుడు సొంత కమిటీ పేరుతో మరొక బ్యాంకు ఖాతా తెరిచి ఆ సొమ్ము స్వాహా చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

డ్రెయిన్ మరమ్మతులకు అంత ఖర్చా?

లంకలకలువగుంట డ్రెయిన్ పూడికతీత పనులకు సంబంధించి రూ.58.95 లక్షలు ఖర్చు అవ్వదనే వాదన వినిపిస్తోంది. మరమ్మతులకు సంబంధించి అంచనాలు రూపొందించిన సమయంలో కూడా అంత పెద్ద మొత్తం చూపించలేదనే విమర్శలు కూడా ఉన్నాయి. వాస్తవంగా డ్రెయిన్ మరమ్మతులకు ఎంత అంచనాలు రూపొందించారో.. అంత కాకుండా అదనంగా చెల్లింపులు చేశారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

బయటపడింది ఇలా...

కమిటీ అధ్యక్షుడిగా గుడిశేవ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడి యర్రంశెట్టి చంద్రశేఖరరావు వ్యవహరిస్తున్నారు. ఇద్దరు కలిసి చినపాండ్రక ఎస్‌బీఐలో సంయుక్త (జాయింట్) ఖాతాను 2016 తెరిచారు. అప్పటి నుంచి కమిటీ ద్వారా వివిధ పనులు చేయిస్తున్నా వాటికి సంబంధించిన నిధులు సంయుక్త ఖాతాలో జమ కావడం లేదు. అనుమానం వచ్చిన చంద్రశేఖరరావు ఎస్‌బీఐకు ఖాతా వివరాలను తీసుకున్నారు. ఖాతాలో ఎటువంటి నగదు జమ కాకపోవడంతో విజయవాడలోని పీఏవో (పబ్లిక్ అకౌంట్స్ కార్యాలయం)కు వెళ్లి కమలాపురం నంబరు 20 డిస్ట్రిబ్యూటరీ కమిటీకి రావాల్సిన నిధులు రావడం లేదని వాకబు చేశారు. కమిటీకి రావాల్సిన బకాయిలు మచిలీపట్నంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ పేరున తెరిచిన ఖాతాకు జమ చేసినట్లు పీఏవో అధికారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. చినపాండ్రక ఎస్‌బీఐలో సంయుక్తంగా తెరిచిన ఖాతాలో కాకుండా విడిగా ప్రయివేటుగా కమిటీ పేరుతో ఖాతా తెరిచి అందులో జమ అయిన సొమ్మును వాడేసుకోవడంతో నిధులు స్వాహా చేసినట్లు నిర్ధారణ అయింది.



ఫిర్యాదు కాపీలు చూపుతున్న చంద్రశేఖరరావు

సీఎం, మంత్రికి ఫిర్యాదు చేశా

నిధులు స్వాహా చేశారనే విషయమై సీఎం చంద్రబాబుకు, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు, కలెక్టర్ లక్ష్మీకాంతంతో పాటు డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశా. నిధులను అధ్యక్షుడి కుమారులు, బంధువులు డ్రా చేసి వాడేసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేయించి ప్రభుత్వ నిధులను తిరిగి రాబట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశా.

–వై.చంద్రశేఖరరావు, కమిటీ ఉపాధ్యక్షుడు

పథకం ప్రకారమే హత్య

ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి



ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి

కోనేరుసెంటర్(మచిలీపట్నం) : వీరంకిలాకుల వద్ద చోటుచేసుకున్న హత్య కేసును పామర్రు పోలీసులు ఎట్టకేలకు ఛేధించారు. జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి సోమవారం హంతకులను మీడియా ఎదుట ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. మొవ్వ మండలం కుచిలిపాడు గ్రామానికి చెందిన కాకర్ల భవానీరాఘవకు, పమిడిముక్కల మండలం అమీన్‌పురానికి చెందిన దొప్పలపూడి భగత్‌రాజ్‌తో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. కుమారుడు ఉన్నాడు. భర్త వేధింపులు భరించలేదని భవానీరాఘవ ఏప్రిల్ 7వ తేదీ ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయంలో ఇరు కుటుంబాలు నష్టపరిహారం పొందే విధంగా ఒప్పందం చేసుకున్నారు. కుమారుడు భగత్‌రాజ్ వద్దనే ఉంటున్నాడు. మేనల్లుడుని చూసేందుకు మృతురాలి సోదరుడు చైతన్యకృష్ణ అమీన్‌పురం వెళ్తుండేవాడు. మేనల్లుడికి ఇస్తానన్న మూడు ఎకరాల పొలం అతడి పేరు మీద రాయాలని చైతన్యకృష్ణ భగత్‌రాజ్‌ను తరచూ అడుగుతుండేవాడు.

ఆస్తి ముట్టజెప్పేందుకు ఇష్టం లేకనే..

మేనల్లుడికి, తల్లికి ఆస్తి రాసి ఇస్తానన్న మాట నిలబెట్టుకునేందుకు ఇష్టపడని భగత్‌రాజ్ చైతన్యను హత్య చేయాలనుకున్నాడు. హత్య చేసేందుకు పమిడిముక్కల మండలం పైడికుంటలపాలేనికి చెందిన రాహుల్‌తో రూ.3 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఫేస్‌బుక్‌లో అమ్మాయిలా పరిచయం చేసుకుని చైతన్యను హంసలదీవికి తీసుకెళ్లి హత్య చేశారు. మృతదేహాన్ని వీరంకిలాకులోకి విసిరేశారు. విచారణ చేపట్టిన పామర్రు పోలీసులు భగత్‌రాజ్, సత్యవరప్రసాద్, శ్రీనివాస్, రాహుల్‌లతో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి తెలిపారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ బీడీవీ సాగర్, గుడివాడ డీఎస్పీ మహేష్, పామర్రు ఎస్ఐ అభిమన్యు పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు భౌతికకాయం దానం

పటమట (విజయవాడ తూర్పు) : మహోన్నతులు మాత్రమే స్ఫూర్తిదాయకమైన నిర్ణయాలు తీసుకుంటారని, చనిపోయిన తర్వాత కూడా ఇతరులకు ఉపయోగపడాలనే ధృడ సంకల్పం ప్రతిఒక్కరిలో పెరిగేందుకు అందరూ కృషి చేయాలని విజయవాడ మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. ప్రముఖ విద్యావేత్త, అమరవాణి హైస్కూల్ వ్యవస్థాపకురాలు గుత్తికొండ ఝాన్సీలక్ష్మి(76) ఆదివారం మృతి చెందారు. పటమట కెనరా బ్యాంకువీధిలోని ఆమె స్వగృహంలో భౌతికకాయాన్ని సోమవారం మేయర్ సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె భౌతికకాయాన్ని గన్నవరం మండలం చిన్నావుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలకు అందించారు. సీపీఎం నేత సీహెచ్ బాబూరావు, శరీర, రక్తదాతల సంఘం కోఆర్డినేటర్ మోతుకూరి అరుణ్‌కుమార్, మహిళా సంఘం, ఐద్వా సభ్యులు డి.రమాదేవి, కె.స్వరూపారాణి, పిన్నమనేని మురళీకృష్ణ, అమరవాణి పూర్వ విద్యార్థులు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.



మద్యం దుకాణం తొలగించాలంటూ మహిళల ర్యాలీ



జాతీయరహదారిపై మౌన ప్రదర్శన చేస్తున్న మహిళలు



హనుమాన్‌జంక్షనలో ఆందోళనకారులతో చర్చిస్తున్న ఎస్ఐ

రామవరప్పాడు : ప్రసాదంపాడు దళితవాడలో నివాసాల మధ్య మద్యం దుకాణం తొలగించాలంటూ మహిళలు సోమవారం నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. పది రోజుల నుంచి మహిళలు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ నెల రోజుల నుంచి ఆందోళన చేస్తున్న మద్యం దుకాణం తొలగింపునకు చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గుళ్లు, బళ్లు, పేద ప్రజలు ఉన్న ఈ ప్రాంతంలో తక్షణమే మద్యం షాపు తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలుమార్లు ఎక్సైజ్ ఉన్నాతాధికారులకు, కమిషనర్‌కు వినతి పత్రాలు సమర్పించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా కార్యదర్శి ప్రత్తిపాటి అరుణ కుమారి మాట్లాడుతూ అధికార బలంతో స్థానిక మహిళలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి మహిళలకు రక్షణ కల్పించాలని, అలాగే మద్యం షాపు తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పిన్నమేనేని విజయ, అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షురాలు సువర్ణకుమారి, దూరు శారాగ్రేస్, కృష్ణకుమారి పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌లో నిరసన

హనుమాన్‌జంక్షన్ రూరల్ : ఇళ్ల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయటాన్ని నిరసిస్తూ మహిళలు ఆందోళన చేపట్టారు. స్థానిక నూజివీడు రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోని వైన్‌షాపు జనావాసాల మధ్య నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ మహిళలు ఆ మద్యం దుకాణం ఎదుట ధర్నా చేశారు. వైన్ షాపు నిర్వాహకుడు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి మహిళలు, మద్యం దుకాణం యాజమానులతో చర్చించారు. మద్యం షాపు మూయించి వేస్తామని ఎస్ఐ విజయ్‌కుమార్ హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

వేతనాలు పెంపుదల చేయాలి

చిలకలపూడి(మచిలీపట్నం) : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం చంద్రన్న సంచార చికిత్స వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బందికి గ్రేడ్‌ల వారీగా వేతనాలు పెంచాలని 104 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి.శాంతకుమార్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 8, 2016న ప్రభుత్వం జీవో నంబరు 151ను విడుదల చేసిందని చెప్పారు. చంద్రన్న సంచార చికిత్స పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జి.రఘుశ్యాం, రవి, సీఐటీయూ నాయకులు బూర సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ బి.లక్ష్మీకాంతానికి వినతిపత్రం అందజేశారు.

సన్న, చిన్నకారు రైతులకు న్యాయం చేయండి

బందరు మండలం చిన్నాపురంలోని 9/3 పంటకాలువ గుండా ఉన్న పీడబ్ల్యూడీ బ్రాంచ్ బోదె కింద పంట భూములు సాగు చేసుకుంటున్న సన్న, చిన్నకారు రైతులకు న్యాయం చేయాలని సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. బోదెను గత నెల రోజుల క్రితం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టడం జరిగిందన్నారు. బోదె ద్వారా వచ్చే సాగునీటిని వినియోగించుకుంటూ పొలాలు పండించుకునే తమకు చేపలు, రొయ్యల చెరువుల రైతులు పంట బోదెను సుమారు మూడు గజాల వెడల్పు, రెండు గజాల లోతున మురుగునీరు పారుదల చేసేందుకు తవ్వకాలు జరిపారన్నారు. మురుగు పొలాల్లోకి ప్రవహించటంతో పంటదెబ్బతినే పరిస్థితి ఉందన్నారు. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ బి లక్ష్మీకాంతానికి వినతిపత్రం అందజేశారు.



ధర్నా నిర్వహిస్తున్న 104 ఉద్యోగులు

శాప్ ఎండీతో క్రికెటర్ కల్పన భేటీ

విజయవాడ స్పోర్ట్స్: భారత మహిళా క్రికెట్ తాజా మాజీ వికెట్ కీపర్ రావి కల్పన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) వీసీ అండ్ ఎండీ ఎన్.బంగారురాజును సోమవారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసింది. భారత జట్టుకు వికెట్ కీపర్‌గా వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉన్న కల్పనతో కొద్దిసేపు ముచ్చటించారు. పెర్‌ఫార్మెన్స్ ఎలా ఉంది? భారత జట్టులో ప్రస్తుతం ఎవరు వికెట్ కీపింగ్ చేస్తున్నారు? ఎక్కడ ఉద్యోగం చేస్తున్నావంటూ యోగ క్షేమాలు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వచ్చే సీజన్‌నాటికి టీమిండియాలో మళ్లీ చోటు సంపాదించాలంటూ ఎండీ ఆకాంక్షించారు. తొలుత కల్పనను శాప్ ఎండీకి ఓఎస్‌డీ పి.రామకృష్ణ పరిచయం చేశారు.





అమ్మ పాలే అమృతం

- పుట్టిన అరగంట లోపు పట్టించాలి
- వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

పుట్టిన బిడ్డకు తొలి ఆహారం తల్లిపాలు. నూరు శాతం పోషక విలువలున్న తల్లిపాలు శిశువు ఆరోగ్యంగా ఎదగటంలో ,ఆయుష్షను పెంచటంలో కీలక పాత్ర వహిస్తాయి. అమ్మపాలు బిడ్డకు అమృతాహారం. ప్రపంచంలో నేటి వరకు తల్లిపాలకు ప్రత్యామ్నాయం ఏదీలేదు. ఇదే విషయాన్ని వైద్యులు కూడా ధ్రువీకరిస్తున్నారు. శిశుమరణాల నియంత్రణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ విస్తృత ప్రచారం చేపట్టింది. అందులోభాగంగా ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు మొదటి వారాన్ని తల్లిపాల వారోత్సవంగా ఐక్య రాజ్యసమితి నిర్దేశించి అమలు చేసింది. తల్లిపాల ఆవశ్యకత గురించి బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా అనే సంస్థ దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తుంది.

ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా 'సాక్షి ' అందిస్తున్న ప్రత్యేక కథనం

లబ్బీపేట (విజయవాడ తూర్పు)/ గుంటూరు మెడికల్ / ఘంటసాల(అవనిగడ్డ) :

తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం. పుట్టిన అరగంటలోపు తల్లిపాలు తాగించడం వల్ల శిశువుకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మూడనమ్మకాలతో..బిడ్డ పుట్టిన రెండు మూడు రోజుల వరకూ తల్లిపాలను ఇవ్వడం లేదని పలు సర్వేల్లో వెల్లడి కాగా, పట్టణాల్లో నివశించే వారు పాశ్చాత్య సంస్కృతితో కొందరు. బిజీలైఫ్‌లో మరికొందరు బిడ్డకు పాలివ్వడం లేదని తేలింది. ఇలాంటి చర్యల వల్ల బిడ్డలతో పాటు తాము నష్టపోతున్నామనే విషయాన్ని తల్లులు గ్రహించలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిపాలలో ఉండే పోషకాలు, బిడ్డ ఎదుగుదలపై చూపే ప్రభావం గురించి అవగాహన కలిగించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతిఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకూ వారోత్సవాలు నిర్వహిస్తోంది.

శిశుమరణాలు నివారించవచ్చు

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో డయేరియా ఇతర కారణాలతో శిశు మరణాలు సంభవిస్తున్నాయి. యూనిసెఫ్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సైతం అధికంగానే శిశు మరణాల కేసులు నమోదవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఎక్కువ మంది శిశువులకు ఇన్‌ఫెక్షన్లు రావడం, పుట్టగానే కామెర్లు, శ్వాసకోశవ్యాధులతో మరణాలు సంభవిస్తున్నట్లు యూనిసెఫ్ పేర్కొంది. పుట్టిన అరగంటలోపు తల్లిపాలు తాగించడం ద్వారా నెలలోపు శిశువుల్లో సంభవిస్తున్న మరణాలను 50 శాతం వరకూ తగ్గించవచ్చునని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

తల్లిపాలతో ప్రయోజనాలెన్నో..

- మొదటి ఆరు నెలలు ఎటువంటి డబ్బాపాలు పట్టించకుండా, తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి.
- సాధారణ ప్రసవం అయితే పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టించాలి. సిజేరియన్ అయితే నాలుగు గంటల లోపు ఇవ్వాలి.
- తల్లి పాలలో అన్ని పోషక పదార్థాలూ సమపాళ్లలో ఉంటాయి. వ్యాధి నిరోధక శక్తిని కూడా పెంపొందిస్తాయి. తల్లిపాలు తాగిన శిశువుల్లో యాండీబాడిస్ వృద్ధి చెంది ఇన్‌ఫెక్షన్స్, నిమోనియా, డయేరియా వంటి వ్యాధులు సోకకుండా నివారిస్తాయి.
- తల్లిపాలు మెదడు ఎదుగుదలకు దోహదం చేయడంతో జ్ఞాపకశక్తి పెంపొందుతోంది. తల్లిపాలు తాగినపిల్లల్లో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయి.
- పసిబిడ్డకు ప్రధాన శత్రువు చలి. బిడ్డను ఒడిలో ఉంచుకొని పాలివ్వడం ద్వారా తల్లి శరీరం నుంచి శిశువుకు అవసరమైన వేడి అందుతుంది. పాలు ఇవ్వడం వలన తల్లీబిడ్డ మధ్య ఆప్యాయత, అనుబంధం కూడా పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
- బిడ్డకు పాలిచ్చే మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, రక్తహీనత, ఎముకల బలహీనత వంటి జబ్బుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉంది.
- ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి పెంచడంతో పాటు, శిశువు జీర్ణాశయ అభివృద్ధికి దోహదపడే పదార్థాలు విటమిన్-ఎ అధిక మోతాదులో ఉంటాయి.
- శిశువు మొట్టమొదటిగా విసర్జించే నల్లటి మెకోనియం అనే మలంతో పాటు, పచ్చకామెర్లు కలిగించే బెలూరుబిన్ అనే పదార్థం కూడా త్వరగా విసర్జించేలా ముర్రుపాలు దోహదపడతాయి. దీంతో బిడ్డకు మొదటి వారంలో కలిగే పచ్చకామెర్లను నివారించవచ్చు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం



బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి. పుట్టిన అరగంటలో తాగించే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో నవజాత శిశువుల్లో సోకే ఇన్‌ఫెక్షన్స్‌తో పాటు, డయోరియా వంటి వ్యాధులను నివారిస్తాయి. తల్లిపాలు తాగిన పిల్లలు చురుగ్గా, తెలివితేటలతో ఉంటారు. బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకూ కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డల మధ్య అనుభందం పెరుగుతుంది. బిడ్డకు పాలిచ్చే తల్లుల్లో బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయనేది అధ్యయనాల్లో తేలింది.

– డాక్టర్ ఎన్ఎస్ విఠల్‌రావు,
ప్రొఫెసర్, పిల్లల వైద్య విభాగం

తల్లి పౌష్టికాహారం తీసుకోవాలి



మహిళలు గర్భం దాల్చగానే బిడ్డ ఎదుగుదల కోసం , ఆరోగ్యవంతమైన సంతానం పుట్టేందుకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. కాన్పు అయిన వెంటనే చీము పడుతుందనే అపోహతో చాలా మంది కాఫీ, టీలు ఇస్తారు. కారం అన్నం పెడతారు. ఇది మంచి పద్ధతి కాదు. వాటిని పక్కనపెట్టి ముందు తల్లికి పాలు ఇవ్వాలి. ప్రతిరోజూ అరలీటరుకు పైగా బిడ్డకు పాలిచ్చే తల్లులు పాలు తాగాలి. పాలతోపాటుగా గుడ్డు, మాంసపు కృత్తులు ఉన్న ఆహారం తీసుకోవాలి. టీబీ, హెచ్ఐవీ లాంటి జబ్బులు ఉన్న వారు పాలు ఇవ్వకూడదు. తల్లి బిడ్డకు ఎంతపాలు ఇస్తే తనకు అంతమంచిది. ఒకరొమ్మునుంచే కాకుండా రెండు రొమ్ముల నుంచి సమానంగా బిడ్డకు పాలుపట్టాలి.

– బి.వి.రవికుమార్,
గుంటూరు జీజీహెచ్ చీఫ్ డైటీషియన్

జీఆర్పీ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముష్కాన్



బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు

రైల్వేస్టేషన్ (విజయవాడ): రైల్వేస్టేషన్‌లో తిరుగుతున్న వీధిబాలలను ఆపరేషన్ ముష్కాన్‌లో భాగంగా సోమవారం రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారి తల్లిదండ్రులకు అప్పగించారు. కొందరిని వారివారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేయగా మరికొందరిని చైల్డ్ లైన్ ప్రతినిధులకు అప్పగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు మాట్లాడుతూ బాలల సంరక్షణమనందరి బాధ్యతన్నారు. రైల్వే స్టేషన్‌లో ఇంటి నుంచి పారిపోయి వచ్చిన 90 మందిని వారి వివరాలు తెలుసుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా , తల్లిదండ్రులు లేని మరికొంతమందిని నవజీవన్ బాలభవన్, ఎస్.కె.సి.వి చిల్డ్రన్స్ ప్రతినిధులకు అప్పగించామన్నారు. ఆపరేషన్ ముష్కాన్ విజయవంతం చేయడానికి కృషి చేసిన రైల్వే డీఎస్పీ సత్తిబాబు, సీఐ రత్నరాజుల బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ సీహెచ్ .సురేష్ జీఆర్పీ రాజమండ్రి సీఐ టి.శ్రీనివాసరెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, నవజీవన్ బాలభవన్ సభ్యులు బాలశౌరి, చైల్డ్‌లైన్ ప్రతినిధులు అరవ రమేష్ పాల్గొన్నారు.

ఎన్నాళ్లు తిప్పించుకుంటారు?



తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో బాధితుల నుంచి అర్జీలు తీసుకుంటున్న ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులు

- నమ్మి భూములు ఇచ్చినందుకు నట్టేట ముంచుతారా?
- సీఆర్డీఏ కార్యాలయంలో బాధితుల ఆవేదన

తుళ్లూరు : ఎన్నాళ్లు కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటారు. రాజధాని వస్తుందని అధికారులు చెబితే వారి మాటలు విని భూములు ఇచ్చినందుకు మమ్ములను నట్టేటా ముంచుతారా? చిన్న చిన్న సమస్యలు పరిష్కరించానికి ఏళ్లతరబడి తిరగాలా?అధికారులు తప్పులు చేసినా బాధ్యత రైతులదేనా?రికార్డులు ప్రకారం కాకుండా భూములు కొలతలు తేడాలు చేసింది చాలక మమ్ములను రోగాలు పాలు చేస్తున్నారు. ఎప్పటికి మా సమస్యలు పరిష్కరిస్తారని బాధిత రైతులు సీఆర్‌డీఏ అధికారులను నిలదీశారు. అర్జీలు పరిశీలించి సంబంధిత రికార్డులు పరిశీలించి తగు న్యాయం చేస్తామని సీఆర్డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులు బాధితులకు సమాధానం చెప్పి పంపారు. పలువురు రైతులు వారి ఆవేదనను సాక్షికి వివరించారు.వారి మాటలలోనే...

అంధురాలికి అన్యాయం చేస్తున్నారు



నా భార్య నాగేంద్రం అంధురాలు. ఆమెకు పుట్టింటి ఆస్తిగా సర్వే నంబర్ 167–సి లో 61 సెంట్ల వచ్చింది. దీనిలో ఇల్లు, గేదెల చావిడి ఉన్నా యి. సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్‌తో పా టు అందరూ పరిస్థితి స్వయంగా చూసి న్యాయం చేస్తామన్నారు.ఇంతవరకు న్యాయం చేయలేదు. నా వయసు మీదపడింది. అంధురాలి ఆస్తిని కాపాడుకోలేక పోతున్నాను. ఈ దిగులుతో మంచం పట్టేలా ఉన్నాను.

– గూడూరు ప్రసాదరావు,అబ్బురాజుపాలెం రైతు

అధికారుల తప్పకు మేము బలవుతున్నాం



సర్వే నంబర్ 37 లో 11 ఎకరాల 88 సెంట్లు ఉంది. కొలతలు అన్నీ సక్రమంగా ఉన్నాయి. రికార్డుల్లో సరిపోయాయి. ఏమి జరిగిందో తెలియ దు. రికార్డులలో లేని సర్వే నంబర్ 37–2 అని కొత్తగా ఓ సర్వే నంబర్ ను అధికారులు సృష్టించారు. దానికోసం 30 సెంటు కావాలని మా భూముల లెక్కలు తేల్చకుండా రెండేళ్లుగా ఏడిపిస్తున్నారు. ఎవరికి మా గోడు వినిపించాలో అర్థం కావడంలేదు.

– మైనేని శ్రీనివాసరావు, దొండపాడు రైతు

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం!

నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్

- 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు వేయనున్న వైనం
- జిల్లాలో 9,49,191 మంది చిన్నారులు
- 904 బృందాలతో నిర్వహణ
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వి.ఎస్.ఎన్.శాస్త్రి వెల్లడి



మాట్లాడుతున్న డాక్టర్ టి.వి.ఎస్.ఎన్.శాస్త్రి చిత్రంలో డాక్టర్ ఆర్ నాగమల్లేశ్వరి, డాక్టర్ మిష్రా

లబ్బీపేట : మీజెల్స్ రూబెల్లా వ్యాధులను నియంత్రించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆగస్టు 1వతేదీన లాంఛనంగా ప్రారంభించనున్నారు. సెప్టెంబరు 8 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వి.ఎస్.ఎన్.శాస్త్రి, ఎంఆర్ వ్యాక్సిన్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.నాగమల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాత ప్రభుత్వాస్పత్రిలోని డీఎంఅండ్‌హెచ్‌వో క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్ వివరాలు వెల్లడించారు.

జిల్లాలో 9.49 లక్షల చిన్నారులు

ఎంఆర్ వ్యాక్సిన్‌ను 9 నెలల వయస్సు నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు వారికి వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆ వయస్సు గల చిన్నారులు జిల్లాలో 9,49,191 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. వారిలో జిల్లాలోని 4205 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6,78,985 మంది చదువుతుండగా, అంగన్‌వాడీలు, బయట ఇళ్ల వద్ద 2,70,206 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారందరికీ వందశాతం వ్యాక్సిన్‌ను వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

904 బృందాలు సిద్ధం

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు జిల్లాలో 904 బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆ బృందంలో ఒక ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆషా వర్కర్‌తో పాటు, వలంటీర్ ఉంటారని తెలిపారు. అదే విధంగా ఐదు, అంతకు మించి బృందాలు ఒకే స్కూల్‌లో వ్యాక్సిన్ వేస్తుంటే, అక్కడ వైద్యుడి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఒక స్కూల్‌లో ఎంత మంది చిన్నారులు ఉన్నా..ఒకే రోజు పూర్తి చేయాలనేది లక్ష్యమని తెలిపారు. అందుకోసం 904మంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు 2920 మంది, అంగన్‌వాడీలు 3812 మంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా జిల్లాలో పనిచేస్తున్న వైద్యులంతా పర్యవేక్షిస్తారని తెలిపారు.

వారంలో నాలుగు రోజులు వ్యాక్సిన్

వారంలో నాలుగు రోజుల పాటు ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. బుధ, శనివారాల్లో రెగ్యులర్ వ్యాక్సినేషన్ ఆ రోజుల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం ఉండదని తెలిపారు. దీంతో సోమ, మంగళ, గురు, శుక్రవారాల్లో మాత్రమే వేయనున్నట్లు తెలిపారు. పబ్లిక్ హాలిడే రోజుల్లో సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఇలా సెప్టెంబరు 8 వరకు రోజుల్లో వ్యాక్సినేషన్ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ వ్యాక్సిన్ వేస్తారని, అనంతరం ఒక గంట పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ మిష్రా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అమృత, డాక్టర్ రత్నావళి, డాక్టర్ ఆషా పాల్గొన్నారు.

తట్టు, మశూచి నివారణే లక్ష్యం

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

లబ్బీపేట(విజయవాడ తూర్పు): మీజెల్స్(తట్టు) రూబెల్లా(మశూచి) వ్యాధుల నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం ఆగస్టు 1 నుంచి ప్రారంభం కానున్న ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీని నగరంలోని క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ బి.లక్ష్మీకాంతం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీలు, జిల్లా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంటుందన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లతో పాటు, హై రిస్క్ ప్రాంతాల్లో మొబైల్ వ్యాన్‌లు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపైన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఆర్.నాగమల్లేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వి.ఎస్.ఎన్. శాస్త్రి, డీపీఎంవో డాక్టర్ సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు కొనసాగింది.

కల్నల్ రాజశేఖరరావుకు ఘన సన్మానం



లాంచనాలతో వెహికల్ పుల్లింగ్ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ అధికారులు

కోనేరుసెంటర్ : మచిలీపట్నం 16 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎం.ఎ.వి.రాజశేఖరరావు పదవీవిరమణ కార్యక్రమం సోమవారం జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఘనంగా జరిగింది.కార్యక్రమాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలోని ఎన్‌సీసీ అధికారులు, పీఐ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్స్ పెద్ద ఎత్తున వెహికల్ పుల్లింగ్ నిర్వహించారు. ఎన్‌సీసీ కార్యాలయం నుంచి సీవో రాజశేఖరరావును గౌరవ మర్యాదలతో ఎన్‌సీసీ వాహనంపై పరాసుపేట సెంటర్ వరకు తీసుకువెళ్లారు.కాగా కల్నల్ రాజశేఖరరావు 1985లో కమిషన్ తీసుకున్నారు. పాకిస్తాన్ సరిహద్దులో జమ్ము అండ్ కాశ్మీర్‌లో విధులు నిర్వహించిన ఆయన చైనా బోర్డర్‌లో కొంత కాలం దేశ రక్షణలో పాల్గొన్నారు. శ్రీలంక ఆపరేషన్ పవన్‌కు రాజశేఖరరావు నాయకత్వం వహించారు. తన సర్వీసులో ఛీఫ్ ఆఫ్ ఆర్మీ కమెండేషన్ మెడల్స్‌ను రెండు పర్యాయాలు అందుకున్నారు. 2015 ఆగస్టులో 16 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన సోమవారం పదవీ విరమణ చేశారు.

'అంబేడ్కర్' క్లైమాక్స్ చిత్రీకరణ

భవానీపురం : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ నిర్మిస్తున్న అంబేడ్కర్ టెలీ సీరియల్ క్లైమాక్స్ సన్నివేశాలను సోమవారం విజయవాడలో చిత్రీకరించారు. అంబేడ్కర్ పాత్ర పోషిస్తున్న ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య నివాసం (విద్యాధరపురం)లో పలు కీలక సన్నివేశాలను తీశారు. పార్లమెంట్‌లో అంబేడ్కర్ చేసే ఉపన్యాసం, చావ్లా మీటింగ్‌లో దళితులను ఉద్దేశించి చేసిన ప్రసంగం, రాజ్యాంగం రాసిన తరువాత పల్లె జనం ఆయనకు బ్రహ్మరథం పట్టి సంబరాలు చేసుకునే గ్రూప్ సాంగ్ వంటి సన్నివేశాలను దర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యుడు దిలీప్ రాజా చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరదర్శన్ సప్తగిరి చానల్‌లో ప్రతిరోజు రాత్రి 7.30కు ప్రసారమయ్యే ఈ సీరియల్ 80 ఎపిసోడ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సీరియల్‌లోని కొన్ని కీలకమైన పాత్రల్లో పలువురు ప్రముఖులు నటించారని చెప్పారు. పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత, ఏపీ శాసన సభ వ్యవహారాల క్రమశిక్షణ సంఘం చైర్మన్ గొల్లపల్లి సూర్యారావు,నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,కల్నల్ జెఎ మిర్, వర్ల రామయ్య నటించారని తెలిపారు.

సంప్రదాయ కళలకు ప్రోత్సాహమివ్వాలి

ఎక్స్‌రే సాహిత్యసేవా సంస్థ అధ్యక్షుడు కొల్లూరి



హరికథా సప్తాహం కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ఎక్స్‌రే సాహిత్యసేవా సంస్థ అధ్యక్షుడు కొల్లూరి,వేదికపై ప్రముఖులు

విజయవాడ కల్చరల్ : సంప్రదాయ కళలకు పూర్వవైభవం తీసుకురావాలని ఎక్స్‌రే సాహిత్యసేవా సంస్థ అధ్యక్షుడు కొల్లూరి సూచించారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, ఎక్స్‌రే సాహిత్యసేవా సంస్థ ఘంటసాల సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న హరికథా సప్తాహం కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ సంప్రదాయ కళల పరిరక్షణకు ఎక్స్‌రే సంస్థ కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు మరచిపోతున్న హరికథలను నేటి తరానికి అందించడానికి ఐదు సంవత్సరాలుగా సప్తాహం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ వై.బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హరికథలు, బుర్రకథలు, నేటి తరానికి అందిస్తున్న ఎక్స్‌రే సాహిత్య సంస్థను అభినందించారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు దారిలో కథకులు ప్రయాణం చేయాలన్నారు. విశ్రాంత ఉపాధ్యాయిని ఎన్.లలితకుమారి, గాయకులు సి.హెచ్.కొండలరావు, కళాపోషకులు ఎస్.పాండురంగారావు పాల్గొన్నారు. సంగీత కార్యక్రమంలో భాగంగా గాయనీమణులు టేకుమళ్ళ చిందంబరి, జె.భగవతి అన్నమయ్య, రామదాసు, నారాయణ తీర్థుల తరంగాలను గానం చేశారు. హరికథా కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెంకు చెందిన నేమాని నాగలక్ష్మి భాగవతారిణి పెద్దింటి సూర్యనారాయణ రచించిన భక్తరామదాసు కథను వినిపించారు. వయోలిన్‌పై పాణ్యం దక్షిణామూర్తి, మృదంగంపై అమ్ముల ప్రసాద్ సహకరించారు. ఎక్స్‌రే కోశాధికారి సి.హెచ్.వి. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి బి.ఎ.రాజు నిర్వహించారు.



హరికథా గానం చేస్తున్న నేమాని నాగలక్ష్మి

ఉపాధ్యాయుల బదిలీల

కౌన్సెలింగ్ వివాదాస్పదం



కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్న డీఈవో దేవానందరెడ్డి

మచిలీపట్నం : గత సోమవారం నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ తెలుగు అడహక్ ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ వివాదాస్పదమైంది. స్థానిక సెయింట్‌ఫ్రాన్సిస్ పాఠశాలలో ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ సోమవారంతో ముగిసింది.ఇటీవల నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్‌లో 44 మంది అడహక్ ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో పాల్గొన్న ఉపాధ్యాయుడు చంద్రశేఖరరావు పామర్రు మండలం జమిగొల్వేపల్లి పాఠశాలలో ఉన్న పోస్టును కౌన్సెలింగ్‌లో కోరుకున్నారు. కౌన్సెలింగ్ పూర్తయిన అనంతరం పాఠశాలలకు బాధ్యతలు స్వీకరించేందుకు వెళ్లగా పోస్టు ఖాళీ లేదని తెలియడంతో ఉపాధ్యాయుడు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆయన సోమవారం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలకు వచ్చి విద్యాశాఖాధికారుల వద్ద మొరపెట్టుకున్నారు. దీంతో స్కూల్ అసిస్టెంట్ల బదిలీల కౌన్సెలింగ్ వివాదాస్పదమైంది. విద్యాశాఖాధికారులు అడహక్ ఉపాధ్యాయులు 44 మందికి బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. వీరిలో మొదటిగా చంద్రశేఖరరావు కోరుకున్న ప్రాంతంలో పోస్టు ఖాళీగా లేక పోవడంతో విద్యాశాఖాధికారులు సర్దుబాటు చేసేందుకు అడహక్ ఉపాధ్యాయులందరికీ ఫోన్ ద్వారా తిరిగి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని సమాచారం అందించారు. కోరుకున్న ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు చేసుకున్న తమకు మళ్లీ కౌన్సెలింగ్ నిర్వహించడం ఏమిటని విద్యాశాఖాధికారులను ప్రశ్నించడంతో చంద్రశేఖరరావుకు సర్దుబాటు చేసి మిగిలిన వారు కోరుకున్న ప్రాంతాల్లోనే విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో వివాదం సద్దుమణిగింది.

ప్రశాంతంగా ఎస్‌జీటీల కౌన్సెలింగ్

ఎస్‌జీటీ ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ ఆఖరు రోజు ప్రశాంతంగా ముగిసింది. సీనియార్టీ జాబితా ప్రకారం 1501 నుంచి 2900 వరకు ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. ఎస్‌జీటీ 220 మంది ఉర్దూ ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ ప్రక్రియను డీఈవో డి.దేవానందరెడ్డి పర్యవేక్షించారు. విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్లు అశోక్, పి వెంకటేశ్వరరావు, వి.వి.సుబ్బారావు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హరికథ... చేతిలో చిడతలు, కాళ్లకు గజ్జెలు, మెడలో పూల హారం.. 'హరిలో రంగ హరి' అంటూ గంటలకొద్దీ నిలబడే హరికథలు చెప్పాలి. కష్టసాధ్యమయ్యే ఈ హరికథలు సునాయాసంగా చెబుతూ ఉన్నతస్థాయికి చేరుకున్నారు హరికథా భాగవతారిణి నేమాని నాగలక్ష్మి. భక్తితో పాటు తరగని కీర్తిని ఆర్జించారు. రాజమండ్రికి చెందిన నాగలక్ష్మి విజయవాడలో భక్తరామదాసు హరికథ వినిపించడానికి వచ్చిన సందర్భంగా 'సాక్షి'తో కొద్దిసేపు మాట్లాడారు.

- ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

Me మీ... నేమాని నాగలక్ష్మి



హరికథే స్ఫూర్తి.. తరగని భక్తి..

ఏడో ఏట నుంచే..

హరికథా పితామహుడు ఆదిభొట్ల నారాయణదాసు హరికథకు రాచబాట వేశారు. ఎంతోమంది హరికథలు చెబుతూ ఆ కళను బతికిస్తున్నారు. 'నా ఏడో ఏట సుభద్రా కల్యాణంతో నా హరికథా జీవితం ప్రారంభమైంది' అని వివరించారు నేమాని సుభద్ర. హరికథలు చెప్పేవారి మీద కొంత చులకన భావం సమాజంలో ఉంది. అలాంటి ముద్ర తన మీద పడకుండా ఉన్నతస్థాయికి చేరుకున్నారామె. తాతగారు సుసర్ల సోమశేఖర శర్మ భాగవతుల ప్రోద్బలంతో హరికథలు చెప్పడం ప్రారంభించారు.

10వేల హరికథలు

'అతికష్టంగా ఉండే శ్రీనగజాతనయం కీర్తన తాతగారు నాకు నేర్పారు. నేను చాలా తొందరగా నేర్చుకున్నాను. మొదటి కథ అంబడాజీపేట కన్యకాపరమేశ్వరి దేవాలయంలో 5 గంటలపాటు చెప్పాను. ఆ చిన్నవయసులో నాకేమీ అలసట అనిపించలేదు.' అన్నారు నాగలక్ష్మి. ఈమె ఎక్కువగా భక్తరామదాసు, అన్నమయ్య, త్యాగయ్య, మీరా కథలు చెబుతారు. సంస్కృతంలో బీఏ పూర్తిచేశారు. ఇన్ని హరికథలు చెప్పిన అనుభవంతో 'జగద్గురువు ఆదిశంకరుల కథ'ను స్వయంగా రచించారు. అప్పుడప్పుడు సంగీత కచేరీలు చేస్తారు. ' నేను దైవబలంతో ఇప్పటివరకు సుమారు 10వేల వరకు హరికథలు చెప్పాను.' అంటారు నాగలక్ష్మి.

మణిమకుటాలెన్నో...

నాగలక్ష్మి 'హరికథాభారతి' బిరుదు పొందే స్థాయికి ఎదిగారు. 'బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో పార్వతీ కల్యాణం హరికథ చెప్పినప్పుడు వారు నాకు ఆ బిరుదు ఇచ్చారు. విజయనగరం సంగీత కళాశాలలో అన్నమయ్య జీవిత చరిత్ర చెప్పినప్పుడు 'గానకోకిల' బిరుదు అందజేశారు. హైదరాబాద్‌లో నా హరికథ పూర్తికాగానే సుమారు 10 నిమిషాలపాటు నిలబడి తప్పట్లు కొడుతూ నాకు బ్రహ్మరథం పట్టారు. మరిచిపోలేని సంఘటన ఇది. భిలాయ్ స్టీల్ ప్లాంట్ 'హరికథా చూడామణి' బిరుదు ఇచ్చారు.' అని తన గురించి చెప్పారు నాగలక్ష్మి. ఇద్దరు మగపిల్లల తల్లి అయిన నాగలక్ష్మి బాల్యంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కోసారి పిల్లల్ని స్టేజీపై పక్కన పడుకోబెట్టి కథలు చెప్పేవారు.

> **జనం కోసం కాదు.. జనార్ధనుడి కోసం..**
>
> ఒకసారి తాతగారు 'మా మనవరాలు పార్వతీ కల్యాణం కథ చెబుతుంది' అని మాట ఇచ్చేశారు. దాంతో నేను ఆ కథ పదిహేను రోజుల్లోనే నేర్చుకోవాల్సి వచ్చింది. భగవదనుగ్రహం వల్ల ఈరోజు ఈస్థాయికి వచ్చాను. ఒకసారి నాకు హిస్టెక్టమీ సర్జరీ అయిన పదిహేను రోజులకే కథ చెప్పాల్సి వచ్చింది. ఆరోజు మాత్రం కూర్చుని కథ చెప్పాను. నా కథలు ప్రజల కోసం కాదు, పరమేశ్వరుడి కోసమని భావిస్తాను. ఆడవారిలో త్యాగరాజు కథ ఎక్కువసార్లు చెప్పింది నేనే. – నేమాని నాగలక్ష్మి

కాలం కాంతిపుంజంలా పరిగెడుతున్నా.. టెక్నాలజీ డే టూ డే అప్‌డేట్ అవుతున్నా.. ఇంకా గంటలకొద్దీ క్యూల్లో నిలబడి ఆ బిల్లు, ఈ బిల్లు కట్టాల్సిందేనా? అంటే.. అవసరమే లేదంటోంది 'మీ చేతిలో మీ సేవ' యాప్. ఒక్క క్లిక్‌తో మన చేతిలోకి చేరి అన్ని రకాల సేవలను ఉచితంగా అందిస్తోంది. మరి.. ఈ యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి? దీనిద్వారా మనం ఎలాంటి సేవలను పొందవచ్చు.. అంటే..



చిలకలూరిపేట రూరల్ : మీ చేతిలో మీ సేవ.. కొత్తగా అందుబాటులోకి వచ్చిన అప్లికేషన్ పేరు ఇది. దీనిద్వారా 150 రకాల సేవలను పొందవచ్చు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు ఎప్పుడూ ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇలాంటి వాటిని అధిగమించి రెవెన్యూ, ఇతర సేవలను సులభతరం చేసి, నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఇందులో మనకు అవసరమైన భాషను వినియోగించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఈ యాప్ ద్వారా ప్రస్తుతం కొన్ని ఐకాన్‌లు మాత్రమే అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఇప్పటి వరకు 7వేల మందికి పైగా వినియోగించినట్లు తెలుస్తోంది.

అందుబాటులో ఉన్నవి..

బిల్ పేమెంట్‌లు, సర్వీసులు, మొబైల్, టీడీహెచ్, రీచార్జి, పోస్ట్‌పెయిడ్, ల్యాండ్‌లైన్ బిల్లుల చెల్లింపులు, నగదు బదిలీ, ట్రాఫిక్ చలానా, ఇతర బిల్లులు, ప్రభుత్వ సమాచారం, దేవదాయ శాఖలోని స్వామివారి టికెట్లు, గదుల కేటాయింపు, ట్రావెల్స్ టికెట్లు, బుకింగ్ సర్వీసులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ప్రభుత్వ వైద్యశాఖ, ఆర్టీసీ, గ్యాస్, బీమా బిల్లులు, విద్యార్థుల స్కాలర్‌షిప్ వివరాలు, విద్యుత్ బిల్లులు, ప్రభుత్వ పథకాలు, నీటి బిల్లులు తదితర వాటి గురించి పూరిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి.

యాప్‌లో రెవెన్యూ సేవలు



"రెవెన్యూ విభాగంలోని అన్ని రకాలకు చెందిన సేవలను 'మీ చేతిలో మీ సేవ' యాప్‌లో ఉన్నాయి. విద్యార్థులు కోరుకునే అన్ని ధ్రువీకరణ పత్రాలు దీనిద్వారా అందిస్తాం. ఆలస్య జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, రైతులకు చెందిన అడంగల్, వన్‌బీ, పహాణీ తదితర వాటిని యాప్ ద్వారా అర్జీ చేసిన వెంటనే ఆన్‌లైన్ ద్వారా అందిస్తాం." – అళహరి వెంకట సురేష్‌కుమార్, డెప్యూటీ తహసీల్దార్, చిలకలూరిపేట

వీఐపీ ఘాట్ క్లోజ్



కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన వీఐపీ ఘాట్ పట్టుమని ఏడాది కూడా కాకుండానే నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఫలితంగా ఘాట్‌ను మూసివేశారు. కృష్ణా పుష్కరాల నేపథ్యంలో గత ఏడాది కోట్లాది రూపాయలు వెచ్చించి వీఐపీ ఘాట్, దుర్గాఘాట్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేసింది. పుష్కర పనుల్లో నాణ్యత లేకపోవడం, నిర్వహణ బాధ్యతలు ఎవరికీ పట్టకపోవడంతో వీఐపీ ఘాట్‌లోని స్టీల్ బారికేడ్లు వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన స్టీల్ గేట్‌ను జాలర్లతో వెతికించి గట్టున ఓ చెట్టుకు కట్టేశారు. మరోవైపు యాత్రికులెవరూ వీఐపీ ఘాట్‌లోకి దిగి పుణ్యస్నానాలు చేయకుండా తాళ్లు అడ్డు కట్టారు. ఇతర స్నానఘాట్‌లో పుణ్యస్నానాలు చేసిన భక్తులు, యాత్రికులు ఈ తాళ్లపై దుస్తులు ఆరబెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పుష్కర స్నాన ఘాట్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని భక్తులు కోరుతున్నారు. – ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)



'ఏకో'దంతాయ ధీమహే..

మనిషిని సృష్టించి.. ప్రాణంపోసేది పరమాత్మ అయితే, ఆ దైవానికే అందమైన రూప మిచ్చి సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్నారు వీరు. కష్టాన్నే పెట్టుబడిగా, శ్రమనే ఆయుధంగా మలచుకుని పరమాత్మకు ప్రాణంపోస్తున్నారు. పర్యావరణానికి మంచిచేసే మట్టి





మీ చేతిలో మీ సేవ

యాప్‌ను ఇలా స్టార్ట్ చేయాలి

స్మార్ట్‌ఫోన్ తీసుకుని అందులో ప్లేస్టోర్ ఓపెన్ చేయాలి. ఇందులో మీసేవ యాప్ అని టైప్‌చేస్తే మీ సేవ ఐకాన్ కనిపిస్తుంది. ఐకాన్‌పై డబుల్ క్లిక్ చేస్తే యాప్ ఇన్‌స్టాల్ అవుతుంది. తర్వాత యాప్‌ను ఓపెన్ చేసి ముందుగా సైన్‌యాప్‌పై క్లిక్‌చేసి పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు నాలుగు అంకెల్ పాస్‌వర్డ్ వస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయిన యాప్ ఐకాన్‌ను ఓపెన్‌చేసి ఫోన్ నంబర్ నమోదుచేసి సబ్‌మిట్ క్లిక్ చేస్తే పనిచేయడం ప్రారంభిస్తుంది. సర్వీసులకు సంబంధించిన ఫీజులు నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చు. టాప్ అప్ చేసుకుంటే నేరుగా యాప్ ద్వారా ఫీజులు బదిలీ అవుతాయి.

లో
ద్యా
ు



పహాణీ తదితర
రైన్ ద్వారా
ర్,
ట

యాప్ అందించే సేవల వివరాలు

- రెవెన్యూ శాఖలకు చెందిన సమాచారం, ధ్రువీకరణ పత్రాలు అవసరమైతే ఈ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకుని పొందే అవకాశం ఉంది.
- సర్వీస్ ఐకాన్‌పై క్లిక్‌చేస్తే, కేటగిరి–ఏ కింద రెవెన్యూ రికార్డులకు చెందిన సమాచారం లభిస్తుంది.
- ఆర్‌వోఆర్, అడంగల్, పహాణీ, వన్‌బీ, అమరావతి సమాచారం, కొత్త ఓటరు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ఉంటుంది. కేటగిరి–బీలో ప్రభుత్వ సేవల గురించి పూర్తి వివరాలు వెల్లడిస్తుంది.
- ఇంటెన్సివ్ మంజూరు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ జారీ, ఆదాయ, ఈబీసీ, ఓబీసీ సర్టిఫికెట్ జారీ, రేషన్‌కార్డు సరెండర్, రేషన్ కార్డు ట్రాన్స్‌ఫర్, లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్, డెత్, వ్యవసాయ, దేవాదాయ శాఖలకు చెందిన పూర్తి సమాచారం తెలియజేస్తుంది.
- వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు, సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం సబ్సిడీలపై అందిస్తున్న విత్తనాలు, ఎరువులు వాటి పంపిణీ తీరు తదితర వాటిని వివరిస్తుంది.
- ఈ యాప్ ద్వారా అర్జీ చేసుకునే వెసులుబాటు కూడా ఉంది. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల రూముల బుకింగ్‌లూ దీనిద్వారా పొందవచ్చు.
- అత్యవసర ఫోన్ నంబర్‌లు, ఆంధ్రప్రదేశ్, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాల వివరాలు, ఆర్టీసీ డిపోలు, పోలీస్‌స్టేషన్‌లు, ప్రభుత్వ వైద్యశాలలు, ప్రభుత్వ పథకాలు, ప్రోగ్రామ్‌లు, బ్లడ్‌బ్యాంక్‌ల వివరాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్ పథకాలు అమల్లో ఉన్న వాటిని తెలియజేస్తుంది.
- మీ సేవ దరఖాస్తు స్థితి, వాతావరణ సమాచారం, బిల్లుల చెల్లింపులు, సేవల కింద విద్యుత్ బిల్లులు, ఆధార్‌కార్డు సేవలు, గ్యాస్ బిల్లులు, బీమా బిల్లులు, నీటి బిల్లులు చెల్లించవచ్చు.



హే..





న రూప
యుధంగా
చేసే మట్టి

వినాయక విగ్రహాలను తయారుచేస్తూ ఆకట్టుకుంటున్నారు పెనమలూరు సెంటర్‌లోని కార్మికులు. కోల్‌కతా నుంచి వచ్చిన వీరు విగ్రహాల తయారీకి కేవలం మట్టి, గడ్డిని మాత్రమే వినియోగిస్తున్నారు. *ఫొటోలు : నడిపూడి కిషోర్, విజయవాడ*

అతిపిన్న వయసులో విశ్వనాథ వారిపై కవిత రాశారాయన. సంస్కృతాంధ్ర భాషల్లో ఎంఏలు, పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఒకే కళాశాలలో 39 ఏళ్లు పనిచేసిన అరుదైన రికార్డు ఆయన సొంతం. భాషాప్రవీణ పూర్తికాగానే కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. విజయవాడలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనను సత్కరించింది. - ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

Timely సందర్భం

పాలపర్తి శ్యామలానంద ప్రసాద్



పాలపర్తి.. తెలుగు కీర్తి..

■ అచ్చతెలుగు అవధాని ■ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ

భాషాప్రవీణతోనే ఉద్యోగం

1979లో సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో అధ్యాపకుడిగా తన 21వ ఏట ఉద్యోగ జీవితం ప్రారంభించారు. కళాశాలలో పనిచేస్తూనే ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు, ఎంఏ సంస్కృతం పూర్తిచేశారు. ఆ తరువాత ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి తెలుగులో పీహెచ్‌డీ, తిరుపతి సంస్కృత విద్యాపీఠం నుంచి సంస్కృతంలో పీహెచ్‌డీ అందుకున్నారు. భాషాప్రవీణతో ఉద్యోగంలో చేరిన ఏకైక వ్యక్తి పాలపర్తి శ్యామలానంద ప్రసాద్.

అచ్చతెలుగు అవధాని

అచ్చతెలుగు అవధానం చేసిన మొట్టమొదటి వ్యక్తి పాలపర్తి. దేశవిదేశాల్లో సుమారు 500కుపైగా అవధానాలు చేసి మెప్పించారు. అమెరికాలో అసమాన అవధాన సార్వభౌమ బిరుదు, కనకాభిషేకం అందుకున్నారు. ఇప్పటివరకు 12 పుస్తకాలు రచించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో 1957లో జన్మించిన పాలపర్తి స్వస్థలం అవనిగడ్డ. 'సాక్షి' దినపత్రికలో 'సందేశం' శీర్షికన సుమారు వంద వారాల పాటు మహాభారతంలోని అంశాలను వ్యక్తిత్వ వికాసానికి అనుసంధానిస్తూ వ్యాసాలు రాశారు. వాటిని 'మనస్సాక్షి మహాభారతం' పేరున పుస్తకంగా ప్రచురించారు. విజయవాడకు చెందిన తెలుగు పండితులు పాలపర్తికి ఈ అరుదైన అవకాశం దక్కింది.

- 1995లో ఏక దిన సంపూర్ణ సంస్కృతాంధ్ర శతావధానం చేసిన ఏకైక వ్యక్తి పాలపర్తి.
- 1999లో తెలుగు విశ్వవిద్యాలయం వారి నుంచి అవధాన సత్కారం అందుకున్నారు.
- 2015లో ఉగాది పురస్కారం అందుకున్నారు.
- 2002లో అధికార భాషా సంఘం సత్కారం అందుకున్నారు.
- పంచారామ, పంచభూతలింగ సుప్రభాతాలు, షిర్డీసాయి సహస్రనామ స్తోత్రం రచించారు.

ఆ అదృష్టం మరువలేను

కాశీ విశ్వనాథుని ఆలయంవారు 2003లో ప్రత్యేకంగా ఆహ్వానించి, విశ్వేశ్వరుడి మీద సుప్రభాతం రచించమన్నారు. మొత్తం 32 శ్లోకాలుగా మూడు నెలల్లో పూర్తిచేశాను. ఆ సుప్రభాత గ్రంథాన్ని కాశీక్షేత్రం గర్భాలయంలో స్వామివారి ముందు ఉంచి చదవడం నా జీవితంలో మరిచిపోలేను. అక్కడే కాశీకవి బిరుదు అందుకున్నాను. నేటికీ నిత్యం ఈ సుప్రభాతంతోనే కాశీ విశ్వేశ్వరుడికి సుప్రభాత సేవ చేస్తున్నారు. అన్ని బిరుదుల కంటే మించిన అదృష్టం.

– పాలపర్తి శ్యామలానంద ప్రసాద్

ఘరానా దొంగ అరెస్ట్

- గొట్టాలు పట్టుకుని ఎగబాకి ఇళ్లలో చోరీలు
- ఫేస్‌బుక్‌లో ఫోన్ నంబర్ ఆధారంగా చిక్కిన నిందితుడు
- రూ.75 లక్షల విలువ చేసే బంగారం, వజ్రాలు, డబ్బు స్వాధీనం

అల్లిపురం(విశాఖ దక్షిణ): అపార్టుమెంట్లు, లాడ్జీల పైపులు పట్టుకుని ఎగబాకి కిటికీల్లోంచి గదుల్లోకి ప్రవేశించి చోరీలకు పాల్పడుతున్న ఓ యువకుడిని త్రీటౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద నుంచి రూ.75 లక్షలు విలువ చేసే 1300 గ్రాముల బంగారు, వజ్రాభరణాలు, రెండు మోటారు సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లు, రూ.35 వేలు నగదు, ఇంటి సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు వివరాలను నగర పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీసీఎస్ ఏసీపీ వై.గోవిందరావు వెల్లడించారు.

- విజయవాడ బెంజ్ సర్కిల్ అమ్మ అనాథ ఆశ్రమానికి చెందిన పోకతోట గంగాధర్ అలియాస్ సిద్ధార్థ అలియాస్ సిద్ధు అలియాస్ కార్తీక్ ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. ఆ సమయంలో దుర్వ్యసనాలకు బానిసయ్యాడు. జల్సాల కోసం దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో ఈ ఏడాది మే 27 నుంచి జూన్ 23వ తేదీ మధ్యలో త్రీటౌన్ పరిధిలో మూడు చోరీలు చేశారు.
- పాండురంగాపురం వర్షా అపార్టుమెంట్‌లోకి జనరేటర్ పైనుంచి పైపుల ద్వారా 5వ అంతస్తుకు ఎగబాకి ఫ్లాట్ నంబరు 301లోకి కిటికీ ద్వారా నిందితుడు ప్రవేశించాడు. ఆ ఫ్లాట్‌లో సుమారు రూ.75 లక్షలు విలువ చేసే బంగారు, వజ్రాభరణాలను చోరీ చేశాడు. తాను తీసుకెళ్లగలిగినన్ని బంగారం, వజ్రాభరణాలు, రూ.3లక్షలు నగదు పట్టుకుపోయాడు. వాటితో రామభద్రాపురంలో ఓ ఇంటిని కొనుగోలు చేశాడు. ఇంట్లోకి కావాల్సిన సామగ్రిని కొన్నాడు. మిగిలిన వాటిలో కొంత బంగారాన్ని మధురవాడలోని ఓ ప్రైవేటు బ్యాంకులో కుదవ పెట్టి రుణం తీసుకున్నాడు. వాటితో జల్సాలు చేస్తున్నాడు. కిర్లంపూడి లేఅవుట్‌లోని ఎంవీపీ బీచ్ విల్లాలో ఒక ఫ్లాట్‌లో ప్రవేశించి ఒక సెల్‌ఫోన్, పాండురంగాపురం సంతోషిమాత ఆలయం వద్ద ఒక ఇంట్లో సెల్‌ఫోను చోరీ చేశాడు. ఫేస్‘బుక్’అయ్యాడు
- గంగాధర్‌కు ఫేస్‌బుక్‌లో అమ్మాయిలతో పరిచయాలు పెంచుకోవడం అలవాటు కూడా ఉంది. ఈ క్రమంలో నిందితుడు అలవాటు ప్రకారం చోరీ చేసిన సెల్‌ఫోన్ నంబరును ఫేస్‌బుక్‌లో ఓ అమ్మాయికి మెసేజ్ పెట్టాడు. దీంతో పోలీసులు ఇప్పటికే నిందితుడి కదలికలపై నిఘా పెట్టడంతో ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో గొల్లలపాలెం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వద్ద అదుపులోకి తీసుకుని, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడి నేర చరిత్ర

2011లో లాడ్జీల్లోకి వాటర్ పైపులు, సెప్టిక్ పైపుల ద్వారా ఎగబాకి కిటికీ స్లైడర్లను తొలగించి చొరబడి దొంగతనాలు చేయటం మొదలు పెట్టాడు. ఈ విధంగా 2013లో విశాఖ టూటౌన్ పరిధిలో జ్యోతి థియేటర్ దరి సాకేత్ రెసిడెన్సీ, సరస్వతి పార్కు వద్ద ఉన్న ఆరంజ్ రెస్టారెంట్, డాబాగార్డెన్స్ ప్రిన్స్ హోటల్, డైమండ్ పార్కు దరి వైజాగ్ హోటల్‌లో చోరీలు చేశాడు. ఐదు కేసుల్లో జైలుకు వెళ్లి 2014లో విడుదలయ్యాడు. ఈ సమావేశంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎ.పార్థసారథి, క్రైం ఈస్ట్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ కె.రామారావు, ద్వారకా సబ్ డివిజన్ సీఐ సీహెచ్.షణ్ముఖరావు, త్రీటౌన్ ఎస్‌ఐ ఎ.హరికృష్ణ, సీసీఎస్ ఎస్‌ఐ వి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు తుమ్మల



తుమ్మల రత్నను అభినందిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ యజమానులు

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలుగా డివిజన్‌కు చెందిన ఒక మహిళ ఎంపిక కావడం అభినందనీయం అని ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెపి రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక ఉషోదయ పబ్లిక్ స్కూల్‌లో నూతనంగా ఎంపికైన జిల్లా అధ్యక్షురాలు తుమ్మల రత్నను గుడివాడ ప్రైవేటు స్కూల్స్ యజమానులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గుడివాడకు ఓ ప్రత్యేక స్థానం ఉందని దానికి వన్నె తెచ్చేలా తుమ్మల రత్న తన పదవికి పదును పెట్టాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. తుమ్మల రత్న మాట్లాడుతూ తనను బలపరచి మద్దతు ఇచ్చిన స్కూల్స్ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మాదాసు సత్యన్నారాయణ, త్రివేణి స్కూల్ అధినేత ఎన్ శివశంకర్, వికాస్ రెయిన్ బోస్కూల్ అధినేత రామచంద్రశేఖర్, శారదా స్కూల్ అధినేత అర్జా ప్రసాదు, డివిజన్ కోశాధికారి తోట సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ల సస్పెన్షన్

తిరువూరు : తిరువూరు నగర పంచాయతీలో ఐదుగురు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను సోమవారం చైర్‌పర్సన్ కృష్ణకుమారి సస్పెండ్ చేశారు. నగర పంచాయతీలో జరుగుతున్న పలు అవకతవకలపై కౌన్సిల్ సమావేశంలో అధికార పక్షాన్ని ఇరుకున పెడుతుండటంతో 3, 5, 6, 9, 20వ వార్డు కౌన్సిలర్లు గత్తం కసూరిబాయి, రామవరపు లక్ష్మణరావు, ఏరువ ప్రకాష్‌రెడ్డి, చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, షేక్ నదియాలను 6 నెలలపాటు సస్పెండ్ చేస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. ఈ విషయమై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కౌన్సిలర్లు తెలిపారు.

కృష్ణా వాసి అనుమానాస్పద మృతి

పెనుమంత్ర (పశ్చిమగోదావరి): పెనుమంత్ర మండలం భట్లమగుటూరు గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఎస్సై జీజే ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పోడూరు మండలం తూర్పుపాలెం గ్రామానికి చెందిన గెద్దాడ ఆంజనేయులు (65) కొన్నాళ్ల క్రితం కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం నాగమ్మ చెర్వు గ్రామానికి వలస వెళ్లాడు. ఈ నేపథ్యంలో భట్లమగుటూరులో శవమై కనిపించాడు. పురుగు మందు తాగి మృతిచెందినట్టు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని తణుకు ప్రభుత్వాస్పత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

‘ఈ–ఆఫీస్’ అమలు కావాల్సిందే

- ‘మీకోసం’లో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం
- వచ్చే సోమవారం నుంచి డయల్ యువర్ కలెక్టర్
- ప్రగతి చూపిన అధికారులకు అవార్డులు



మీకోసంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

మచిలీపట్నం (చిలకలపూడి) : అన్ని శాఖలల్లో ఈ–ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు పరచాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేశారు. కలక్టరేట్‌లోని సమావేశపు హాలులో సోమవారం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జేసీ–2 మార్కండేయులు, ఇన్‌చార్జ్ డీఆర్వో వేణుగోపాలరెడ్డి, ఆర్డీవో పి.సాయిబాబు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ–ఆఫీస్ విధానాన్ని అన్ని శాఖల్లో ఖచ్చితంగా అమలుపరచాలన్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు 6 వేల ఫైల్స్ ఈ–ఆఫీస్ ద్వారా వచ్చాయన్నారు. ఎక్కువగా రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయాల నుంచి ఈ–ఆఫీస్ ద్వారా ఫైళ్ల కదలికలు ఉంటున్నాయని, మిగిలిన శాఖల నుంచి స్పందన ఉండటం లేదన్నారు. మాన్యువల్‌గా ఫైళ్ల కదలిక ఉంటే సంబంధిత అధికారిపై రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయటం జరుగుతుందన్నారు. అటవీశాఖాధికారి, అంగన్‌వాడీ భవన నిర్మాణంలో ప్రగతి చూపిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, డ్వామా తదితర అధికారులు ప్రగతిలో ముందుకు తీసుకువెళ్లినందుకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వారికి అవార్డులు ఇవ్వటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గృహనిర్మాణం, ఉద్యానవనశాఖ ప్రగతిలో వెనుకబడి ఉన్నాయని పథకాలను అమలుపరిచేందుకు ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఎక్కువ పని గంటలు కల్పించాలన్నారు. ఈ నెల 5వ తేదీన జిల్లా అధికారులకు మచిలీపట్నంలో ఉదయం ఎనిమిది గంటలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వచ్చే సోమవారం నుంచి ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతివారం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నామన్నారు.

సమావేశంలో డ్వామా పీడీ వి.రాజగోపాల్, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ పెంటోజీరావు, ఎస్ఎస్ఏ పీవో ప్రసాదబాబు, బీసీ సంక్షేమశాఖ డీడీ ఆర్.యుగంధర్, డీఎస్‌వో జి.నాగేశ్వరరావు, సీపీవో వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ జేడీ యాకోబ్‌భాషా తదితర అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణా కార్యక్రమాలు

విజయవాడ (మొగల్రాజపురం): నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి నిమిత్తం తమ సంస్థ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై ఈ నెలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ వి.శ్రీనాథ్ ప్రకటనలో తెలియజేశారు. రిఫ్రిజరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, జామ్ జ్యూస్ తయారీ, జ్యూట్ బ్యాగ్‌ల తయారీ, స్క్రీన్ ప్రింటింగ్, కలర్ డైయింగ్, ఎమ్మెస్ ఆఫీస్, ఎలక్ట్రీషియన్, కటింగ్ అండ్ టైలరింగ్, భాతిక్, టై అండ్ డై, అద్దాలు కుట్టడం, హోం అప్లయన్స్ మెకానిజమ్, సర్టిఫికెట్ కోర్సు ఇన్ మెడికల్ టెక్నాలజీ, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్, డి.టి.పి, హోమ్ క్రాఫ్ట్స్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, జరీ, జర్దోసి, ఆరీ వర్క్, పేపర్ బ్యాగ్స్ అండ్ ఎన్వలప్స్, పుట్టగొడుగుల తయారీ అంశాల్లో ఈ శిక్షణా జరుగుతాయని వివరించారు. ఆసక్తి ఉన్న వారు రావిచెట్టు సెంటర్‌లోని తమ సంస్థ కార్యాలయంలో నేరుగా 0866–2470420 నెంబరులో సంప్రదించాల్సిందిగా శ్రీనాథ్ కోరారు.

విశ్వవిద్యాలయంలో ఎంపీఏ కోర్సు ప్రారంభం

మచిలీపట్నం (చిలకలపూడి) : కృష్ణా విశ్వవిద్యాలయంలో 2017–18 విద్యాసంవత్సరం నుంచి మాస్టర్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఇన్ కూచిపూడి (ఎంపీఏ) కోర్సును ప్రారంభిస్తున్నట్లు విశ్వవిద్యాలయ అడ్మిషన్స్ డైరెక్టర్ డి.రామశేఖరరెడ్డి సోమవారం తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశం కోసం అభ్యర్థులు 5వ తేదీ ఉదయం 11 గంటలకు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగే ప్రవేశపరీక్షకు తగిన అర్హత పత్రాలతో హాజరుకావాలన్నారు. అదే రోజు పరీక్షా ఫలితాలను విడుదల చేసి కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహిస్తామన్నారు. ఈ కోర్సు రెండు సంవత్సరాల పాటు ఉంటుందన్నారు. వివరాల కోసం 99496 18846 నెంబరును సంప్రదించాలన్నారు.

9న కౌన్సిల్ సమావేశం

విజయవాడ సెంట్రల్ : నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ఈనెల 9న నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మేయర్ కోనేరు శ్రీధర్ అధ్యక్షతన కౌన్సిల్ హాల్లో జరిగే సమావేశంలో డివిజన్ల వారీ సమస్యలు, అభివృద్ధి ప్రతిపాదనలతో అజెండాను రూపొందిస్తున్నారు. ప్రధాన అజెండాకు తది గడువు మంగళవారంతో పూర్తి కానుండటంతో కార్పొరేటర్ల ప్రతిపాదనలు అందజేస్తున్నారు.

4 వేల టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ: స్థానిక ఏఎంసీ ఆవరణలో సోమవారం మిర్చి కొనుగోళ్లు జరిగాయి. పలు గ్రామాల నుంచి రైతులు సుమారు 5.500 టిక్కీలకు పైగా తీసుకురాగా 4 వేల టిక్కీలను వ్యాపారులు కొనుగోలు చేసినట్లు ఏఎంసీ సిబ్బంది తెలిపారు. అత్యధిక ధర రూ. 7,850 ధర పలకగా, అత్యల్ప ధర రూ. 3,700 ల వరకు కొనుగోలు చేశారు. మొత్తం 90 మంది రైతులు మిర్చిని తీసుకురాగా వారిలో 74 మంది రైతులకు చెందిన మిర్చిని వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈ కొనుగోళ్ల కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన 18 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం తొలగింపుపై వివాదం



తొలగించిన స్థానంలోనే విగ్రహాన్ని పునఃప్రతిష్టిస్తున్న పోలీసులు

మచిలీపట్నం (కోనేరుసెంటర్) : జిల్లా కేంద్రంలోని మలకాపట్నంలో సోమవారం భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం తొలగింపు వివాదానికి దారితీసింది. విగ్రహాన్ని ప్రతిష్ఠించిన ఓ దళిత సంఘ నాయకుడే ఈ విగ్రహాన్ని తొలగించటం తోటి దళితులు, దళిత సంఘాల నేతలను అవాక్కయ్యేలా చేసింది. అయితే స్థానికులు పలువురు అంబేడ్కర్ విగ్రహ తొలగింపును అడ్డుకోవటంలో దళిత నాయకుడికి స్థానికులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో స్థానికులు విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లగా విషయం తెలుసుకున్న బందరు ఇన్‌చార్జ్ డీఎస్పీ హుస్సేన్, సీఐలు సాయిప్రసాద్, వాసవి, అన్ని స్టేషన్‌ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. స్థానికులు, విగ్రహాన్ని తొలగించిన వ్యక్తితో డీఎస్పీ హుస్సేన్ చర్చలు జరిపారు. విగ్రహ తొలగింపునకు పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఆర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడికక్కడే అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్టించి దళితుల మనోభావాలకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో సమస్య సర్దుమణిగినట్లయింది.

ఇదిలా ఉంటే సదరు దళిత నాయకుడు వాస్తు ప్రకారం తన ఇంటి ముందు విగ్రహాన్ని తొలగించి వేరే ప్రాంతంలో ప్రతిష్టించేందుకు పూనుకుంటున్నట్లు చెబుతుండగా స్థానికులు మాత్రం ఆ ప్రాంతంలో మద్యం దుకాణానికి సదరు వ్యక్తి స్థలం ఇచ్చేందుకే అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.

‘సెక్టోరియల్’ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి


మచిలీపట్నం (చిలకలపూడి): సర్వశిక్షా అభియాన్ ద్వారా సెక్టోరియల్ అధికారుల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి కేవీడీఎం ప్రసాద్‌బాబు సోమవారం తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు, డైట్ లెక్చరర్లు ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. సహాయ సెక్టోరియల్ అధికారుల పోస్టుల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. జీసీడీవో పోస్టు కోసం గ్రేడ్–2 మహిళా ప్రధానోపాధ్యాయురాలు, మహిళా మండల విద్యాశాఖాధికారులు, మహిళా డైట్ లెక్చరర్లు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అర్హత గల ఉపాధ్యాయులు దరఖాస్తుతో పాటు అకడమిక్, ప్రొఫిషనల్ క్వాలిఫికేషన్‌కు సంబంధించిన మార్కుల జాబితాలను సమర్పించాలన్నారు. 2017 మే 31వ తేదీ నాటికి దరఖాస్తుదారుడి వయసు 50 సంవత్సరాల్లోపు ఉండాలన్నారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా మచిలీపట్నంలోని సర్వశిక్షా అభియాన్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. విద్యార్హతలు, ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ www. possakrishna. com ను సందర్శించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 08672–254608ను సంప్రదించాలన్నారు.

వైమానికదళంలో ...

నూజివీడు: వైమానికదళంలో సెప్టెంబరు 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు పలు ఉద్యోగాలలో నియామకాలు నిర్వహించనున్న నేపథ్యంలో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా యువజన సంక్షేమాధికారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇంటర్, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఇంగ్లీషులో 50 శాతం మార్కులతో పాటు అన్ని సబ్జెక్టులలో కలిపి సరాసరి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు 1998 జనవరి 18వ తేదీ నుంచి 2001 జూన్ 27 మధ్య కాలంలో జన్మించి ఉండాలన్నారు.

ఈ ఎంపిక కార్యక్రమం విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎంపికకు హాజరవ్వాలనుకునే యువకులకు 30 రోజుల పాటు ఉచితంగా ముందస్తు శిక్షణనివ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కాలంలో సామగ్రి, వసతి, భోజనం ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఆసక్తి కల యువకులు ఫోన్ నెంబరు 0866–2452722 కు ఫోన్ చేసి సంప్రదించాల్సిందిగా కోరారు.

11 మందికి ఆత్మీయ వీడ్కోలు



సిబ్బందికి వీడ్కోలు పలుకుతున్న సీపీ గౌతం సవాంగ్

విజయవాడ: విధి నిర్వహణలో భాగంగా తమ సర్వీసు పూర్తి చేసి ఉద్యోగ విరమణ చేసిన 11 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ గౌతం సవాంగ్ సోమవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. కమీషనరేట్‌లో వివిధ పోలీసు స్టేషన్లలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి విరమణ చేస్తున్న 11మందిని సీపీ పూలమాలలతో సత్కరించారు. విధి నిర్వహణపట్ల వారి సేవలను కొనియాడారు.

సిటీ స్పెషల్ బ్రాంచిలో విధులు నిర్వహిస్తున్న ఇంటిలిజెన్స్ ఏఓ ఎన్. రాములు, ఓఎస్‌డీ ఎస్.కె.బాబు, గవర్నర్‌పేట ఎస్.ఇ. బి. కృష్ణారావు, పోలీసు కంట్రోల్ రూం ఎస్.ఐ, డి. జయచంద్రరావు, సీసీఎస్ఎస్ ఎస్.ఐ. సి. హెచ్.పవన్ కుమార్, మహిళా పోలీసు స్టేషన్ ఏఎస్ఐ కె.జె. మోహన్‌రావు, ఇబ్రహీంపట్నం ఏఎస్ఏఐ ఎం. నాగేశ్వరరావు, సత్యనారాయణపురం ఎ.ఎస్.ఐ. ఎం. ఎస్.నారాయణ, పెనమలూరు పోలీసుస్టేషన్ ఏఎస్ఐ వై.టి.వి. ఆచార్యులు, సిటీ స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్ ఏ. జానేష్, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్‌లో హెడ్ కానిస్టేబుల్ వి. విజయకుమార్‌లను అభినందించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ జె. బ్రహ్మారెడ్డి, స్పెషల్ బ్రాంచి ఏసీపీ ఎన్. రమేష్ బాబు, విజయవాడ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమయ్య పాల్గొన్నారు.

స్వరాజ్ మైదాన్ రైతుబజార్/ కేఆర్ మార్కెట్
కూరగాయల ధరలు

కూరగాయలు – కేజీలలో	రైబ	కామా			
టమాటా (నాటు)	34	80	మునగ పెద్దది/ చిన్నది	6/5	2/3
వంగ (గులాబి)	30	30	ఆకుకూరలు 1కట్ట	2	10
వంగ (గుండ్రం)	28	30	కంద	25	20
బెండ	20	30	బీట్‌రూట్	22	30
పచ్చిమిర్చి సన్నం	28	65	కీరదోస	25	50
బజ్జిమిర్చి	24	–	బీన్స్	56	45
కాకర	22	32	కాప్సికం	46	70
బీర	14	30	అలచంద	24	–
కాలీఫ్లవర్–హైబ్రీడ్	20	–	చింతకాయలు	55	–
కాలీఫ్లవర్ పెద్దది, చిన్నది	18	–	బూడిద గుమ్మడి	16	40
క్యాబేజి	15	20	కూరగుమ్మడి	16	30
క్యారెట్	52	65	ఉసిరి	40	–
దొండ	20	15	విడిగోంగూర	40/50	40
బంగాళదుంపలు	13	25/22	చిలకడ దుంప	22	25
ఉల్లిపాయలు	12	12/14	నిమ్మకాయలు,పెద్దవి/చిన్నవి (12)	12/10	10/15
గోరుచిక్కుళ్లు	25	25	బొప్పాయి	22	–
దోస	16	20	కొత్తిమీర కట్ట పెద్దది/చిన్నది	10/5	8/6
సొర పెద్దది/చిన్నది	14/12	8/10	పుదీనా– 1 కట్ట	7/8	10
పొట్ల..పెద్దది/ చిన్నది	8/10	18/20	ముల్లంగి –1కి	8	5
అరటి..పెద్దది/ చిన్నది	6/7	5/6	పచ్చిమామిడి పెద్దది/చిన్నది	10/8	10/15
చిక్కుళ్లు	32	==	వేరుశనగ కాయలు (పచ్చివి)	58	==
చామదుంప	24	30	కొబ్బరికాయ పెద్దది/చిన్నది	14/16	20/15
			స్వీట్ కార్న్ (1)	10/08	–
			అల్లం–కేజీ	64	50/55

Portal Updates:
www.sakshieducation.com
➔ APPSC: Panchayat Secretary Main Exam Hall Tickets
➔ 1102 Scientific Assistant Posts at Staff Selection Commission
➔ MBA Programme (Evening) 2017 at OU, Hyderabad

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
కృష్ణాజిల్లా | మంగళవారం | ఆగస్టు | 1 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. 'మొదటి రౌండ్ టేబుల్' సమావేశాన్ని ప్రారంభించిన వారెవరు?
1) రెండో చార్లెస్
2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జి
4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి. మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్ దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూనా
3) వార్ధా 4) ఢిల్లీ

19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్. మేల్కోటే

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్
2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆదోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. 'స్వరాజ్' అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి. రాజగోపాలాచారి
4) సి.ఆర్. దాస్

27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్
2) లార్డ్ కారన్‌వాలిస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశాడు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. 'షాబందర్' అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విషయాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి
2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే..?
1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) యానాం – ఫ్రెంచ్
2) గోవా – పోర్చుగీసు
3) పులికాట్ – డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి. రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటెన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం. ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్ లోడి 4) ఇబ్రహీం లోడి

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం
4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు
2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
4) ఫ్రెంచ్‌వారు

44. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయనం కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ

45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యుజినాట్స్
2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
4) జెస్యూట్లు

46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడ
2) బెంగాలీ
3) పంజాబీ
4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు
4) షాజహాన్

48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
1) మైఖేల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వన్సిట్టార్ట్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కింది వాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సేమాక్ డోనాల్డ్
2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

What is the average speed of..



B. Ravipal Reddy
Director,
SIGMA,
Hyderabad.

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. **Formulas**
The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.
D = T × S
$T=\frac{D}{S}$; $S=\frac{D}{T}$
D- Distance; T- Time, S-Speed

2. **Units**
If Distance in km and Time in hours then Speed should be in: km/hr
If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec

3. **Units conversion**
1 km = 1000 m
1 hr = 3600 sec
To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$
To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$

4. If a person travelled two equal distances at 'x' km/hr and 'y' km/hr, then his average speed $=\frac{2xy}{x+y}$

5. If a person travelled three equal distances at 'x' km/hr, 'y' km/hr and 'z' km/hr, then his average speed $=\frac{3xyz}{xy+yz+zx}$

6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $=\frac{\text{Total distance}}{\text{Total time}}$

7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then
A's Speed : B's Speed $=\sqrt{T_2} : \sqrt{T_1}$

8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.

9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.

10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?
1) 60 km/hr 2) 62 km/hr
3) 64 km/hr

BANK
POs, Clerks
Special
Quantitative Aptitude

4) Can't be determined
5) None of these

Sol: Speed $=\frac{816}{12}$ =68 km/ hr ***Ans: 5***

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?
1) 40 km/hr 2) 25 km/hr
3) 15 km/hr 4) 12.5 km/hr
5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $=\frac{75}{25}=3$ hrs
Time taken to cover next 25 km of distance $=\frac{25}{5}=5$ hrs
Time taken to cover last 50 km of its journey $=\frac{50}{25}=2$ hrs
Average Speed $=\frac{\text{Total distance}}{\text{Total time}}$
$=\frac{75+25+50}{3+5+2}$
$=\frac{150}{10}=15$ km/hr ***Ans: 3***

3. The speed of truck is $\frac{1}{3}$rd of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?
1) 85 km/hr 2) 82 km/hr
3) 81 km/hr 4) 87 km/hr
5) None of these

Sol: The speed of the train
$=\frac{1230}{5}=246$ km/hr
The speed of the truck
$=\frac{1}{3}\times 246=82$ km / hr ***Ans: 2***

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?
1) 380 km 2) 440 km
3) 360 km 4) 460 km
5) None of these

Sol: The speed of the tractor
$=\frac{336}{21}=16$ km/hr
The speed of the bus
$=\frac{5}{2}\times 16=40$km/hr
The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km ***Ans: 5***

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?
1) 3 hours 2) 6 hours
3) 12 hours 4) 5 hours
5) None of these

Sol: The time of first half of his journey $=\frac{12}{4}=3$ hours
The time of second half of his journey $=\frac{12}{8}=1\frac{1}{2}$ hours
The time for total journey
$=3+1\frac{1}{2}=4\frac{1}{2}$ hours ***Ans: 5***

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?
1) 5 : 4 2) 4 : 5
3) 13 : 5 4) 5 : 13
5) None of these

Sol: The required ratio
$=\frac{195}{3}:\frac{364}{7}=65:52=5:4$ ***Ans: 1***

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus has halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?
1) 30 minutes 2) 1 hour
3) 1 hr 30 minutes
4) 2 hours
5) None of these

Sol: The time for total journey (without halting)$=\frac{522}{58}$=9 hours
The time for total journey (with halting) = 11 hours
The tourist bus halted time
= 11 − 9 = 2 hours ***Ans: 4***

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?
1) 30 km/hr 2) 20 km/hr
3) 35 km/hr 4) 36 km/hr
5) None of these

Sol: The average speed of the car
$=\frac{3250}{65}$ =50 km/hr
The average speed of the bus
$=\frac{3}{5}\times 50$ =30 km/hr ***Ans: 1***

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?
1) 12 2) 14
3) 11 4) 13
5) None of these

Sol: The circumference of the circular path
$=2\pi r=2\times\frac{22}{7}\times 14=88$ meters
Distance covered by
B = T× S = 4 × 9 = 36 meters
Remaining path to covered by A
= 88 − 36 = 52 meter
So, A covers the distance 52 meter in 4 minutes
A's speed $=\frac{52}{4}=13$m/min. ***Ans: 4***

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?
1) 40 km/hr 2) 24 km/hr
3) 15 km/hr 4) 18 km/hr
5) None of these

Sol: Time for first 45 km $=\frac{45}{15}$=3hrs
Time for next 50 km$=\frac{50}{25}=2$ hrs
Time for last 25 km $=\frac{25}{10}$=2.5hrs
The average speed:
$=\frac{\text{Total distance}}{\text{Total Time}}$
$\frac{45+50+25}{3+2+2.5}=\frac{120}{7.5}=16$ km/hr ***Ans: 5***

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?
1) 24 min. 2) 27 min.
3) 23 min. 4) 29 min.
5) None of these

Sol: Speed = 69 km/hr
Time = 35 minutes $=\frac{35}{60}$ hours
Distance $=\frac{35}{60}\times 69$ km/hr
Second case Speed
= 69 + 36 = 105 km/hr
Second case time
$=\frac{35}{60}\times 69\times\frac{1}{105}=\frac{23}{60}=23$ minutes ***Ans: 3***

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?
1) 6 km 2) 12 km
3) 18 km 4) 24 km
5) None of these

Sol: His average speed
$=\frac{2\times 15\times 60}{15+60}$
$=\frac{1800}{75}=24$ km/hr
Time = 30 minutes = ½ hr
Total distance (house to office and office to house)
= ½ × 24 = 12 km
The distance between house and office $=\frac{12}{2}=$ 6 km. ***Ans: 1***

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?
1) 3 km 2) 5 km
3) 4 km 4) 3 ½ km
5) None of these

Sol: 1st day:
Let Distance = x km
Speed = 3 km/hr
Time = $\frac{x}{3}$ hrs
2nd day:
Distance = x km
Speed = 4 km/hr
Time $=\frac{x}{4}$ hrs
The time difference in 2 days
= 9 + 6 = 15 minutes
$=\frac{15}{60}$ hrs = ¼ hrs
According to the question
$\frac{x}{3}-\frac{x}{4}=\frac{1}{4}$
$4x - 3x = 3$
$x = 3$ km ***Ans: 1***

గురువును దైవంగా భావిస్తే ఉన్నత శిఖరాలు

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ కె.విశ్వనాథ్



విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు, ప్రముఖులు

పాత గుంటూరు : గురుబ్రహ్మ, గురువిష్ణు అనే సూత్రాన్ని విద్యార్థులు ఆచరించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని కళాతపస్వి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్.కె.విశ్వనాథ్ అన్నారు. సోమవారం హిందూ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గౌరీశంకర్ అధ్యక్షతన దర్శకుడు విశ్వనాథ్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ మన సంస్కృతి, వేదాలు ఏ ఒక్క మతానికి, కులానికి సంబంధించినవి కావని, అవి మన భారతజాతి మూలాలని తెలిపారు. ప్రతి విద్యార్థి గురువుల పట్ల గౌరవం, ప్రేమ, భక్తి కలిగి ఉండాలని చెబుతూ కళాశాలలో తాను చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు. సన్మానాలకు ధనం ఖర్చు చేయకుండా వృద్ధాశ్రమాలకు మిఠాయిలు పంపిణీ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన ప్రాచీన కళలు, సంస్కృతి, ధర్మాన్ని కాపాడాలన్న తపన ఆయన ప్రతి సినిమాలోనూ కనిపించిందని తెలిపారు. హిందూ స్కూల్స్ కౌన్సిల్ చైర్మన్ గబ్బిట శివరామకృష్ణ మాట్లాడుతూ విశ్వనాథ్ సినిమాలు తెలుగు సినీ ప్రస్తానంలో మైలు రాళ్లుగా నిలిచాయన్నారు. అనంతరం కళాశాల పాలకమండలి సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు విశ్వనాథ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిల్ కార్యదర్శి జి.వై.ఎన్.బాబు, కళాశాల పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షుడు మాజేటి సోమశేఖర్, బుడంపాటి శ్రీనివాస్, మన్నవ రాధాకృష్ణమూర్తి, రంగరాజు, రామారావు, శ్రీనివాసమూర్తి, జాన్‌మోహన్ పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌తో పెనుమార్పులు



ప్రసంగిస్తున్న ఏపీ ప్రభుత్వ ఐఎఫ్‌సీ కమిషనర్ డాక్టర్ సుందర్ బాలకృష్ణ

ఏఎన్‌యూ : డిజిటలైజేషన్‌తో సమాజంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని ఏపీ ప్రభుత్వ ఐఎఫ్‌సీ కమిషనర్ డాక్టర్ బి.సుందర్ బాలకృష్ణ అన్నారు. యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ' గ్రీన్ బిజినెస్ డెవలప్‌మెంట్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సుందర్ బాలకృష్ణ మాట్లాడుతూ డిజిటలైజేషన్ వల్ల అధిక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ, విద్య, వ్యాపారరంగంలో డిజిటలైజేషన్ వల్ల కార్యకలాపాలు సులభతరం కావటంతోపాటు ఉత్తమ ఫలితాలు పొందేందుకు అవకాశం కలిగిందన్నారు. విద్యారంగంలో ఈ లెర్నింగ్, వ్యాపార రంగంలో ఈ కామర్స్‌కు ఆదరణ ఉందన్నారు. ఫిన్ లాండ్ బయో అకాడమీ సీఈవో లీసా మాట్లాడుతూ జీవావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఫిన్‌లాండ్‌లో ప్రభుత్వం, పౌరులు చేపడుతున్న చర్యలను వివరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నూర్‌బాషా అబ్దుల్ ప్రసంగించారు. పీజీ బీఓఎస్ చైర్మన్ ఆచార్య వి.చంద్రశేఖరరావు, కామర్స్ విభాగ అధ్యాపకులు ఆచార్య జి.వి.చలం, డాక్టర్ ఆర్.శివరాంప్రసాద్, రష్యా బయో అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మాక్సిమ్ ట్రిస్కిన్ పాల్గొన్నారు.

ఆర్థిక శాస్త్ర విభాగాన్ని సందర్శించిన ఫిన్‌లాండ్ బృందం :

ఫిన్ లాండ్ బయో అకాడమీ సీఈవో డాక్టర్ లీసా బృందం సోమవారం యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని ఆర్థిక విభాగాన్ని సందర్శించింది. విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న విద్య, పరిశోధనాంశాలను ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.మధుబాబు బృందానికి వివరించారు. ఫిన్ లాండ్‌లో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ అంశాలను బృందం వివరించింది. త్వరలో ఏఎన్‌యూ ఆర్థిక శాస్త్ర విభాగంతో ఫిన్‌లాండ్ బయో అకాడమీ ఎంఓయూ (అవగాహనా ఒప్పందం) కుదుర్చుకునేందుకు ఆమె ఆసక్తి కనబరిచారు.

ఆర్టీసీలో చిల్లరకు చెక్

- ఏపీఎస్ ఆర్టీసీలో కనీస చార్జీ రూ.5
- నేటి నుంచి అమల్లోకి..
- వివరాలు వెల్లడించిన విజయవాడ జోన్ ఈడీ ఎన్.వెంకటేశ్వరరావు



ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసులు

బస్‌స్టేషన్ (విజయవాడ) :

ఆర్టీసీలో చిల్లర సమస్యకు అధికారులు చెక్ పెట్టారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం చార్జీల్లో మార్పులు చేశారు. కనీస బస్సు చార్జీని రూ.5 నిర్ణయించారు. మంగళవారం నుంచే ఈ విధానం అమలు చేయనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఆర్టీసీ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు తన కార్యాలయంలో సోమవారం విలేకరులకు వెల్లడించారు. ఆర్టీసీ ఎండీ మాలకొండయ్య ఇటీవల ముంబాయి, పూనే వంటి నగరాల్లోని బస్సు సర్వీసుల్లో టికెట్లను పరిశీలించారని తెలిపారు. ధరల్లో చిల్లర సమస్య తలెత్తకుండా స్టేజీలు, కిలోమీటర్లను పరిశీలన చేస్తూ ధరల నియంత్రణ చేశారని చెప్పారు. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని పదిరోజుల కిందట ప్రభుత్వం ముందుంచామన్నారు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరుల్లో ఈ విధానం అమలవుతుందని చెప్పారు. బస్సుల్లో ఇటీవల చిల్లర సమస్య ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అన్ని సిటీ ఆర్డనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఈ విధానం ప్రవేశపెట్టినట్లు వివరించారు. అయితే రూ.8 టికెట్‌ను మాత్రం మార్పు చేయలేదన్నారు. విలేకరుల సమావేశంలో రీజనల్ మేనేజర్ పి.వి.రామారావు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (సిటీ) కె. శ్రీరాములు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్(రూరల్) ఎ.జాన్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు చార్జీలు :

చిన్నారులకు సిటీ ఆర్డనరీ సర్వీసుల్లో తొలి ఐదు స్టేజీల్లో (10 కిలో మీటర్ల వరకు)రూ.5. తర్వాత నుంచి పది స్టేజీల్లో (12 నుంచి 18 కి.మి.వరకు) రూ.8 వసూల్ చేస్తారు. అలాగే మెట్రోలో తొలి రెండు స్టేజీల్లో రూ.5. తర్వాత నుంచి 11 స్టేజీలకు 22 కిలో మీటర్లకు రూ.10గా నిర్ణయించారు.

రాజధానిలో బస్సులు ఇలా..

విజయవాడ నగరంలో సుమారు 117 రూట్లు ఉన్నాయి. 431 సిటీ బస్సులు నడుస్తున్నాయి. 5, 437 ట్రిప్పులు, 1, 32, 755 కిలో మీటర్లు ప్రయాణం చేస్తున్నాయి. రోజుకు 2, 16, 133 మంది ప్రయాణిస్తున్నారు. గుంటూరు సిటీలో 11 రూట్లు ఉన్నాయి. సిటీ బస్సులు 39. ట్రిప్పులు 490. రోజుకు 10,875 కిలోమీటర్లు ప్రయాణిస్తాయి. వీటిలో రోజుకు 9, 121 మంది ప్రయాణిస్తున్నారు.

వృద్ధులకు మినహాయింపులేదు :

సాధారణంగా వృద్ధులకు ఆర్టీసీ ప్రయాణంలో 25 శాతం రాయితీ వస్తోంది. ఈ మేరకు వారు ఆధార్ కార్డు చూపి ఆ రాయితీ పొందే అవకాశం ఉంది. ఈ విధానంలో చిల్లర సమస్యతో అటు ఇటుగా 25 శాతం రాయితీ లభిస్తోంది. రూ.10 టికెట్ అయితే రూ. 8 మాత్రమే తీసుకుంటారు. అయితే ఆర్టీసీ నూతనంగా ప్రవేశపెట్టిన కనీస చార్జీ రూ.5లో ఈ రాయితీని మినహాయించారు. దీంతో ఎవరైనా కనీస చార్జీ రూ. 5 తీసుకోవాల్సిందే.

స్టేజీలు కిలో మీటర్ల వారీగా ధరలు సిటీ సర్వీసుల్లో

స్టేజీ	కిలోమీటర్లు	ప్రస్తుతం ఉన్న ధర రూ.	నిర్ణయించిన ధర రూ.
1	2	7.00	5.00
2	4	8.00	08.00
3	6	9.00	10.00
4	8	10.00	10.00
5	10	11.00	10.00
6	12	12.00	15.00
7	14	14.00	15.00
8	16	15.00	15.00
9	18	16.00	15.00
10	20	17.00	20.00

ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ పోటీలు ప్రారంభం

గుంటూరు స్పోర్ట్స్ : చెస్ మేధోశక్తిని పెంచుతుందని రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.శ్రీహరి అన్నారు. జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చంద్రమౌళి నగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ చాంపియన్ షిప్ ప్రారంభమైంది. అధ్యక్షత వహించిన బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఏవో వెంకటాచారి అంతర్జాతీయ చెస్ మాస్టర్ కృష్ణ తేజతో కలిసి తొలి ఎత్తు వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ఈ పోటీలు బుధవారం వరకు జరుగుతాయని తెలిపారు. చెస్‌లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు. రాష్ట్ర స్థాయి చెస్ పోటీల విజేతలు ఈ నెల 13 నుంచి 23 వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ చెస్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. ఏపీ చెస్ అసోసియేషన్ ట్రెజరర్, జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్.రవీంద్రరాజు మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థల సౌజన్యంతో క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. టోర్నమెంట్‌కు న్యాయనిర్ణేతగా జి.వి.కుమార్ వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో భాష్యం గుంటూరు అర్బన్ జెడ్‌ఈవో శివ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చెస్ పోటీలు ప్రారంభిస్తున్న అంతర్జాతీయ చెస్ మాస్టర్ కృష్ణ తేజ, శ్రీహరి, వెంకటచారి, శివ



చెస్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

తొలి రోజు ఫలితాలు

ఎన్.కృష్ణ తేజ, ఇంటర్నేషనల్ మాస్టర్ (వెస్ట్ గోదావరి), ప్రణవానంద (విశాఖ), జె.మల్లేశ్వరరావు (విజయవాడ), వెంకటకృష్ణ కార్తిక్.కె (విజయవాడ), వై.గ్రహేష్ (ఈస్ట్ గోదావరి), డి.లక్ష్మణరావు (వెస్ట్ గోదావరి), టి.గౌతమ్ (గుంటూరు), కె.ఎస్.గోపాల్ (ఆంధ్రా బ్యాంక్, గుంటూరు), డి.అష్రఫ్ సుభాని (వైఎస్సార్ కడప) క్రీడాకారులు స్విస్‌లీగ్ పద్ధతిలో ఎనిమిది రౌండ్లకు గాను మొదటి రౌండులో ముందంజలో ఉన్నారు.

యూనివర్సిటీ అభివృద్ధిలో ఉద్యోగులు కీలకం

ఏఎన్‌యూ వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ : యూనివర్సిటీ అభివృద్ధిలో ఉద్యోగుల సేవలు కీలకమని వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ అన్నారు. యూనివర్సిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం డిప్యూటీ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన డి.సత్యనారాయణ, దూరవిద్య పరీక్షల కాన్ఫిడెన్షియల్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఒ.నాగేశ్వరరావుకు సోమవారం వికాస(యూనివర్సిటీ అధ్యాపకేతర సిబ్బంది సంఘం) ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ ఉద్యోగులు యూనివర్సిటీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలన్నారు. అప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆయన వివరించారు. మాజీ వీసీ ఆచార్య కె.వియ్యన్నారావు, వికాస అధ్యక్ష, కార్యదర్శులు బి.పుల్లారావు, ఎన్.నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. పలువురు ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



G _ _ B _ _ _ _


_ O _ _ E

_ E _

R _ _ _ _ _ E _

_ _ _ K

దారి చూపండి..!



ఔనా!



మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి



ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు



చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాప్తిచెందింది.



ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

నాన్నా చెప్పవా?

రాబిస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?



లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస్ వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్‌సిఫిలిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్‌ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్‌లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్‌వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.

జవాబులు: Ans: gobbler, goose, hen, rooster, duck


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.






పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.







బొమ్మను గీయండి - రంగులు వేయండి

కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.





చుక్కలు కలపండి - రంగులు వేయండి





కృష్ణాజిల్లా | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

భూముల లెక్కలు తేల్చని సీఆర్డీఏ

- తుళ్లూరులో అలంకారప్రాయంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- ఇప్పటివరకూ భూముల మార్కెట్ విలువ ప్రకటించని వైనం
- సాగని ప్లాట్ల రిజిస్ట్రేషన్లు, రైతుల ఆందోళన



తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

తుళ్లూరు: రాజధాని అభివృద్ధికి భూములు ఇచ్చిన రైతులు వారి భూములను సీఆర్డీఏ పరిధిలో రిజిస్ట్రర్ చేయడానికి, అలాగే రైతులకు ఇచ్చిన ప్లాట్లు రిజిస్ట్రర్ చేయడానికి గాను ప్రభుత్వం ఆర్భాటంగా తుళ్లూరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. మరికొన్ని గ్రామాల్లోనూ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 3న ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి చేతుల మీదుగా తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ ప్రారంభమైంది. కార్యాలయం ప్రారంభించి ఆరునెలలు గడుస్తున్నా నిష్క్రియాపర్వంలోనే ఉన్నట్లు రైతులు పెదవి విరుస్తున్నారు. తీసుకున్న ప్లాట్లకు ఎప్పుడు కొలతలు వేస్తారో తెలియదని, ఎప్పుడు రిజిస్ట్రేషన్ పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో నామమాత్రంగా కొలతలు వేశారని, తర్వాత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదంటున్నారు.

మాటలొకటి.. చేతలొకటి..

రిజిస్ట్రేషన్లలో అవకతవకలు జరగకుండా కొత్త సాఫ్ట్‌వేర్ రూపొందించనట్లు సీఆర్డీఏ అధికారులు గతంలో ఊదరగొట్టారు. రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా రిజిస్ట్రేషన్లు ఉంటాయని ప్రగల్భాలు పలికారు. ఇదే విషయాన్ని కార్యాలయం ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి గంటాపథంగా చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అవేమీ అమలు కావడం లేదు. వెబ్ ల్యాండ్, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ పేమెంట్, ఎనీవేర్ రిజిస్ట్రేషన్ వంటి సౌకర్యాలన్నీ అందుబాటులోకి రాలేదు.

భూముల మార్కెట్ విలువ ప్రకటన ఎప్పుడు..?

రాజధాని రైతులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన చేయలేదని వాపోతున్నారు. భూముల మార్కెట్ విలువను ఇంతవరకూ ఎందుకు నిర్ధారించలేదని ప్రశ్నిస్తున్నారు. రాజధాని ప్రకటనకు ముందు జరిగిన రిజిస్ట్రేషన్ల ప్రకారం 70 నుంచి 80 శాతం తక్కువ విలువ కడతారని స్థానికంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సీఆర్డీఏ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో రూ. కోటిన్నర ఉన్న భూరిజిస్ట్రేషన్ విలువను స్టాప్ డ్యూటీ మినహాయింపు ఉన్నందున కేవలం రూ.10 లక్షలలోపు చూపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజధాని అయిన నేపథ్యంలో భూముల విలువ పెంచి రిజిస్ట్రర్ చేస్తే తమకు మేలు జరుగుతుందని చెబుతున్నారు.

బీఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటీకరణ కానివ్వం



ఉయ్యూరు: బీఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటీకరణ కానివ్వకుండా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కే మధు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య ప్రార్థన మందిరంలో సోమవారం నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం యూనియన్ నాయకుడు కేవైకే రెడ్డి పదవీ విరమణ సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సంఘటితంగా పోరాడి బీఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.రఘు, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్కిల్ సెక్రటరీ అశోక్‌బాబు, సహాయ కార్యదర్శి రమేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు వల్లయ్య, రవికుమార్, నర్సింహ మూర్తి, వైవీ రావు, మస్తాన్, ఆలీ పాల్గొని ప్రసంగించారు. కేవైకే రెడ్డిని వైఎస్సార్ సీపీ ఉయ్యూరు పట్టణ అధ్యక్షుడు జంపాన కొండలరావు, శ్రీనివాస విద్యాసంస్థల అధినేత డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు, రోటరీ ఉపాధ్యక్షుడు చొప్పరపు కొండలు ఘనంగా సన్మానించారు.

చుండూరులో విషాద ఛాయలు

- అశ్రునయనాల మధ్య వీరజవాను నాగరాజు అంత్యక్రియలు
- సైనిక లాంఛనాలు లేకుండానే పూర్తి
- జవాన్ మృతిపై కుటుంబ సభ్యుల అనుమానాలు



చుండూరు (అమృతలూరు): దేశ సరిహద్దు రక్షణలో నేలకొరిగిన తెలుగు బిడ్డ, వీరసైనికుడు మోదుకూరి నాగరాజు (29) అంత్యక్రియలు వేమూరు నియోజకవర్గంలోని స్వగ్రామం చుండూరు మండల కేంద్రంలో సోమవారం జరిగాయి. నాగరాజు రాజస్థాన్ దగ్గర్లోని అల్వార్ వద్ద సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ శనివారం ఉదయం 9.20 గంటలకు కన్నుమూసిన విషయం తెలిసిందే. భౌతికకాయాన్ని ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో సైనికోద్యోగులు, మృతుని సోదరుడు జవాను అయిన కృష్ణా వెంట బెట్టుకొని స్వగ్రామం తీసుకువచ్చారు. జవాన్ మృతితో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. నిండు గర్భిణి అయిన భార్య సీతామహాలక్ష్మిని ఆమె పుట్టినిల్లు అమరావతి మండలం మండేపూడి గ్రామం నుంచి చుండూరుకు సోమవారం ఉదయం తీసుకువచ్చారు. భర్త హఠాన్మరణాన్ని చూసి ఒక్కసారిగా గుండెలవిసేలా రోదించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చుండూరు పీహెచ్‌సీ వైద్యుడు ఎం.ఏసుబాబు అక్కడే ఉండి ఆమెకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం తెనాలి అంబులెన్స్‌లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుమారుడు శివకుమార్ తండ్రి చితికి నిప్పంటించాడు. భార్య సీతామహాలక్ష్మికి నెలలు నిండిన నేపథ్యంలో ఆమెకు ఆపరేషన్ చేసి ప్రసవం చేయనున్నారు.

కుటుంబ సభ్యుల అనుమానాలు..

మృతిపై వాస్తవ పరిస్థితుల మీద కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సైనికోద్యోగులు అందించిన పోస్టుమార్టం రిపోర్టులో అన్‌నౌన్ కాజ్ అని ఉండడం, ఎక్కడ ఏమి జరిగిందనేది డీఎస్పీ రమణమూర్తి సైనికోద్యోగులను అడిగినా చెప్పకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

అమర జవాన్‌కు అశ్రునివాళి

- జవాన్ వీరబాబు భౌతికకాయాన్ని చూసి కన్నీటి పర్యంతమైన గ్రామస్తులు
- ఉయ్యూరులో శ్రద్ధాంజలి ఘటించిన సైనికులు

ఉయ్యూరు: ప్రమాదవశాత్తు లోయలో పడి మృతి చెందిన జవాన్‌కు సోమవారం గఉయ్యూరు గ్రామస్తులు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. కాపుల రామాలయం ప్రాంతంలో నివాసం ఉంటున్న వడ్డిపల్లి సూర్యనారాయణ, గౌరమ్మ రెండో కుమారుడు వీరబాబు (27) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) జవానుగా శ్రీనగర్‌లోని దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్నాడు. ఈ నెల 16న శ్రీనగర్ ప్రాంతంలో తోటి జవాన్లు 16 మందితో కలిసి కొండచరియలు ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు సైనికులంతా లోయలో పడ్డారు. ఘటనలో వీరబాబు తలకు బలమైన గాయమై అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. ఆర్మీ అధికారులందరూ క్షతగాత్రులందరినీ ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవలు అందిస్తుండగా ఈ నెల 29న కశ్మీర్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. జవాన్ భౌతికకాయాన్ని విమానంలో హైదరాబాద్‌కు తరలించగా అక్కడి నుంచి ఎన్డీఆర్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సిబ్బంది ప్రత్యేక వాహనంలో భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు.

సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు..

జవాన్ భౌతికకాయాన్ని చూసి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ జె.ఎస్.కుమార్, సీఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.కృష్ణ, ఉయ్యూరు సీఐ జీవీవీ సత్యనారాయణ, ఎస్ఐ రాంబాబు వీరబాబు భౌతికకాయంపై త్రివర్ణ పతాకం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఇంటి వద్ద నుంచి ఊరేగింపు నిర్వహించి హిందూ శ్మశాన వాటికలో గౌరవ వందనం చేసి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఉయ్యూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ కూనపరెడ్డి వాసు, కౌన్సిలర్ ఖుద్దూస్, కూనరెడ్డి ఓంకార్, తుంగల ఉమలు వీరబాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



వీరబాబు భౌతికకాయానికి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

వాహనం నిలిపితే జేబులకు చిల్లు..!

విజయవాడ రైల్వేస్టేషన్‌లో పెంచిన పార్కింగ్ రుసుము

రైల్వేస్టేషన్: రైల్వేస్టేషన్ పరిధిలోని పార్కింగ్ స్టాండు ఫీజులు భారీగా పెంచేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కీలక జంక్షన్ అయిన విజయవాడ మీదుగా నిత్యం 350కు పైగా ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ నుంచి రోజుకు అన్‌సీజన్‌లో లక్షన్నర, సీజన్‌లో లక్షన్నరకు పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. విజయవాడ నుంచి రాజమండ్రి, విశాఖ, చెన్నైలకు వ్యాపార నిమిత్తం వెళ్లి సాయంత్రానికి విజయవాడకు చేరుకొనే వ్యాపారుల సంఖ్య వందల్లో ఉంది. వీళ్లంతా తమ వాహనాలను రైల్వేస్టేషన్‌లోని పార్కింగ్‌స్టాండ్ నిలుపుతుంటారు. గత మూడు రోజుల వరకు 6 గంటలకు రూ. 10 మాత్రమే పార్కింగ్ ఫీజు ఉండేది జీఎస్టీ ప్రభావం పడిందనే సాకుతో 3 గంటలకు రూ.12 వసూలు చేస్తున్నారు. గతంలో రోజుకు 24 పార్కింగ్ ఫీజు ఉండగా ప్రస్తుతం రోజుకు రూ.96 వసూలు చేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ద్విచక్రవాహనానికి కూడా గంటకు రూ.12 వసూలు చేస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. గతంలో ఈ ధర గంటకు రూ.10 గా ఉండేది. అదే విధంగా రోజుకు రూ.268 ప్రస్తుతం ఉంది. గత నెల 13నే పాత కాంట్రాక్టులు ముగిశాయని, ప్రస్తుతం కొత్త ధరలు ప్రకారం వసూలు చేస్తున్నామని సిబ్బంది తెలిపారు.

రంజీ ప్లేయర్ విజయ్‌కుమార్‌కు సన్మానం

విజయవాడ స్పోర్ట్స్: రంజీల్లో 200 వికెట్లు పూర్తి చేసుకున్న ఆంధ్ర ఫాస్ట్ బౌలర్ పి.విజయ్‌కుమార్‌ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) సన్మానించింది. డీవీ మనర్ హోటల్‌లో ఆదివారం జరిగిన ఏసీఏ వార్షిక సర్వసభ్య సమావేశంలో సత్కరించింది. సన్మానంతో పాట రూ.50 వేల నగదు ప్రోత్సాహకం అందజేసింది. నగదు చెక్కును ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్ అందజేశారు. ఇంతకు ముందు కేఎస్ షాబుద్దీన్ 200 వికెట్లు తీసుకోగా, వైఎస్సార్ జిల్లా కడపకు చెందిన విజయ్‌కుమార్ రెండోవాడు. కార్యక్రమంలో విజయ్‌కుమార్ తండ్రి పి.డేవిడ్, ఏసీఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

3 నుంచి డాక్టర్ గంగరాజు అండర్–23 క్రికెట్ టోర్నీ

ఈనెల 3 నుంచి 13వ తేదీ వరకు మూలపాడు క్రికెట్ గ్రౌండ్స్‌లో క్వార్డాంగ్యులర్ అండర్–23 క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ టోర్నీలో ముంబాయి, మధ్యప్రదేశ్, ఏసీఏ బ్లూ, ఏసీఏ గ్రీన్ జట్ల మధ్య రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతాయన్నారు.

పోలీసుల అదుపులో సినీ డైరెక్టర్?

గుంటూరు ఈస్ట్: సినీ డైరెక్టర్‌నని ప్రచారం చేసుకుంటూ కొందరు మహిళలతో కలిసి నగరంలోని ఓ లాడ్జిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బృందాన్ని సోమవారం కొత్తపేట పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. కొత్తపేట ఎస్‌హెచ్‌ఓ శ్రీకాంత్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన డి.మూర్తి అనే వ్యక్తి తాను శివంగి, బ్లేడ్‌బ్యాచ్ చిత్రాలకు డైరెక్టర్‌నని చెప్పి కొత్త సినిమాకు నటీనటులు కావాలంటూ కొన్ని వారాల క్రితం పేపర్‌లో ప్రకటన ఇచ్చాడు. జులై 23న గుంటూరులోని కొత్తపేటలోని ఓ లాడ్జిలో నటీనటులకు ఇంటర్వ్యూలు నిర్వహించాడు. పెద్ద సంఖ్యలో యువతీ యువకులు హాజరయ్యారు. డి.మూర్తి తిరిగి జులై 30వ తేదీ ఇంటర్వ్యూలు కొనసాగించాడు. పెద్ద సంఖ్యలో యువత లాడ్జికి వచ్చారని కొత్తపేట పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు లాడ్జికి వెళ్లి మూర్తిని విచారించారు. పొంతలేని సమాధానం చెబుతుండటంతో అనుమానం వచ్చిన పోలీసులు స్టేషన్‌కు తరలించి విచారించారు. విచారణలో భాగంగా ఎస్‌హెచ్‌ఓ ఓ బృందాన్ని విజయవాడకు పంపారు. విచారణ పూర్తయితే మూర్తి చేస్తున్న కార్యక్రమాలు నిజమో కాదో తేలనుందని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

నాగమణికి కోడె సీతాదేవి పురస్కారం



గుడ్లవల్లేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కోడె సీతాదేవి రాష్ట్ర స్థాయి పురస్కారం గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న జి.నాగమణి అనే విద్యార్థినిని వరించింది. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు ఈ మేరకు వివరాలు వెలడించారు. రాష్ట్ర స్థాయిలో పాలిటెక్నిక్ డిప్లొమాలో ఆమె విశేష ప్రతిభ కనబరిచిందని అన్నారు. మూడు సంవత్సరాల డిప్లొమాలో అత్యధిక మార్కులు సాధించినందున 'కోడె సీతాదేవి స్టేట్ అవార్డు ఫర్ ఉమెన్' పేరిట పురస్కారం ఇస్తున్నట్లు చెప్పారు.

కాయతొలుచుతో జాగ్రత్త

గులాబీ రంగు కాయతొలుచు పురుగు పత్తి పంటను నాశనం చేస్తుందని, ఈ పురుగు ఉనికిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మచిలీపట్నం ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కర్రి వసంతభాను సూచిస్తున్నారు. బీటీ పత్తి విడుదలకు ముందు ఈ పురుగు ఉధృతి అధికంగా ఉండేదన్నారు. గత ఏడాది పంట కాలంలో ఈ పురుగు ఉధృతి అన్ని రకాల బీటీ పత్తి వంగడాల్లో రాష్ట్రమంతా కనిపించిందని చెప్పారు. ప్రాథమిక దశలోనే ఈ పురుగుల ఉనికిని గుర్తించి సకాలంలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంటను కాపాడుకోవచ్చని ఆమె సూచించారు. - మచిలీపట్నం సబర్బన్



శాస్త్రవేత్త డాక్టర్ వసంతభాను,
ఫోన్ నంబరు : 9492493005



పత్తి చేనులో కాయపై ఆశించిన లద్దె పురుగు

పురుగు ఉధృతి ఇలా..

కాయతొలుచు పురుగు రెక్కలు ముదురు గోధుమ రంగులో ఉండి, ముందు రెక్కల పై భాగంలో నల్లని మచ్చలు ఉంటాయి. ఇవి సుమారు 400 గుడ్లను విడిగా, గుంపులుగుంపులుగా మొక్కల ఆకులు, కొమ్మలు, మొగ్గలు, కాయ తొడిమలపై పెడతాయి. ఈ గుడ్ల నుంచి 3–7 రోజుల్లో లద్దె పురుగులు వెలువడి నాలుగు అంతర దశలను 9–14 రోజుల్లో పూర్తి చేసుకుంటాయి. మొదట తెల్లగా ఉండి పెరిగే కొద్ది లేత గులాబీ రంగుకు, పూర్తిగా ఎదిగిన లద్దె పురుగు ముదురు గులాబీ రంగుకు మారతాయి. లద్దె పురుగులు కాయల పైభాగంలో రంధ్రంచేసి బయటకు వచ్చి నేల పై పొరల్లో, రాలిన ఆకులు, కాయలపై కోశస్థ దశకు చేరుకుంటాయి. వీటి నుంచి 8–10 రోజుల్లో రెక్కల పురుగులు బయటకు వస్తాయి. ఆడ రెక్కల పురుగులు 50 రోజులకు పైబడి, మగ రెక్కల పురుగులు 20 రోజుల వరకు జీవిస్తాయి.

పురుగు ఉధృతికి ప్రధాన కారణాలు

- ఇవి బీటీ టాక్సిన్‌ని తట్టుకునే శక్తి పెంచుకుంటాయి.
- ఎక్కువ కాలపరిమితి కలిగిన రకాలను సాగు చేయడం
- నాన్ బీటీ పత్తి రకాలను బీటీ పత్తి పొలం చుట్టూ విత్తుకోకపోవడం
- సాగుచేసే పత్తి రకాలు వివిధ సమయాల్లో పూతకు రావడం
- ముడి పత్తిని జన్నింగ్ మిల్లుల్లో నిల్వ చేయడం
- పంట తరువాత పత్తి మోడులను తీసివేయకుండా చాలాకాలం అలాగే ఉంచడం
- ఈ పురుగులు ఆశించే మొగ్గలు, పూలు, కాయలు, అభివృద్ధి చెందుతున్న గింజల్లో బీటీ విషం ఉత్పత్తి కాకపోవడం
- ఎఫ్–1 తరం హైబ్రీడ్ పత్తి కాయల్లోని కొన్ని గింజలు జన్యుపరమైన సేగ్రిగేషన్ వల్ల బీటీ కానివిగా ఉండటం
- సాధారణ పంటకాలం కంటే ముందుగా విత్తడం, పంట కాలాన్ని పొడిగించడం వల్ల సంవత్సరం పొడవునా ఈ పురుగులు అభివృద్ధి చెందుతూనే ఉంటాయి.

తప్పనిసరి

వేసవిలో తప్పనిసరిగా దుక్కులు వేసుకోవాలి. 2–3 సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలి. సకాలంలో తక్కువ కాలపరిమితి కలిగిన రకాలను ఒకే సమయంలో విత్తుకోవాలి. నాన్ బీటీ పత్తి రకాలను బీటీ పత్తి పొలం చుట్టూ ఐదు వరుసల్లో విత్తుకోవాలి. ఈ పురుగు ఉధృతికి దోహదపడే తుత్తురుబెండ, బెండ, ఉమ్మెత మొక్కలు పత్తిపొలం దగ్గరలో లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. పురుగు ఆశించి రాలిన గుడ్డి పూలను, పూత, పిందెలను సేకరించి నాశనం చేయాలి.

నివారణ చర్యలు

విత్తిన 45 రోజుల నుంచి ఈ పురుగు ఉనికిని గమనించడానికి ఎకరాకు 4–8 లింగాకర్షక బుట్టలను అమర్చి రోజూ గమనించాలి. మూడు రోజుల్లో 8 మగ రెక్కల పురుగులు పడటం, 10 శాతం గుడ్డిపూలు, నష్టపడిన కాయలు రాలితే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పూత, పిందె దశలో లీటరు నీటికి క్వినాల్‌ఫాస్ 2 మిల్లీలీటర్లు/ క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్ల /ప్రోఫెనోఫాస్ 2 మిల్లీలీటర్లు/ థయోడికార్బ్ 1.5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పంట ఆఖరి దశలో లీటరు నీటికి సైపర్‌మెత్రిన్ ఒక మిల్లీలీటరు/ లామ్డాసైహాలోత్రిన్ ఒక మిల్లీలీటర్ చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

నష్టపరిచే విధానం

లద్దె పురుగులు మొగ్గలు, లేత కాయలకు కంటికి కనిపించని రంధ్రాలు చేసి లోపలికి ప్రవేశిస్తాయి. కాయలు పెరిగేకొద్దీ ఈ రంధ్రాలు మూసుకుపోతాయి. దీంతో పురుగు ఆశించిన కాయలను బయట నుంచి గుర్తించడం కష్టమవుతుంది. లేత మొగ్గలకు ఆశించినపుడు వాటి ఆకర్షిక పత్రాలు విచ్చుకోకుండా ముడుచుకుని గుడ్డి పూలుగా మారిపోతాయి. ఇవి తొలదశలోనే రాలిపోతాయి. లద్దె పురుగు లేత కాయలకు ఆశించినపుడు అవి మొక్కపైనే ఎండిపోతాయి. సగం ఎదిగిన కాయలకు ఆశిస్తే అవి తొందరగా పగిలిపోతాయి. ముదురు కాయలకు ఆశిస్తే నష్టం ఎంతమేర జరిగిందో కాయ పగిలిన తరువాత మాత్రమే తెలుస్తుంది. ఈ పురుగులు గింజల లోపలి భాగాలను తింటాయి. ఒక గింజ నుంచి మరో గింజకు చేరుపుడు మధ్యలో ఉన్న దూదిని కొరికి నష్ట పరుస్తాయి. కాయల్లోని ఒక గది నుంచి మరొక గదికి ప్రవేశించేపుడు వాటి గోడల మధ్యలో పొరలకు రంధ్రాలను చేస్తాయి.

పంటల బీమా సొమ్ము చెల్లించాలి

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : రైతులకు చెల్లించాల్సిన పంటల బీమా సొమ్ము చెల్లింపులో బీమా సంస్థలు, బ్యాంకులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2016–17 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 21లక్షల హెక్టార్లలో వేసిన పంటలకు గానూ, 17.65 లక్షల మంది రైతులు బీమా చేసుకున్నారని, సుమారు రూ.978 కోట్ల మేర ప్రీమియం చెల్లించారని పేర్కొన్నారు. బీమా రూ.680 కోట్లు మంజూరు కాగా, రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.120 కోట్లు మాత్రమే జమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో సైతం పరిహారాన్ని బీమా కంపెనీలు చెల్లించకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. వ్యవసాయ సంవత్సరం ప్రారంభమై వ్యవసాయ ఖర్చులకు రైతులు ఇబ్బంది పడుతున్నా బీమా సంస్థలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఫసల్ బీమా ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీమా కంపెనీల ప్రయోజనం కోసం ప్రభుత్వం రైతుల నుంచి ప్రీమియం వసూలు చేస్తుందన్న అనుమానాన్ని వారు వ్యక్తం చేశారు. తక్షణమే బీమా పరిహారం చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

జిల్లా వినియోగదారుల ఫోరం-2 అధ్యక్షుడిగా మాధవరావు

విజయవాడ లీగల్ : జిల్లా వినియోదారుల ఫోరం–2 అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది మాధవరావును నియమించారు. ఈ మేరకు సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. వైజాగ్‌కు చెందిన న్యాయవాది రావులపల్లి మాధవరావు కొంతకాలం అక్కడే న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం హైకోర్టులో పనిచేశారు. ఆయన ఎన్నో పదవులు అలంకరించారు. బాధ్యతలు చేపట్టిన మాధవరావును బీబీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోము కృష్ణమూర్తి, కందుల శ్రీనివాసరావుతో పాటు కార్యవర్గ సభ్యులు కలిసి అభినందించారు.

మిర్చి రైతుల ధర్నా



తిరువూరు ఏడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

తిరువూరు : గత వ్యవసాయ సీజన్‌లో ప్రైవేట్ నర్సరీల్లో కొన్న మిర్చినారుతో మోసపోయిన తమకు న్యాయం చేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ తిరువూరు ఏడీఏ కార్యాలయం ఎదుట గంపలగూడెం మండల రైతులు సోమవారం ధర్నా చేశారు. పెనుగొలనులోని రెండు నర్సరీల్లో కొన్న మిర్చినారు పండక, 161 ఎకరాల్లో రూ.2కోట్ల 13లక్షల విలువైన పంట నష్టం జరిగిందని వ్యవసాయ, ఉద్యానవన శాఖలు నిర్ధారించినా ప్రభుత్వం నుంచి నయాపైసా మంజూరు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ అధ్యక్షతన ఉన్న జిల్లా కాంపెన్సేషన్ కమిటీ సిఫారసు చేసినా తమకు పరిహారం అందనందుకు నిరసనగా వ్యవసాయ సహాయ సంచాలకుడి కార్యాలయాన్ని దిగ్బంధం చేశారు. నాసిరకం విత్తనాలతో రైతులను మోసగించిన నర్సరీల నిర్వాహకులు మళ్లీ ప్రభుత్వ అనుమతి లేకుండానే షేడ్‌నెట్‌లో విత్తనాలు అమ్ముతున్నారని కౌలురైతుల సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గువ్వల సీతారామిరెడ్డి, నిమ్మగడ్డ నరసింహం ఆరోపించారు. అధికారులు నర్సరీలను తనిఖీ చేసి వెంటనే మిర్చినారు విక్రయాలు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

జక్కంపూడి కాలనీలో పోలీసుల తనిఖీలు

చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ) : కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జక్కంపూడి కాలనీలో పోలీసులు సోమవారం తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. వెస్ట్ ఏసీపీ జి.రామకృష్ణ నేతృత్వంలో కొత్తపేట, భవానీపురం, వన్‌టౌన్ సీఐలతో పాటు 150 మంది పోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. కాలనీలోని 32 బ్లాకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా తిరిగే వారిని గుర్తించారు. కొత్త వ్యక్తుల కదలికలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. 415 మందికి ఐరిస్ తీయగా, పాత కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న 10 మందితో పాటు అనుమానాస్పదంగా ఉన్న 8 మందిని స్టేషన్‌కు తరలించారు. రికార్డులు లేని ఏడు ఆటోలు, రెండు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో కొత్తపేట సీఐ దుర్గారావు, వన్‌టౌన్ సీఐ కాశీ విశ్వనాథ్, భవానీపురం సీఐ శ్రీనివాసరావుతో పాటు ఎస్‌ఐలు సుబ్బారావు, లక్ష్మీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

విడతల వారికి తనిఖీలు : ఏసీపీ

కాలనీలోని అన్ని బ్లాకులను విడతల వారీగా తనిఖీ చేస్తామని వెస్ట్ ఏసీపీ జి.రామకృష్ణ మీడియాతో అన్నారు. కాలనీలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని చెప్పారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.



జక్కంపూడిలో అనుమానితులకు ఐరిస్ తీయిస్తున్న పోలీసులు

ఎక్కడి చెత్త అక్కడే...?


స్నానఘాట్లలో బుట్టల నిండా చెత్త


కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద పేరుకుపోయిన చెత్త వద్దే భక్తుల విశ్రాంతి

- రెండు రోజులైనా తరలించని సిబ్బంది
- చెత్త బుట్టల మధ్య భక్తులు
- స్నానఘాట్లలో అవస్థలు

చిట్టినగర్(విజయవాడ పశ్చిమం) : పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులు స్నానాల మాట అలా ఉంచి ఘాట్లలో చెత్త నుంచి వెలువడే దుర్వాసనతో ముక్కులు మూసుకుంటున్నారు. దుర్గాఘాట్, వీఐపీ స్నాన ఘాట్లలో శానిటేషన్‌ను దుర్గగుడి పర్యవేక్షిస్తుంది. రెండు రోజులుగా స్నాన ఘాట్లలో చెత్తను తీసుకువెళ్లేందుకు ట్రాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. చివరకు చెత్త వేసే ప్లాస్టిక్ డబ్బాలు నిండిపోగా, చేతి సంచులు, సిమెంటు సంచులలో సైతం చెత్తను పోగు చేశారు. భక్తులు కూర్చునేందుకు వీలు లేకుండా ఎక్కడ చూసినా చెత్తతో నిండిన ప్లాస్టిక్ డబ్బాలు కనిపించడంలో భక్తులు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది. దుర్గగుడి అమ్మవారి దర్శనానికి విచ్చేసే వేలాది మంది భక్తులు దుర్గాఘాట్‌లో పుణ్య స్నానం ఆచరించిన తర్వాతే అమ్మవారి సన్నిధికి చేరుకుంటారు. అటు వంటి ప్రాధాన్యం ఉన్న దుర్గాఘాట్‌లో శానిటేషన్ అస్తవ్యస్తంగా ఉండటంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుర్గగుడి అధికారులు స్నాన ఘాట్లలో శానిటేషన్‌పై కళ్లుమూసుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నిస్తున్నారు.

కలెక్టర్‌ను కలసిన అనంతపురం రేంజ్ డీఐజీ



చిలకలపూడి(మచిలీపట్నం) : కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను అనంతపురం రేంజ్ డీఐజీ జె ప్రభాకరరావు సోమవారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, డీఐజీలు ఇద్దరూ పలుచోట్ల కలిసి విధులు నిర్వర్తించారు. మచిలీపట్టణానికి విచ్చేసిన ఆయన కలెక్టర్‌ను కలిసి సన్మానించారు.

ఫైనల్‌కు చేరుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ జట్టు

విజయవాడ స్పోర్ట్స్: తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో జరుగుతున్న ఏపీ ఇంటర్ యూనివర్సిటీస్ నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్ గేమ్స్‌లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ జట్టు క్రికెట్‌లో ఫైనల్‌కు దూసుకుపోయింది. సోమవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీపై 87 పరుగుల తేడాతో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ జట్టు 12 ఓవర్లలో 159 పరుగులు చేసింది. జట్టులో శ్రీకాంత్ 32 పరుగులు చేయగా, ఫణి 72 పరుగులతో, రబ్బాని 18 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టుకు విజయాన్ని అందించారు. హెల్త్ యూనివర్సిటీ జట్టు ఫైనల్‌కు చేరుకోవడంపై యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ టి.రవిరాజు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తి అభినంధించారు. ఫైనల్‌లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

రుణ లావాదేవీల్లో జాగ్రత్తలు అవసరం


మాట్లాడుతున్న భూపాల్‌రెడ్డి

చిట్టినగర్ (విజయవాడ తూర్పు) : అప్పు ఇచ్చే వారితో పాటు తీసుకునే వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ జి.భూపాల్‌రెడ్డి అన్నారు. కొత్త అమ్మవారి దేవస్థాన ఆస్థాన కళ్యాణ మండపంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. దేవస్థాన కమిటీ కోశాధికారి, న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సదస్సుకు భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. నగదు లావాదేవీలు జరిగే సమయంలో అప్పు తీసుకున్న వారు ఖాళీ ప్రామిసరీ నోట్లు ఇవ్వరాదని, అప్పు ఇచ్చేవారు అప్పు తీసుకున్న వారి సంతకంతో పాటు వేలిముద్రలు తీసుకోవాలని, తద్వారా ఫోర్జరీకి ఎలాంటి అవకాశం ఉండదని తెలియజేశారు. కొత్తపేట సీఐ దుర్గారావు మాట్లాడుతూ బ్యాంకుల నుంచి అంటూ మోసగాళ్లు ఫోన్లు చేస్తుంటారని, అటువంటి వారికి ఏటీఎం కార్డు వివరాలు, పిన్ నంబరు చెప్పకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ పోతిన బేసు, గౌతమ్ హైస్కూల్ డైరెక్టర్ నల్లాని సూర్యారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ. 3.5 కోట్లతో ఇండోర్ స్టేడియం అభివృద్ధి

మంత్రి కొల్లు రవీంద్ర


స్టేడియంను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు, ఎమ్మెల్యే గద్దె

పటమట : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని, క్షీణ దశకు చేరుకున్న స్టేడియాలను పునఃనిర్మించేందకు ప్రణాళికలు రూపొందిస్తుందని రాష్ట్ర క్రీడా, సాంస్కృతిక శాఖమంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం ఆయన పటమట హైస్కూలు రోడ్డులోని చెన్నుపాటి రామ కోటయ్య ఇండోర్ స్టేడియాన్ని, పటమట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ స్టేడియంలో పలు సమస్యలను పరిశీలించామని తెలిపారు. తమ పర్యటనలో నాలుగు షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫ్లోరింగ్, పైకప్పు దెబ్బతిని వర్షం నీరు హాలులోకి వస్తుందని, లైటింగ్ లేదని, సీలింగ్ కూడా చేయాల్సిన అవసరం ఉందని, ఈ మరమ్మతులన్నీ దశలవారీగా పూర్తిచేస్తామని తెలిపారు. దశలవారిగా స్టేడియంను అభివృద్ధి చేయటానికి రూ.3.5 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. స్టేడియం పక్కనే ఉన్నఖాళీ స్థలంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ కోర్టులు వేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావటానికి చర్యలు తీసుకుంటామని, పక్కనే ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో బాస్కెట్ బాల్స్ పోల్స్ వేయాల్సి ఉందని వీటన్నింటినీ ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పర్యటనలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, నగర మేయర్ కోనేరు శ్రీధర్, ఓఎస్డీ పీ.రామకృష్ణ, ఈఈ హరిమోహన్ తదితరులు ఉన్నారు.

పవన్‌కు అభిమానుల ఘనస్వాగతం

విమానాశ్రయం(గన్నవరం) : జనసేన అధ్యక్షుడు, సినీ హీరో పవన్‌కళ్యాణ్‌కు సోమవారం గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో సీఎం చంద్రబాబునాయుడును కలుసుకునేందుకు ఆయన వైజాగ్ నుంచి ఎయిరిండియా విమానంలో ఉదయం 9.30 గంటలకు ఇక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు మంత్రి కామినేని శ్రీనివాస్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, పోతిన వెంకటమహేష్ అభిమానులు స్వాగతం పలికారు. కొద్దిసేపు ఎయిర్‌పోర్టు లాంజ్‌రూమ్‌లో విశ్రాంతి తీసుకున్న తర్వాత భారీ ద్విచక్ర వాహనాలు, కార్లు ర్యాలీగా విజయవాడ బయలుదేరివెళ్లారు.

స్తంభించిన ట్రాఫిక్

ఎయిర్‌పోర్టు నుంచి రామవరప్పాడు రింగ్ వరకు బైర్లు, కార్లు ర్యాలీతో పవన్‌కళ్యాణ్ వెళ్ళడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

టీటీ స్టేట్ ర్యాంకింగ్‌లో జిల్లాకు పతకాలు

విజయవాడ స్పోర్ట్స్: గత నెల (జూలై) 28 నుంచి 30వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన ఏపీ స్టేట్ టేబుల్‌టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నీలో ఐజీఎంసీ స్టేడియంలో క్రీడాకారులు పతకాలు సాధించినట్లు కోచ్ బి.శ్రీనివాస్ తెలిపారు. మాది సుబ్బారావు స్కూల్ విద్యార్థిని ఆర్.కాజోల్ జూనియర్ బాలికల విభాగంలో నిలువగా, యూత్ బాలికల విభాగంలో తృతీయ స్థానం, ఉమెన్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. శ్రీచైతన్య కళాశాల విద్యార్థిని మరో క్రీడాకారిణి ఎస్.మహితా చౌదరి యూత్ గరల్స్ విభాగంలో తృతీయ స్థానం, ఎస్కే షారూఖ్‌అక్రమ్ మెన్స్ విభాగంలో తృతీయ స్థానం సాధించారు. క్రీడాకారులు, కోచ్‌లు బి.శ్రీనివాస్, గౌసియాప్యారీలను ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి సుల్తాన్, జిల్లా కార్యదర్శి కె.బలరామ్, డీఎస్‌డీవో పి.రామకృష్ణ అభినంధించారు.

తైక్వాండోలో జిల్లాకు పతకాలు

విజయవాడ స్పోర్ట్స్: గతనెల (జూలై) 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన ఏపీ స్టేట్ 3వ క్యాడెట్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించినట్లు తైక్వాండో జిల్లా కార్యదర్శి వీరలంకయ్య తెలిపారు. బాలికల 41–45 కేజీల కేటగిరీలో ఎస్.సంజన స్వర్ణపతకం, బాలుర విభాగంలో 33 కేజీ కేటగిరీలో చాన్‌బాషా స్వర్ణ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పతకాలు సాధించిన క్రీడాకారులు, కోచ్ అంకమ్మరావును డీఎస్‌డీవో బి.శ్రీనివాస్ అభినంధించారు.

కృష్ణాజిల్లా | మంగళవారం | ఆగస్టు | 1 | 2017

సాక్షి

హరికథ... చేతిలో చిడతలు, కాళ్లకు గజ్జెలు, మెడలో పూల హారం.. 'హరిలో రంగ హరి' అంటూ గంటలకొద్దీ నిలబడే హరికథలు చెప్పాలి. కష్టసాధ్యమయ్యే ఈ హరికథలు సునాయాసంగా చెబుతూ ఉన్నతస్థాయికి చేరుకున్నారు హరికథా భాగవతారిణి నేమాని నాగలక్ష్మి. భక్తితో పాటు తరగని కీర్తిని ఆర్జించారు. రాజమండ్రికి చెందిన నాగలక్ష్మి విజయవాడలో భక్తరామదాసు హరికథ వినిపించడానికి వచ్చిన సందర్భంగా 'సాక్షి'తో కొద్దిసేపు మాట్లాడారు.

- ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

Me మీ...

నేమాని నాగలక్ష్మి



హరికథే స్ఫూర్తి.. తరగని భక్తి..

ఏడో ఏట నుంచే..

హరికథా పితామహుడు ఆదిభొట్ల నారాయణదాసు హరికథకు రాచబాట వేశారు. ఎంతోమంది హరికథలు చెబుతూ ఆ కళను బతికిస్తున్నారు. 'నా ఏడో ఏట సుభద్రా కల్యాణంతో నా హరికథా జీవితం ప్రారంభమైంది' అని వివరించారు నేమాని సుభద్ర. హరికథలు చెప్పేవారి మీద కొంత చులకన భావం సమాజంలో ఉంది. అలాంటి ముద్ర తన మీద పడకుండా ఉన్నతస్థాయికి చేరుకున్నారామె. తాతగారు సుసర్ల సోమశేఖర శర్మ భాగవతుల ప్రోద్బలంతో హరికథలు చెప్పడం ప్రారంభించారు.

10వేల హరికథలు

'అతికష్టంగా ఉండే శ్రీనగజాతనయం కీర్తన తాతగారు నాకు నేర్పారు. నేను చాలా తొందరగా నేర్చుకున్నాను. మొదటి కథ అంబడాజీపేట కన్యకాపరమేశ్వరి దేవాలయంలో 5 గంటలపాటు చెప్పాను. ఆ చిన్నవయసులో నాకేమీ అలసట అనిపించలేదు.' అన్నారు నాగలక్ష్మి. ఈమె ఎక్కువగా భక్తరామదాసు, అన్నమయ్య, త్యాగయ్య, మీరా కథలు చెబుతారు. సంస్కృతంలో బీఏ పూర్తిచేశారు. ఇన్ని హరికథలు చెప్పిన అనుభవంతో 'జగద్గురువు ఆదిశంకరుల కథ'ను స్వయంగా రచించారు. అప్పుడప్పుడు సంగీత కచేరీలు చేస్తారు. ' నేను దైవబలంతో ఇప్పటివరకు సుమారు 10వేల వరకు హరికథలు చెప్పాను.' అంటారు నాగలక్ష్మి.

మణిమకుటాలెన్నో...

నాగలక్ష్మి 'హరికథాభారతి' బిరుదు పొందే స్థాయికి ఎదిగారు. 'బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో పార్వతీ కల్యాణం హరికథ చెప్పినప్పుడు వారు నాకు ఆ బిరుదు ఇచ్చారు. విజయనగరం సంగీత కళాశాలలో అన్నమయ్య జీవిత చరిత్ర చెప్పినప్పుడు 'గానకోకిల' బిరుదు అందజేశారు. హైదరాబాద్‌లో నా హరికథ పూర్తికాగానే సుమారు 10 నిమిషాల పాటు నిలబడి తప్పట్లు కొడుతూ నాకు బ్రహ్మరథం పట్టారు. మరిచిపోలేని సంఘటన ఇది. భిలాయ్ స్టీల్ ప్లాంట్ 'హరికథా చూడామణి' బిరుదు ఇచ్చారు.' అని తన గురించి చెప్పారు నాగలక్ష్మి. ఇద్దరు మగపిల్లల తల్లి అయిన నాగలక్ష్మి బాల్యంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కోసారి పిల్లల్ని స్టేజీపై పక్కన పడుకోబెట్టి కథలు చెప్పేవారు.

జనం కోసం కాదు.. జనార్థనుడి కోసం..

ఒకసారి తాతగారు 'మా మనవరాలు పార్వతీ కల్యాణం కథ చెబుతుంది' అని మాట ఇచ్చేశారు. దాంతో నేను ఆ కథ పదిహేను రోజుల్లోనే నేర్చుకోవాల్సి వచ్చింది. భగవదనుగ్రహం వల్ల ఈరోజు ఈస్థాయికి వచ్చాను. ఒకసారి నాకు హిస్టెక్టమీ సర్జరీ అయిన పదిహేను రోజులకే కథ చెప్పాల్సి వచ్చింది. ఆరోజు మాత్రం కూర్చుని కథ చెప్పాను. నా కథలు ప్రజల కోసం కాదు, పరమేశ్వరుడి కోసమని భావిస్తాను. ఆడవారిలో త్యాగరాజు కథ ఎక్కువసార్లు చెప్పింది నేనే. – నేమాని నాగలక్ష్మి

కాలం కాంతిపుంజంలా పరిగెడుతున్నా.. టెక్నాలజీ డే టూ డే అప్‌డేట్ అవుతున్నా.. ఇంకా గంటలకొద్దీ క్యూల్లో నిలబడి ఆ బిల్లు, ఈ బిల్లు కట్టాల్సిందేనా? అంటే.. అవసరమే లేదంటోంది 'మీ చేతిలో మీ సేవ' యాప్. ఒక్క క్లిక్‌తో మన చేతిలోకి చేరి అన్ని రకాల సేవలను ఉచితంగా అందిస్తోంది. మరి.. ఈ యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి? దీనిద్వారా మనం ఎలాంటి సేవలను పొందవచ్చు.. అంటే..

యాప్‌ను ఇలా స్టార్ట్ చేయాలి

స్మార్ట్‌ఫోన్ తీసుకుని అందులో ప్లేస్టోర్ ఓపెన్ చేయాలి. ఇందులో మీసేవ యాప్ అని టైప్‌చేస్తే మీ సేవ ఐకాన్ కనిపిస్తుంది. ఐకాన్‌పై డబుల్ క్లిక్ చేస్తే యాప్ ఇన్‌స్టాల్ అవుతుంది. తర్వాత యాప్‌ను ఓపెన్ చేసి ముందుగా సైన్‌యాప్‌పై క్లిక్‌చేసి పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు నాలుగు అంకెల్ పాస్‌వర్డ్ వస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయిన యాప్ ఐకాన్‌ను ఓపెన్‌చేసి ఫోన్ నంబర్ నమోదుచేసి సబ్‌మిట్ క్లిక్ చేస్తే పనిచేయడం ప్రారంభిస్తుంది. సర్వీసులకు సంబంధించిన ఫీజులు నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చు. టాప్ అప్ చేసుకుంటే నేరుగా యాప్ ద్వారా ఫీజులు బదిలీ అవుతాయి.



మీ చేతిలో మీ సేవ

అందుబాటులో ఉన్నవి..

చిలకలూరిపేట రూరల్ : మీ చేతిలో మీ సేవ.. కొత్తగా అందుబాటులోకి వచ్చిన అప్లికేషన్ పేరు ఇది. దీనిద్వారా 150 రకాల సేవలను పొందవచ్చు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు ఎప్పుడూ ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇలాంటి వాటిని అధిగమించి రెవెన్యూ, ఇతర సేవలను సులభతరం చేసి, నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఇందులో మనకు అవసరమైన భాషను వినియోగించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఈ యాప్ ద్వారా ప్రస్తుతం కొన్ని ఐకాన్‌లు మాత్రమే అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఇప్పటి వరకు 7వేల మందికి పైగా వినియోగించినట్లు తెలుస్తోంది.

బిల్ పేమెంట్‌లు, సర్వీసులు, మొబైల్, టీడీహెచ్, రీచార్జి, పోస్ట్‌పెయిడ్, ల్యాండ్‌లైన్ బిల్లుల చెల్లింపులు, నగదు బదిలీ, ట్రాఫిక్ చలానా, ఇతర బిల్లులు, ప్రభుత్వ సమాచారం, దేవదాయ శాఖలోని స్వామివారి టికెట్లు, గదుల కేటాయింపు, ట్రావెల్స్ టికెట్లు, బుకింగ్ సర్వీసులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ప్రభుత్వ వైద్యశాఖ, ఆర్టీసీ, గ్యాస్, బీమా బిల్లులు, విద్యార్థుల స్కాలర్‌షిప్ వివరాలు, విద్యుత్ బిల్లులు, ప్రభుత్వ పథకాలు, నీటి బిల్లులు తదితర వాటి గురించి పూరిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి.

యాప్‌లో రెవెన్యూ సేవలు



"రెవెన్యూ విభాగంలోని అన్ని రకాలకు చెందిన సేవలను 'మీ చేతిలో మీ సేవ' యాప్‌లో ఉన్నాయి. విద్యార్థులు కోరుకునే అన్ని ధ్రువీకరణ పత్రాలు దీనిద్వారా అందిస్తాం. ఆలస్య జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, రైతులకు చెందిన అడంగల్, వన్‌బీ, పహాణీ తదితర వాటిని యాప్ ద్వారా అర్జీ చేసిన వెంటనే ఆన్‌లైన్ ద్వారా అందిస్తాం. – అళహరి వెంకట సురేష్‌కుమార్, డెప్యూటీ తహసీల్దార్, చిలకలూరిపేట"

యాప్ అందించే సేవల వివరాలు

- రెవెన్యూ శాఖలకు చెందిన సమాచారం, ధ్రువీకరణ పత్రాలు అవసరమైతే ఈ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకుని పొందే అవకాశం ఉంది.
- సర్వీస్ ఐకాన్‌పై క్లిక్‌చేస్తే, కేటగిరి–ఏ కింద రెవెన్యూ రికార్డులకు చెందిన సమాచారం లభిస్తుంది.
- ఆర్‌వోఆర్, అడంగల్, పహాణీ, వన్‌బీ, అమరావతి సమాచారం, కొత్త ఓటరు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ఉంటుంది. కేటగిరి–బీలో ప్రభుత్వ సేవల గురించి పూర్తి వివరాలు వెల్లడిస్తుంది.
- ఇంటెన్సివ్ మంజూరు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ జారీ, ఆదాయ, ఈబీసీ, ఓబీసీ సర్టిఫికెట్ జారీ, రేషన్‌కార్డు సరెండర్, రేషన్ కార్డు ట్రాన్స్‌ఫర్, లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్, డెత్, వ్యవసాయ, దేవాదాయ శాఖలకు చెందిన పూర్తి సమాచారం తెలియజేస్తుంది.
- వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు, సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం సబ్సిడీలపై అందిస్తున్న విత్తనాలు, ఎరువులు వాటి పంపిణీ తీరు తదితర వాటిని వివరిస్తుంది.
- ఈ యాప్ ద్వారా అర్జీ చేసుకునే వెసులుబాటు కూడా ఉంది. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల రూముల బుకింగ్‌లూ దీనిద్వారా పొందవచ్చు.
- అత్యవసర ఫోన్ నంబర్‌లు, ఆంధ్రప్రదేశ్, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాల వివరాలు, ఆర్టీసీ డిపోలు, పోలీస్‌స్టేషన్‌లు, ప్రభుత్వ వైద్యశాలలు, ప్రభుత్వ పథకాలు, ప్రోగ్రామ్‌లు, బ్లడ్‌బ్యాంక్‌ల వివరాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్ పథకాలు అమల్లో ఉన్న వాటిని తెలియజేస్తుంది.
- మీ సేవ దరఖాస్తు స్థితి, వాతావరణ సమాచారం, బిల్లుల చెల్లింపులు, సేవల కింద విద్యుత్ బిల్లులు, ఆధార్‌కార్డు సేవలు, గ్యాస్ బిల్లులు, బీమా బిల్లులు, నీటి బిల్లులు చెల్లించవచ్చు.

వీఐపీ ఘాట్ క్లోజ్



కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన వీఐపీ ఘాట్ పట్టుమని ఏడాది కూడా కాకుండానే నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఫలితంగా ఘాట్‌ను మూసివేశారు. కృష్ణా పుష్కరాల నేపథ్యంలో గత ఏడాది కోట్లాది రూపాయలు వెచ్చించి వీఐపీ ఘాట్, దుర్గాఘాట్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేసింది. పుష్కర పనుల్లో నాణ్యత లేకపోవడం, నిర్వహణ బాధ్యతలు ఎవరికీ పట్టకపోవడంతో వీఐపీ ఘాట్‌లోని స్టీల్ బారికేడ్లు వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన స్టీల్ గేట్‌ను జాలర్లతో వెతికించి గట్టున ఓ చెట్టుకు కట్టేశారు. మరోవైపు యాత్రికులెవరూ వీఐపీ ఘాట్‌లోకి దిగి పుణ్యస్నానాలు చేయకుండా తాళ్లు అడ్డు కట్టారు. ఇతర స్నానఘాట్‌లో పుణ్యస్నానాలు చేసిన భక్తులు, యాత్రికులు ఈ తాళ్లపై దుస్తులు ఆరబెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పుష్కర స్నాన ఘాట్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని భక్తులు కోరుతున్నారు. – ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)



'ఏకో'దంతాయ ధీమహే..





మనిషిని సృష్టించి.. ప్రాణంపోసేది పరమాత్మ అయితే, ఆ దైవానికే అందమైన రూపమిచ్చి సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్నారు వీరు. కష్టాన్నే పెట్టుబడిగా, శ్రమనే ఆయుధంగా మలచుకుని పరమాత్మకు ప్రాణంపోస్తున్నారు. పర్యావరణానికి మంచిచేసే మట్టి వినాయక విగ్రహాలను తయారుచేస్తూ ఆకట్టుకుంటున్నారు పెనమలూరు సెంటర్‌లోని కార్మికులు. కోల్‌కతా నుంచి వచ్చిన వీరు విగ్రహాల తయారీకి కేవలం మట్టి, గడ్డిని మాత్రమే వినియోగిస్తున్నారు. ఫొటోలు : నడిపూడి కిషోర్, విజయవాడ

అతిపిన్న వయసులో విశ్వనాథ వారిపై కవిత రాశారాయన. సంస్కృతాంధ్ర భాషల్లో ఎంఏలు, పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఒకే కళాశాలలో 39 ఏళ్లు పనిచేసిన అరుదైన రికార్డు ఆయన సొంతం. భాషాప్రవీణ పూర్తికాగానే కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. విజయవాడలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనను సత్కరించింది. - ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

Timely సందర్భం

పాలపర్తి శ్యామలానంద ప్రసాద్



పాలపర్తి.. తెలుగు కీర్తి..

■ అచ్చతెలుగు అవధాని ■ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ

భాషాప్రవీణతోనే ఉద్యోగం

1979లో సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో అధ్యాపకుడిగా తన 21వ ఏట ఉద్యోగ జీవితం ప్రారంభించారు. కళాశాలలో పనిచేస్తూనే ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు, ఎంఏ సంస్కృతం పూర్తిచేశారు. ఆ తరువాత ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి తెలుగులో పీహెచ్‌డీ, తిరుపతి సంస్కృత విద్యాపీఠం నుంచి సంస్కృతంలో పీహెచ్‌డీ అందుకున్నారు. భాషాప్రవీణతో ఉద్యోగంలో చేరిన ఏకైక వ్యక్తి పాలపర్తి శ్యామలానంద ప్రసాద్.

అచ్చతెలుగు అవధాని

అచ్చతెలుగు అవధానం చేసిన మొట్టమొదటి వ్యక్తి పాలపర్తి. దేశవిదేశాల్లో సుమారు 500కుపైగా అవధానాలు చేసి మెప్పించారు. అమెరికాలో అసమాన అవధాన సార్వభౌమ బిరుదు, కనకాభిషేకం అందుకున్నారు. ఇప్పటివరకు 12 పుస్తకాలు రచించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో 1957లో జన్మించిన పాలపర్తి స్వస్థలం అవనిగడ్డ. 'సాక్షి' దినపత్రికలో 'సందేశం' శీర్షికన సుమారు వంద వారాల పాటు మహాభారతంలోని అంశాలను వ్యక్తిత్వ వికాసానికి అనుసంధానిస్తూ వ్యాసాలు రాశారు. వాటిని 'మనస్సాక్షి మహాభారతం' పేరున పుస్తకంగా ప్రచురించారు. విజయవాడకు చెందిన తెలుగు పండితులు పాలపర్తికి ఈ అరుదైన అవకాశం దక్కింది.

- 1995లో ఏక దిన సంపూర్ణ సంస్కృతాంధ్ర శతావధానం చేసిన ఏకైక వ్యక్తి పాలపర్తి.
- 1999లో తెలుగు విశ్వవిద్యాలయం వారి నుంచి అవధాన సత్కారం అందుకున్నారు.
- 2015లో ఉగాది పురస్కారం అందుకున్నారు.
- 2002లో అధికార భాషా సంఘం సత్కారం అందుకున్నారు.
- పంచారామ, పంచభూతలింగ సుప్రభాతాలు, షిర్డీసాయి సహస్రనామ స్తోత్రం రచించారు.

ఆ అదృష్టం మరువలేను

కాశీ విశ్వనాథుని ఆలయంవారు 2003లో ప్రత్యేకంగా ఆహ్వానించి, విశ్వేశ్వరుడి మీద సుప్రభాతం రచించమన్నారు. మొత్తం 32 శ్లోకాలుగా మూడు నెలల్లో పూర్తిచేశాను. ఆ సుప్రభాత గ్రంథాన్ని కాశీక్షేత్రం గర్భాలయంలో స్వామివారి ముందు ఉంచి చదవడం నా జీవితంలో మరిచిపోలేను. అక్కడే కాశీకవి బిరుదు అందుకున్నాను. నేటికీ నిత్యం ఈ సుప్రభాతంతోనే కాశీ విశ్వేశ్వరుడికి సుప్రభాత సేవ చేస్తున్నారు. అన్ని బిరుదుల కంటే మించిన అదృష్టం. – పాలపర్తి శ్యామలానంద ప్రసాద్